



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

బుధవారం 17, సెప్టెంబర్ 2025


# ఊపందుకున్న రాజకీయం

- స్థానిక ఎన్నికల బరిలో సీనియర్ లా ? యువ నాయకులా ??
- ప్రజాబలం కొందరికి.. నాయకత్వబలం మరికొందరికి..
- అధికార పార్టీ కె ప్రజల మొగ్గు చూపుతాయంటున్న సర్వేలు !



2 లో..




**అశ్వరావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-** అశ్వరావుపేటలో రాజకీయం ఊపందుకుంది. స్థానిక ఎన్నికల బరిలో సీనియర్ లా ? యువ నాయకులా ?? అనే చర్చ అప్పుడే మొదలయింది. ప్రజాబలం కొందరికి ఉంటె .. నాయకత్వబలం మరికొందరికి ఉన్నది.అశ్వరావుపేట నియోజకవర్గానికి రాజకీయంగా రాష్ట్రంలో ప్రత్యేకత ఉంది. ఇక్కడ ఎన్నికల ఫలితమే రాష్ట్ర రాజకీయాలలో ఒక పునాదిగా నానుడి. ఎన్నికల నోటిఫికేషన్ ఏ సమయంలో అయినా పడే అవకాశం ఉన్నందున ఆశావహులు తమ తమ బలాబలాలను పరీక్షించుకుంటున్నారు. అధికారపార్టీకి అవకాశాలు ఎక్కువగా ఉన్నయంటూ సమయంలో యువనాయకులు సైతం సిద్ధం అంటున్నారు.

# అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

- నియోజవర్గ ప్రజలందరికీ సమన్యాయం
- మన ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసుకుందాం
- ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీలో కూనంనేని
- 615 మందికి పట్టాలు అందజేత

2 లో..



**కొత్తగూడెంఆర్సి,సూర్య (మేజర్న్యూస్)-** అర్హులైన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వం సంక్షేమ ఫలాలు అందిస్తామన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. మంగళవారం కొత్తగూడెం క్లబ్‌లో జరిగిన ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా జరిగిన కార్యక్రంమలో కూనంనేని మాట్లాడారు. పోరాటాలు చేసి ఎన్నో సమస్యలకు పరిష్కారాలు చూపామని, ఇప్పుడు మీ అందరి అభిమానంతో ఈ నియోజకవర్గ ప్రజాప్రతినిధిగా ఎంపికయ్యాయని తెలిపారు.

## ప్రమాదం పొంచి ఉంది

# జర జాగ్రత్త

**కల్లూరు సూర్య న్యూస్ సెప్టెంబర్ 16 :** మండల పరిధి తాళ్లూరు వెంకటాపురం పోచారం గ్రామాల మధ్యలో ఆర్ అండ్ బి రోడ్డు పై పెద్ద గుంతతో దర్శనమిస్తుంది ఇప్పటికీ కనీసం గా నెలనుండి రెండు నెలలు అవుతున్న కూడా ఆర్ అండ్ బి అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం గమనార్హం తరచు ప్రయాణికులు వస్తూ పోతూ ఉంటారు అదికాక ఆంధ్రప్రదేశ్ ఎన్టీఆర్ జిల్లా తిరువూరు మండలం నెమలి పుణ్యక్షేత్రానికి ఇటు నుండే వాహనదారులు వెళ్తూ వస్తూ ఉంటారు ఏమాత్రం వారు అలసత్వం వహించిన ఇంతే సంగతి తరచూ వాహనాలు రాకపోకల వల్ల ఈ గుంత నడి రోడ్డుపై పెద్ద గా తయారయింది ఈ గుంత వల్ల ప్రయాణికులు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు ఇకనైనా ఆర్ అండ్ బి శాఖ అధికారులు ఇట్టి విషయం పై శ్రద్ధ వహించి వెంటనే ఆ గుంతకు మరమ్మత్తులు చేపట్టి వాహనదారులుకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని వారు కోరుతున్నారు.



- గుంత తో దర్శనమిస్తున్న బీటీ రోడ్డు
- పట్టించుకోని ఆర్ అండ్ బి అధికారులు

# అడిగేదెవరు.. ఆపేదెవరు!

**వైరా రూరల్(సూర్య న్యూస్):- సెప్టెంబర్ 16**

వైరా నియోజకవర్గాల పరిధిలో పలు గ్రామాల్లో మట్టి రవాణా ఇష్టానుసారంగా సాగుతోంది.స్థలాల పూడికకు బహుళ అంతస్తుల భవనాల నిర్మాణ ప్రాంతాలకు ట్రాక్టర్లలో మట్టిని రవాణా చేస్తున్నారు. మట్టి ట్రక్కుల్లో ఎత్తుగా వేసి కనీసం బరకాలు కూడా కప్పకుండా అతి వేగంగా



బరకం కప్పకుండా ట్రక్కులో మట్టి రవాణా

2 లో..

# అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు



ఈ ప్రాంత సమస్యల కోసం, ప్రజల ప్రయోజనాలు, మేలు కోసం అనునిత్యం తపిస్తున్నామని, అసెంబ్లీలో సైతం ప్రజా సమస్యలను పెద్ద ఎత్తున లేవనెత్తి ప్రాంతాలకు అతీతంగా మాట్లాడుతున్నట్లు వివరించారు. కొత్తగూడెం నియోజకవర్గాభివృద్ధికి ప్రభుత్వంతో పలు మార్లు చర్చించి వీలైనన్ని నిధులు తీసుకొస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోనే కొత్తగూడెం నియోజకవర్గాన్ని అందర్శంగా నిలపాలనే తపనతో పలు రకాల గ్రాంట్లు ద్వారా నిధులు రాబట్టి మౌలిక సదుపాయాల కల్పనకు వెచ్చిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన ప్రతీ ఒక్కరికీ వథకాలు అందుతాయని తెలియజేసారు. ఇందులో భాగంగా 617 మంది లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్నామని, మున్నుందు విడతల వారీగా మిగిలిన వారికి కూడా అందిస్తామని చెప్పారు. ఇందులో ఎలాంటి రాగద్వేషాలు లేవని, రాజకీయాలకు అతీతంగా నిజమైన అర్హులను గుర్తించిన తర్వాతే పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. నియోజకవర్గంలోని ప్రతీ ఒక్క కుటుంబం సుఖ సంతోషాలతో ఉండాలని ప్రజాప్రతినిధిగా మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాని, నేను మీ ఇంట్లో ఒకనిగా ఉన్నానని, మీకు కష్టం వస్తే, ఆ కష్టం తనకు కూడా వచ్చినట్లే అని తెలిపారు. ఇక్కడికి వచ్చిన తల్లులంతా మీ పిల్లలను బాగా చదివించాలని, కష్టపడి పిల్లలకు చదువులు చెప్పిస్తే భవిష్యత్లో వారు ఉన్న స్థానాలకు చేరుకుంటారని, చదువే మీరు పిల్లలకు ఇచ్చే విలువైన సంపద అని అన్నారు. అనంతరం నియోజకవర్గంలోని కొత్తగూడెం మున్సిపాలిటీలోని 36 వార్డులు, పాల్వంచ మున్సిపాలిటీలకు చెందిన 24 వార్డులకు చెందిన 617 మంది లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్కె సాబీర్ పాషా, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళీ, చలిగంటి శ్రీనివాస్, టిపిసిసి సభ్యులు నాగ సీతారాములు, డిసిసిబి చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, గ్రంథాలయ చైర్మన్ వీరబాబు, కార్పోరేషన్ కమీషనర్ సుజాత, ఆర్డిఓ మధు, కొత్తగూడెం తహశిల్దార్లు పుల్లయ్య, డిఎస్పి రెహమాన్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీ కొన్న టిప్పర్... వ్యక్తి మృతి

### -కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న 2 టౌన్ పోలీసులు








చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్) ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని టిప్పర్ ఢి కొనడంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని 3 ఇంక్లైన్ విజయవాడ కొత్తగూడెం ప్రధాన రహదారిపై హనుమాన్ బస్తికి చెందిన వేణుగోపాల్ టీ ఎస్ 28బి 0453 నెంబర్ గల ద్విచక్ర వాహనంపై రుద్రంపూర్ నుండి కొత్తగూడెం వస్తున్న క్రమం లో కొత్తగూడెం నుండి (టీజీ 28 టీ 4125) నెంబర్ గల బొగ్గు టిప్పర్ అతివేగంగా వచ్చి టూ వీలర్ ని ఢీ కొట్టడంతో తీవ్రంగా గాయలతో రక్తపు మాడుగుల్లో పడి ప్రణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తిని చూసి స్థానికుల సమాచారం మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని స్థానికుల సహాయం తో ప్రమాదానికి గురైన వేణుగోపాల్ ని 108వాహనం లో కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన అనంతరం వ్యక్తి మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఎగ్జిబిషన్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే కూనంనేని



లక్ష్మీదేవిపల్లి,సూర్య(మేజర్ న్యూస్) మండల కేంద్రంలోని రామచంద్ర డిగ్రీ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన కష్మీరీ జలకన్య ఎగ్జిబిషన్ ను సీపీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రారంభించారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులు, పిల్లలు పెద్దలు అందరూ చల్లని సాయంత్రం వేళ సందర్శించి ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపి మానసిక ప్రశాంతతను పొందాలని ఆయన కోరారు... ఎగ్జిబిషన్ యజమానులు మాట్లాడుతూ ఈ ఎగ్జిబిషన్ ను కొత్తగూడెం జిల్లా ప్రజల కోసం ఈసారి ఒక కొత్త వెరైటీ ఉండాలి అనే ఉద్దేశ్యంతో అతి భారీ వ్యయంతో కాశ్మీర్ అందాలు, జల కన్యల విన్యాసాలను ప్రదర్శిస్తున్నట్లు చెప్పారు. ప్రతి రోజూ సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ప్రదర్శన ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సాబీర్ పాషా, మైనార్టీ నాయకులు ఖురేషి, తూము చౌదరి, పూనం శ్రీను, గౌస్, ఎగ్జిబిషన్ నిర్వాహకులు తుమ్మ అప్పిరెడ్డి, ఉమామహేశ్వరరాజు, అమర్లపూడి బాలశౌరి,తంబి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు...



## ఊపందుకున్న రాజకీయం..?

స్థానిక గుర్రలచెరువు నుండి ఒక యువనేత రేసులో ఉన్నట్లు సమాచారం. జిల్లా నాయకులకి అత్యంత ఆప్తుడు స్నేహస్వభావి, మంచివాడు అనే ప్రజల చేత అనిపించుకునే నాయకుడు సిద్ధం కానున్నట్లు సమాచారం. అశ్వరావుపేట మండలం వినాయకపురం గ్రామంలో నుంచి అత్యంత ప్రజలకు సన్నిహితుడు, ప్రజల వెన్నంటే ఉండే నాయకుడు ముందంజలో ఉన్నట్లు విశ్వాసనీయ సమాచారం. ఇరువురు యువ నాయకులు ఒకరు ఒకరు జిల్లా నాయకత్వానికి అశ్వరావుపేట జిల్లా నాయకుడికి అనుసంధానంగా ఉంటూ రాజకీయ పరిస్థితులను అనుగుణంగా ప్రజల మంచి కోరుకునే నాయకులను పొందినవారుగా ప్రజాక్షేత్రంలో అడుగుపెడుతున్నారనేది విశ్వాసనీయ సమాచారం..

**-అశ్వరావుపేట మున్సిపాలిటీ పరిస్థితి ఏమిటి..?**

అశ్వరావుపేట మున్సిపాలిటీలో అత్యంత ప్రజాబలం కలిగిన యువ నాయకుడు రిజర్వేషన్లు సానుకూలంగా ఉంటే బర్లో దిగే సత్తా ఉండి ప్రజాబలంతో దిగుదామని యువ నాయకుడు సంసిద్ధంగా ఉంటే.. జిల్లా నాయకుడికి అత్యంత సన్నిహితుడు,వ్యాపారాల్లో సహచరుడు కూడా తాను సంసిద్ధమంటూ అధికార పార్టీలో సంకేతకలు వెళ్లి విరుస్తున్నాయి . ప్రజా తీర్పు కనుగుణంగా జిల్లా నాయకత్వం ఎవరిపై ముగ్గు చూపుతుందో వేచి చూడాలి.

## అడిగేదెవరు.. ఆపేదెవరు!



రవాణా చేస్తుండడంతో వైరా మధిర ప్రధాన రహదారి,ఆయా గ్రామాల పరిధిలో రహదారులు ధ్వంసం అవుతున్నాయి.మట్టి రహదారులపై పడి అతుక్కుపోవడంతో ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురి అవుతున్నట్లు వాహన చోదకులు ఆరోపిస్తున్నారు.

**తెలిసినా పట్టించుకోరు**

ప్రభుత్వ కార్యాలయాలకు, స్థలాలు పూడి చేందుకు అంటూ పలు రాజకీయ నాయకుల పేర్లు చెప్పి కొందరు వ్యాపారులు మట్టి రవాణాన్ని ప్రారంభిస్తున్నారు.తరువాత ఇతర ప్రాంతాలకు ప్రైవేట్ స్థలాలకు మట్టి రవాణా చేస్తూ పెద్ద ఎత్తున వ్యాపార కార్యకలాపాల కొనసాగిస్తున్నారు.దీనిపై ఫిర్యాదులు అందినా యంత్రాంగం చూసి చూడనట్లు వ్యవహరిస్తుందన్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం వైరా,సోమవరం గ్రామాల్లో మట్టి రవాణా కొనసాగుతోంది.రూ లక్షల్లో ముడుపులు చేతులు మారు తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఇప్పటి సంభంధిత అధికారులు జోక్యం చేసుకొని నిబంధనలకు విరుద్ధంగా మట్టి రవాణా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కూనంనేని

**-పాల్గొన్న టిపిసిసి జనరల్ సెక్రెటరీ నాగా సీతారాములు**

లక్ష్మీదేవి పల్లి, సూర్య(మేజర్ న్యూస్)- మండలపరిధిలోని శ్రీనగర్ పంచాయతీలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, టిపిసిసి జనరల్ సెక్రెటరీ నాగా సీతారాములు, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషాతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని ప్రతి పల్లె ప్రతి పంచాయతీ లో మౌలిక సదుపాయాల లోటు లేకుండా చూడాలనేది తమ సంకల్పమన్నారు.



సూర్య
బుధవారం 17, సెప్టెంబర్ 2025

# మైనార్టీల జీవన ప్రమాణాలు మెరుగుపడేందుకు పాలకులు చర్యలు చేపట్టాలి

- -మహిళలు ఆర్థికాభివృద్ధి సాధన దిశగా కృషిచేయాలి
- -స్వయం ఉపాధి రంగాలవైపు పేదలు దృష్టి సారించాలి
- -కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు
- -120మంది మైనార్టీ లబ్దిదారులకు కుట్టు మిషన్లు పంపిణి చేసిన ఎమ్మెల్యే





కొత్తగూడెం ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మైనార్టీ వర్గాల జీవన ప్రమాణాలు మెరుగుపడేందుకు చర్యలు చేపట్టాలని, వారి సంక్షేమంకోసం ప్రత్యేక పధకాలు రూపొందించి అమలు చేయాలనీ కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు కోరారు. ముస్లిం మైనార్టీ కార్పొరేషన్, క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ ద్వారా నియోజకవర్గ పరిధిలో 120 మంది లబ్దిదారులకు మంజూరైన కుట్టు మిషన్లను మంగళవారం కొత్తగూడెం క్లబ్బులో అందజేశారు. ఈ సందర్బంగా కూనంనేని మాట్లాడుతూ మహిళలు వంటింటికే పారిరిమితం కాకుండా ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేయాలని, ఆర్థికాభివృద్ధి సాధించి కుటుంబానికి ఆసరాగా నిలవాలన్నారు. ప్రభుత్వాలు తరచూ హామీలు ఇచ్చినా, మైనార్టీల అభివృద్ధి కోసం సరైన చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారని ఆరోపించారు. మైనార్టీ పేదల కష్టాలు తగ్గించేలా చిన్న స్థాయి ఉపాధి సాధనాలు, ఆర్థిక ప్రోత్సాహం అందితేనే నిజమైన శక్తివంతమైన సమాజం నిర్మించవచ్చని తెలిపారు. మైనార్టీ సంస్థల ద్వారా పంపిణి చేస్తున్న ఈ కుట్టు మిషన్లు స్వయం ఉపాధికి పునాది వేస్తాయని, మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలన్నారు. మహిళలను, నిరుద్యోగ యువతను ప్రోత్సహించేందుకు, ఉపాధి పరికరాలు అందించేంకు స్వచ్ఛంద సంస్థలు ముందుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కార్పొరేషన్ కమిషనర్ సుజాత, మైనార్టీ కార్పొరేషన్ ఈడీ సంజీవరావు, తహసీల్దార్ పుల్లయ్య, నాయకులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, పలువురు మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## ఓజోన్ పొర రక్షణ.... జీవుల రక్షణ

### - ప్రిన్సిపల్ వై చిన్నప్పయ్య

ఇల్లందు ఆర్సి, సూర్య (మేజర్ న్యూస్)-ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇల్లందు లో సైన్స్ అసోసియేషన్ ప్రపంచ ఓజోన్ దినోత్సవాన్ని నిర్వహించారు. బి.జడ్.సి విద్యార్థినులు జి. నందిని, బి. ప్రమితలు పవర్ పాయింట్ ద్వారా ఓజోన్ పొర ఆవశ్యకతను, దాన్ని రక్షించుకోవడంలో పౌరుల కర్తవ్యాన్ని విద్యార్థులకు వివరించారు. సెప్టెంబర్ 16 తేదీని ఐక్యరాజ్యసమితి మాంట్రియల్ ప్రోటోకాల్ సంతకం జ్ఞాపకార్థం "ఓజోన్ డే"గా ప్రకటించి ప్రతి ఒక్కరికి పర్యావరణ పరిరక్షణ పట్ల బాధ్యతను గుర్తుచేసే ప్రత్యేక దినంగా నిర్వహిస్తున్న సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇల్లందు ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వై చిన్నప్పయ్య ఓజోన్ ఆవశ్యకతను తెలియజేస్తూ మనిషి నాగరికత ఎంత అభివృద్ధి చెందుతున్నా, ప్రకృతిని కాపాడకపోతే ఆ అభివృద్ధి మనకు శాశ్వతం కాదని,ఓజోన్ రక్షణ , భూమి రక్షణఅని ఓజోన్ ప్రాధాన్యత తెలియజేశారు. రసాయన శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ రాకేష్ శ్రీరామ మాట్లాడుతూ భూమి వాతావరణంలో ఉన్న ఓజోన్ పొర సూర్యుని నుంచి వచ్చే హానికర అల్ట్రా వైలెట్ కిరణాలను అడ్డుకొని జీవరాశుల రక్షణ చేస్తుంది. కానీ మన నిర్లక్ష్యం, పారిశ్రామిక కాలుష్యం, రసాయనాల అధిక వినియోగం వల్ల ఆ పొర క్షీణిస్తోందని, పర్యావరణానికి హాని కలిగించే వస్తువులను వాడకూడదని, మన చుట్టూ ఉన్న ప్రాంతంలో పచ్చదనాన్ని పెంపొందించాలని,ఓజోన్ పొర రక్షణకు సంబంధించిన అవగాహన కల్పించాలని అన్నారు. జంతుశాస్త్ర అధ్యాపకులు ప్రపంచ ఓజోన్ దినోత్సవం కేవలం ఒక వేడుక కాదు, ఇది మనకు ఒక హెచ్చరికఅని విద్యార్థులకు పర్యావరణ ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ టి ప్రభాకర్ రావు, పి కృష్ణవేణి,డాక్టర్ రాకేష్ శ్రీరామ, డాక్టర్ ఎం వెంకటేశ్వర్ రావు, డాక్టర్ జి శేఖర్, టి రాజు, బి సరిత, టి సురేందర్, ఎస్ ఈశ్వర్, బి కరుణాకర్, డి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## హాస్టల్స్ వర్కర్స్ చేస్తున్న సమ్మెకు సంఘీభావం తెలిపిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు..

దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) - మండలంలో ఉన్న ఆశ్రమ పాఠశాలలలో వెట్టి చాకిరీ చేయించుకుంటూ సమయానికి వేతనాలు ఇవ్వలేక డైలీ వేజ్ వర్కర్స్ ను పలు ఇబ్బందులకు గురిచేస్తున్న క్రమంలో గత రెండు రోజులుగా ఆశ్రమ పాఠశాలల వద్ద టెంటు వేసి వర్కర్లు సమ్మె చేస్తున్న విషయం తెలిసిందే కాగా మంగళవారం మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు వర్కర్లు చేస్తున్న సమ్మెకు సంఘీభావం తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డైలీ వేజ్ వర్కర్స్ ను పర్మినెంట్ చేయాలని, పాత పద్ధతిలోనే జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లించి పెండింగ్ లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు ఈ క్రమంలోనె వర్కర్స్ యూనియన్ నాయకుడు బయట నాగేశ్వరరావు మాట్లాడుతూ చాలీచాలని వేతనాలతో ఆశ్రమ పాఠశాలలలో వెట్టిచాకిరి చేయించుకుంటూ ఇచ్చే వేతనాలను కూడా సమయానికి ఇవ్వకుండా డైలీ వేజ్ వర్కర్స్ ను ప్రభుత్వం పలు రకాల ఇబ్బందులకు గురిచేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఈ దిశలోనే డైలీ ఇమేజ్ వర్కర్ల సమస్యను పరిష్కరించి వేతనాలు వెంటనే చెల్లించాలని లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేసి ప్రభుత్వానికి సరైన గుణపాఠం చెబుతామని అన్నారు ఈ కార్యక్రమంలో వర్కర్లకు సంఘీభావం తెలిపిన వారిలో మాజీ ఎమ్మెల్యే మెచ్చా తో పాటు బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డా రమేష్, మండల నాయకులు దారా యుగంధర్, జలగం వాసు బాబు, రావుల శ్రీనివాసరావు, సోడెం గంగరాజు, రెడ్డిమళ్ళ నాగయ్య,మొగిలి కృష్ణ, వెంపటి భరత్, మాజీ ఎంపీటీసీ సూరి చలపతిరావు, కోర్సా శ్రీను, మాజీ సర్పంచ్ కోరసా వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు..



## భద్రాద్రి మార్బుల్స్ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

### -అధ్యక్ష కార్యదర్శులుగా సురేష్ ,ప్రసాద్



భద్రాచలం ఆర్సి, సూర్య (మేజర్ న్యూస్)- సిఐటియు అనుబంధ భద్రాద్రి మార్బుల్ వర్కర్స్ యూనియన్ స్థానిక చంద్రరావు భవనంలో జరిగిన ఆరవ మహాసభలో నూతన కమిటీ 15 మందితో ఏకగ్రీవంగా ఎన్నికయింది. కమిటీ నూతన అధ్యక్షులుగా ఎల్ సురేష్ కార్యదర్శిగా పి ప్రసాద్ కోశాధికారిగా చంటి ఎన్నిక కాగా మార్బుల్ వర్కర్స్ యూనియన్ గౌర అధ్యక్షులుగా పాల్వాయి మధు గౌరవ సలహాదారుడుగా ఎస్డి భాష లంక శ్రీను లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు సహాయ కార్యదర్శులుగా సిహెచ్ చిన్న రాజు ఉపాధ్యక్షులుగా షేక్ ఖాజా పి వెంకటేష్ లతోపాటు కమిటీ సభ్యులుగా ఎస్కే హుస్సేన్ రాజేష్ రాముడు చిన్న హుస్సేన్ తోపాటు 15 మందిని నూతన కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష కార్యదర్శులు సురేష్ ప్రసాద్ లు మాట్లాడుతూ మార్బుల్ రంగంలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై మహాసభ పలు తీర్మానాలను చేసిందని అన్నారు. మహాసభ సందర్భంగా వచ్చిన సమస్యలపై ఈనెల 23 24 తేదీల్లో జరగనున్న భవన నిర్మాణ కార్మిక రాష్ట్ర మహాసభలో చర్చించి కార్యక్రమాలను రూపొందిస్తామని తెలిపారు. మార్బుల్ కార్మికులకు రావాల్సిన అన్ని రకాల సౌకర్యాలపై యూనియన్ ఆధ్వర్యంలో రానున్న కాలంలో పోరాటాలు రూపొందిస్తామని స్పష్టం చేశారు. ఈ మహాసభలో మార్బుల్ కార్మికుల పెద్ద సంఖ్యలో పాల్గొనగా సిఐటియు నాయకులు ఎంపీ నర్సారెడ్డి ఎర్రంశెట్టి వెంకట రామారావు పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణ వృత్తిదారుల దినోత్సవం ఘనంగా నిర్వహించిన మండల కమిటీ

అశ్వాపురం, సూర్య (మేజర్న్యూస్)-మండల పరిధిలో మండల కమిటీ ఆధ్వర్యంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘంవరల్డ్ బార్బర్స్ డేను మంగళవారం ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా మండల కేంద్రంలో మెయిన్ రోడ్‌లోని మమతా బ్రదర్స్ ఎయిర్ సెలూన్ వద్ద వారి ఆరాధ్య దైవమైన ధన్వంతరి చిత్రపటానికి మండల అధ్యక్షులు మాడుగుల సమ్మయ్య పూలమాలవేసి, జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ ఈ సమాజానికి నాయి బ్రాహ్మణులు అనాదిగా వివిధ రకాలుగా చేస్తున్నటువంటి సేవలకు ఈ సమాజం గుర్తుంచుకోవలసిన అవసరం ఉందని తెలియజేశారు. ఈ మధ్య కొన్ని ప్రాంతాలలో కార్పొరేట్ శక్తులు నాయి బ్రాహ్మణ వృత్తి లోకి ప్రవేశించి కులవృత్తిపై ఆధారపడి జీవించే నాయి బ్రాహ్మణ వృత్తిదారులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం ఈ విషయంలో స్పందించి మా కులవృత్తిని మా కులస్తులే చేసుకునే విధంగా పేటెంట్ హక్కు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం తొగ్గుడెం సమ్మక్క సారలమ్మ గుడి వద్ద పూజలు నిర్వహించి సామూహిక వనభోజన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అరసవెల్లి వెంకటేశ్వరరావు, జిల్లా సహాయ కార్యదర్శి తాటిపాముల ఐలయ్య ,జిల్లా ప్రత్యేక ఆహ్వానితులు అరసవెల్లి వెంకటప్పయ్య, దడిగల కొండయ్య, పట్టణ టౌన్ అధ్యక్షులు జిల్లా కార్యవర్గ సభ్యులు లింగంపల్లి నాగేశ్వరరావు, మండల గౌరవ అధ్యక్షులు నంద్యాల సత్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి యాసాని వెంకటరమణ,మండలంలోని వివిధ గ్రామాల నాయి బ్రాహ్మణులు మహిళలు పాల్గొన్నారు.



# శ్రీనగర్ పంచాయతీని సుందరంగా తీర్చిదిద్దుతాం

**-తుదిదశకు చేరుకున్న అంతర్గత రోడ్ల నిర్మాణం**
**-రూ. 50లక్షలతో బతుకమ్మ ఘాట్ నిర్మాణం చేపడుతున్నాం**
**-రోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి రూ.62.5లక్షల నిధులు మంజూరు**
**-శంకుస్థాపన, ప్రారంభోత్సవాల్లో కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని**





**లక్ష్మీదేవిపల్లి, సూర్య(మేజర్ న్యూస్)–** ప్రజావసరాల అనుగుణంగా అభివృద్ధి పనులు పూర్తిచేసి శ్రీనగర్ గ్రామపంచాయతీని సుందరంగా తీర్చిదిద్దితామని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు స్పష్టం చేశారు. లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని శ్రీనగర్ గ్రామపంచాయతీలో రూ. 14.5ల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో పూర్తయిన రోడ్లు, డ్రైన్లను కూనంనేని ప్రారంభించారు, అనంతరం రూ. 48లక్షల ఎస్సిపి, ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో చేపట్టనున్న రోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి, రూ. 50లక్షలతో నిర్మించనున్న బతుకమ్మ ఘాట్ నిర్మాణానికి మంగళవారం కూనంనేని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కూనంనేని మట్లాడుతూ కొత్తగూడెం నియోజకవర్గంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని, ఇప్పటికే వివిధ పథకాల్లో మంజురైన నిధులతో రోడ్లు, డ్రైన్ల, ప్రధాన రహదారుల నిర్మాణాలు పూర్తి చేశామని, పెండింగులో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. శ్రీనగర్ గ్రామపంచాయతీపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి పనులు చేపడుతున్నామని, అంతర్గత రోడ్ల సమస్యను ముందస్తుగానే గుర్తించి నిధులు కేటాయించి పనులు చేపడుతున్నామన్నారు. బతుకమ్మ ఘాట్ నిర్మాణం విషయంలో గతంలో నిర్లక్ష్యం జరిగిందని, పండుగవేళ మహిళల ఇబ్బందులను పరిగణలోకి తీసుకొని ఘాట్ నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించి నిధులకు సిఫారసు చేయడం జరిగిందన్నారు. పనులు



త్వరితగతిన పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మండల నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, కంచర్ల జమలయ్య, దీటి లక్ష్మీపతి, లగడపాటి రమేష్, తూము చౌదరి, వీరబాబు, కూచిపూడి జగన్, పూణె%శీ% శ్రీనివాస్, అధికారులు అంకుబాబు, శిరీష, శ్రీనివాసరావు, రామకృష్ణ, రఘురామయ్య, వెంకటస్వామి, సాంబయ్య, శివలాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నాయీబ్రాహ్మణ దినోత్సవం

**-జెండా ఆవిష్కరించిన జిల్లా అధ్యక్షులు కడియాల సత్యనారాయణ**



జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) – మండల కేంద్రం రావిచేట్టు బజార్‌లో నాయీబ్రాహ్మణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నాయీ బ్రాహ్మణ సేవా సంఘం మండల అధ్యక్షుడు కడియాల శీను ఆధ్వర్యంలో నిర్వహించారు. నాయి బ్రాహ్మణ దినోత్సవం సందర్భంగా జెండాను జిల్లా అధ్యక్షుడు కడియాల సత్యనారాయణ ఆవిష్కరించారు. అనంతరం సంఘ సభ్యులకు మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సంఘం ప్రధాన కార్యదర్శి కుదురుపాక నిర్మల,జిల్లా నాయి బ్రాహ్మణ కార్యవర్గ సభ్యులు మాడుగుల నాగరాజు,కడియాల పుల్లయ్య, వల్లోజి రమేష్, కడియాల మణికుమార్,మండల ప్రధాన కార్యదర్శి పెద్దారపు కృష్ణార్జున్, ఉపాధ్యక్షుడు మాడుగుల నరేష్,మార్కాపురి రాంబాబు,సంఘ సభ్యులు కడియాల నాగేశ్వరరావు,ముద్దనూరు బుచ్చిబాబు,కడియాల నరేష్,ఉప్పర్ల నాగేశ్వరరావు,వల్లోజి నాగరాజు,సైదులు,లతీఫ్,కడియాల హరీష్,సత్యనారాయణ,శేషాద్రి మధు, వినుకొండ నరసింహారావు, కడియాల హరికృష్ణ, ఉప్పునపల్లి నరేష్, రామవరపు కిరణ్, రామవరపు శాంతి, కడియాల దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాయుధ పోరాటం ఎర్ర జెండాదే



**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)–** తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా స్థానిక మంచి కంటి నగరంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఎస్ కే నిరంజన్ అధ్యక్షతన మంగళవారం సభ జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి పి తులసీరామ్ మాట్లాడుతూ వీర తెలంగాణ రైతాంగ పోరాటం భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం ఎర్రజెండా నాయకత్వన జరిగిన మహత్తర పోరాటమని తెలిపారు. 1946 నుండి 51 వరకు జరిగిన పోరాటంలో బాంచన్ దొర నీకాలుముక్త అన్న సామాన్య ప్రజానీకం కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన గ్రామ కమిటీలుగా ఏర్పడి ఆయుధాలు చేత పట్టి రజాకార్లను దొరలను నైజాం నవాబును ఎదిరించి 3000 గ్రామాలను విముక్తి చేసి పదివేల ఎకరాల భూమిని పేదలకు పంచిన గొప్ప పోరాటమని అన్నారు. దొడ్డి కొమరయ్య అమరత్వంతో తెలంగాణ పల్లెలు బగ్గుమన్నాయని, భీమిరెడ్డి నరసింహారెడ్డి, మల్లు స్వరాజ్యం, చాకలి ఐలమ్మ లాంటి ఎందరో కమ్యూనిస్టు నాయకుల నాయకత్వాన ప్రజలు తిరుగుబాటు చేశారన్నారు. ఈ పోరాటాన్ని కొంతమంది స్వార్ధపరులు వక్రీకరించి హిందూ ముస్లింల పోరాటంగా నేటి తరానికి అసత్యాలు చెప్పడం శోచనీయమన్నారు. కులమతాలకు వ్యతిరేకంగా ఎర్రజెండా నాయకత్వాన ప్రజలందరూ తిరగబడి నైజాం సైన్యాలని తరిమికొట్టారని నేటితరం వాస్తవాలు తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బాస నారాయణ, సోమలింగం, శాఖ కార్యదర్శి బి నరసింహ, కుమారి, తదితరులు పాల్గొన్నారు.

## టీపీసీసీ స్టేట్ కన్వీనర్ గద్దల రమేష్ ని అభినందించిన డీసీసీ అధ్యక్షులు పోదేం వీరయ్య



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** భద్రాద్రి జిల్లా డీసీసీ అధ్యక్షులు, అటవీశాఖ కార్పొరేషన్ చైర్మన్ పోదేం వీరయ్య నీ భద్రాచలంలోని వారి నివాసంలో మంగళవారం పాల్వంచ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాజీ సర్పంచ్ గద్దల రమేష్ మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా డీసీసీ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు పోదేం వీరయ్య ఇటీవలే టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ స్టేట్ కన్వీనర్ గా నియమితులైన సందర్భంగా గద్దల రమేష్ నీ శాలువాతో సత్కరించి అభినందించారు.

## బిజెపిలో సామాన్య కార్యకర్త సైతం కీలక పదవులు పొందవచ్చు

**-సామాన్య కార్యకర్తగా ఉన్న వాసుదేవరావు రాష్ట్ర పార్టీకి కోశాధికారి**
**-బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కోశాధికారు లను సత్కరించిన రంగా కిరణ్**



కొత్తగూడెం ఆర్ సి,సూర్య(మేజర్ న్యూస్ )– భారతీయ జనతా పార్టీలో సామాన్య కార్యకర్తలకు సైతం కీలక పదవులు లభించే అవకాశాలు ఉంటాయని అందుకు ఎంతో మందికి ఉన్నత పదవుల నిర్వహించినట్లు ఎన్నో ఉదాహరణలు ఉన్నాయని బిజెపి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాజీ అధ్యక్షులు కె.వి.రంగా కిరణ్ పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా పార్టీ సీనియర్ నాయకులు దేవకి వాసుదేవరాకు రాష్ట్ర పార్టీ కోశాధికారిగా నియమితులు కావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. వాసుదేవరావును రాష్ట్ర పార్టీ కోశాధికారిగా నియమించడం పట్ల రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు ఎన్ రామచంద్రరావు కు కృతజ్ఞతలు తెలిపారు. వాసుదేవరావు రాష్ట్ర పార్టీ కోశాధికారిగా పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు రామచంద్రరావు ను, కోశాధికారిగా నియమితులైన వాసుదేవరాలను పట్టు శాలువలతో సత్కరించి పూల బొకేలను అందించారు. ఈ సందర్భంగా రంగా కిరణ్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ భవిష్యత్తులో జరగబోయే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావడం తథ్యమన్నారు.

## దొంగల హల్ చల్

**అశ్వరావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** అశ్వరావుపేట మున్సిపాలిటీ పరిధిలోని కట్ట రామదాసు వీధిలో తెల్లవారుజామున దొంగలు ద్విచక్ర వాహనం చోరీ చేశారు. అదే వీధిలో పలువురి ఇళ్ల తలుపులు కొట్టి చోరీకి పాల్పడేయత్నంలో ఇంటి ఓనర్లు ఇంట్ల వెలుపల లైట్లు వేసి కేకలు వేసే క్రమంలో పరారీ అయ్యారు స్థానిక ఓ దుకాణం లో ఉన్న సీసీ కెమెరాలు బైక్ దొంగతనం చేసే విజువల్స్ రికార్డ్ అయినవి.




## మండలంలో క్షవరవృత్తిదారుల సంఘ దినోత్సవం వేడుకలు



చంద్రుగొండ,సూర్య (మేజర్ న్యూస్ )– ప్రపంచ క్షవరవృత్తిదారుల దినోత్సవం సందర్భంగా మండలంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది మండల సంఘ అధ్యక్షుడు కడియాల హుస్సేన్ జెండా ఆవిష్కరించారు. గౌరవ అధ్యక్షులు సోమనపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మా పూర్వీకులు వైద్య వృత్తి చేసుకుంటూ కాలక్రమేనా క్షవరశాలకే పరిమితమయ్యామని ఇప్పుడు ఆధునిక సెలూన్లు ఏర్పాటయినందున మాకు గుర్తింపు లభించిందని ప్రభుత్వం మా సంగీయులకు సబ్సిడీతో కూడిన రుణాలు అందించి ఆదుకోవాలని అన్నారు. మేము ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తున్నామని చేస్తున్న తరుణంలో అనారోగ్యం పాలై ఇబ్బందులకు గురవుతున్నామని ప్రభుత్వం తరపున కులవృత్తి మీద ఆధారపడే వారికి పెన్షన్ అందించాలని వేడుకున్నారు ప్రపంచ క్షవరవృత్తిదారులందరకు శుభాకాంక్షలు తెలుపుతున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలోప్రధాన కార్యదర్శి సోమనపల్లి నాగేశ్వరరావు, సంయుక్త కార్యదర్శి రాచకొండ నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు వేములపల్లి పానకాలు, కోశాధికారి కడియాల వెంకటేశ్వర్లు, కార్యవర్గ సభ్యులు కడియాల పుల్లయ్య, కొలిపాక వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, జనార్ధన్, రాధాకృష్ణ, కోటేశ్వరావు, వెంకన్న, మధు, నరేందర్, సందీప్, రామారావు, పవన్, కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఫజల్ బక్షి నీ పరామర్శించిన కలం ప్రెస్ క్లబ్ సభ్యులు



చంద్రుగొండ,సూర్య (మేజర్ న్యూస్) – అశ్వారావుపేట నియోజకవర్గ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి ఫజల్ బక్షి నీ చంద్రుగొండ మండలం కలం ప్రెస్ క్లబ్ సభ్యులు పరామర్శించారు. ఫజల్ బక్షి ఆదివారం తెల్లవారుజామున హైదరాబాద్ నుంచి చంద్రుగొండ కు వస్తున్న క్రమంలో ఖమ్మం జిల్లా తల్లాడ వద్దకు రాగానే కారు ముందు టైర్ పగిలి ఎదురుగా వస్తున్న లారీని ఢీ కొట్టి పక్కనే ఉన్న ఇంట్లోకి దూసుకుపోయింది. దీంతో కారు ముందు భాగం పూర్తిగా దెబ్బతింది. ఈ ప్రమాదంలో ఫజల్ బక్షి స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ప్రమాద విషయం తెలుసుకున్న కలం ప్రెస్ క్లబ్ సభ్యులు మంగళవారం చంద్రుగొండ లోని ఫజల్ బక్షి ఇంటికి వెళ్లి పరామర్శించి. ఆయన ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు గుగులోత్ బలరాం నాయక్, షేక్ జాఫర్, ఎస్ వెంకటేశ్వర్లు, క్లబ్ సభ్యులు మహ్మద్ పాషా, రాందాస్, కొదుమూరి సత్యనారాయణ, రాచకొండ నాగేశ్వరరావు, బరగడి వీరభద్రం, శ్రీరాం రమేష్, రామడుగు వెంకటాచారి, తేజవత్ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులపై అక్రమ కేసులు ఎత్తి వేయాలి

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ సెప్టెంబర్ 16 :**



ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులపై అక్రమ కేసులు ఎత్తి వేయాలని కల్లూరు లోని సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద జర్నలిస్టు మిత్రులు మంగళవారం ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలోని వార్తా సేకరణలకు వెళ్లిన జర్నలిస్టులపై అక్రమ కేసులను బనాయించడం సక్రమం కాదని అక్రమ కేసులను ఎత్తి వేయాలని అక్రమ కేసులను పెట్టడం బాధాకరమని ప్రజా సమస్యలను అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జర్నలిస్టుల బాధ్యత అని ప్రధాన రహదారి పై ర్యాలీతో వెళ్లి సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండలం మీడియా మిత్రులు పాల్గొన్నారు.

# విధుల్లో చేరిన గ్రామ పరిపాలన అధికారులు

## - మధిర తహసీల్దార్ రాళ్లబండి రాంబాబు



**మధిర, సూర్య మేజర్ న్యూస్ :**

మండలానికి 16 మంది గ్రామ పరిపాలన అధికారులు నియమితులయ్యారని ప్రస్తుతం 13 మంది జి పి ఓ లు విధుల్లో చేరారని తహశీల్దార్ రాళ్ల బండి రాంబాబు తెలిపారు. మంగళవారం స్థానిక తాసిల్దార్ కార్యాల యంలో నూతనంగా విధుల్లో చేరిన జిపిఓ లకు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల ంలోని ఇన్ని రోజులు వీరు లేక కొన్ని భూ సమస్యలు పూర్తి స్థాయిలో పరిష్కారం కాలేకపోయాయని ఇప్పుడు పరిష్కారం అయ్యే అవకాశాలు ఉన్నాయని అన్నారు.సందర్భంగా కొత్తగా నియ మితులైన జిపిఓ లు తాసిల్దార్ కు పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందన తెలిపారు.

# ఉచిత వైద్య శిబిరం అభినందనీయం

## :-మాజీ సర్పంచ్ ఇటుకల మురళి



**వైరారూరల్(సూర్య న్యూస్):-**

గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని మాజీ సర్పంచ్ ఇటుకల మురళి అన్నారు. మంగళవారం గ్రేస్ జనరల్ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి తనికెళ్ల వారి ఆధ్వర్యంలో మండల పరిధిలోని అష్ణగుర్తి గ్రామంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని కూడా ప్రజలందరూ వినియోగించుకోవాలని అన్నారు. ఉచిత వైద్య శిబిరంలో సుమారు 150 మందికి పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు అందించామని హాస్పిటల్ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రేస్ జనరల్ ఆస్పత్రి సూపర్వైజర్ రంజిత్, హాస్పిటల్ సిబ్బంది,అష్టగుర్తి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# డాక్టర్ పరికేల రాముగౌడ్ నేతృత్వంలో అరుదైన శస్త్రచికిత్స విజయవంతం

- మెట్రో హాస్పిటల్‌లో 24 గంటలు అత్యాధునిక వైద్యసేవలు
- చికెన్ బోన్ పేగులో ఇరుక్కుపోయి ఇన్ఫెక్షన్ కారణంగా తీవ్రంగా దెబ్బతిన్న పెద్దపేగు
- ఆధునిక వైద్యసేవలతో రోగి ప్రాణరక్షణలో మెట్రో హాస్పిటల్ మరో మైలురాయి
- డాక్టర్ పరికేల రాముగౌడ్‌కు పలువురు అభినందనలు



**ఖమ్మం వైద్య విభాగం, సూర్య:** చింతకాని మండలం ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన రామ కృష్ణ అనే రోగి నెల రోజులుగా తీవ్రమైన కడుపు నొప్పి, వాంతులు, జ్వరంతో బాధపడుతూ వచ్చారు. గత రెండు రోజులుగా సమస్య మరింత తీవ్రమ వడంతో ఆయన మెట్రో హాస్పిటల్‌ను ఆశ్రయించారు. ఈ సందర్భ ంగా హాస్పిటల్ ప్రముఖ శస్త్రచికిత్స నిపుణులు డాక్టర్ పరికేల రాముగౌడ్ (ఎమ్మెస్- జనరల్ సర్జన్) రోగిని పరిశీలించి, రక్తపరీక్షలు, స్కానింగ్ నిర్వహించారు. స్కాన్‌లో పెద్ద పేగులో చికెన్ బోన్ ఇరుక్కుపోయి, తీవ్రమైన ఇన్ఫెక్షన్ కారణంగా పేగు దెబ్బతిన్నట్లు గుర్తించారు.వెంటనే పరిస్థితిని పేషంట్ కుటుంబ సభ్యులకు వివరించిన డాక్టర్ రాముగౌడ్ శస్త్రచికిత్స అవసరమని సూచించారు. అనంతరం ఆయన నేతృత్వంలో సుమారు రెండు గంటలపాటు కొనసాగిన క్లిష్టమైన శస్త్రచికిత్సలో పేగులో ఇరుక్కున్న చికెన్ బోన్‌ను విజయవంతంగా తొలగి ంచారు. ఆధునిక వైద్య పరికరాలు, అనుభవం కారణంగా ఆపరేషన్ విజయవంత మైందని ఆయన తెలి పారు .ప్రస్తుతం రోగి ఆరోగ్య పరిస్థితి స్థిరంగా ఉందని, త్వరలోనే డిశ్చార్జ్ అవుతా రని డాక్టర్ రాము తెలిపారు. రోగి ప్రాణం క్షణలో కీలక పాత్ర పోషించిన డాక్టర్ పరికేల రాము గౌడ్‌నిరోగి కుటుంబసభ్యులు, పలు వురు హాస్పిటల్ సిబ్బంది అభినందించారు. ఈ శస్త్రచికిత్సలో మత్తు డాక్టర్ వెంకట్, ఓటీ అసిస్టె ంట్‌తో పాటువిభాగాల సిబ్బంది పాల్గొన్నారు.



### మెట్రో హాస్పి టల్‌లో 24 గంటలు అత్యాధునిక వైద్యసేవలు అందుబాటులో

మెట్రో హాస్పిటల్‌లో 24 గంటలపాటు వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని హాస్పిటల్ శస్త్రచికిత్స నిపుణులు డాక్టర్ పరికేల రాముగౌడ్ (ఎమ్మెస- జనరల్ సర్జన్) తెలిపారు.డాక్టర్ రాముగౌడ్ ఏలూరు ఆశ్రమం నుండి ఎంబిబిఎస్, గుంటూరు కాటూరి మెడికల్ కాలేజ్‌లో పీజీ చదువులు పూర్తి చేశారు. ఆయన మెడికల్ విద్యను అన్ని ఉచిత సీట్ల ద్వారా ప్రతిభ ఆధారంగా సాధించారు. అనంతరం ఒక ప్రైవేట్ హాస్పిటల్‌లో ఏడాది పాటు అనుభవాన్ని సొంతం చేసుకుని, గత రెండు సంవత్సరాలుగా మెట్రో హాస్పిటల్‌లో సేవలను నిర్వహిస్తు ఎంత క్లిష్టమైన సర్జరీ లు అయినా చేస్తున్నామని తెలిపారు.ప్రస్తుతం మెట్రో హాస్పిటల్‌లో జనరల్ సర్జరీ, జనరల్ మెడిసిన్, గైనకాలజీ మరియు ఆప్తమాలజీ విభాగాలు 24 గంటలు అందుబాటులో ఉంటున్నాయని ఆయన పేర్కొన్నారు. ఆధునిక వైద్య పరికరాలు, అనుభవజ్ఞులైన నర్సింగ్ సిబ్బంది సహకారంతో మెట్రో హాస్పిటల్ ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలు అందిస్తున్నదని తెలిపారు.

# ఆ యూటర్న్ వద్ద ప్రమాద నివారణ చర్యలు

## - ఎట్టకేలకు స్పందించిన అధికారులకు

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



రోడ్డు ప్రమాదాలకు అడ్డాగా ఉన్న డేంజర్ యూటర్న్ వద్ద ఎట్టకేలకు రోడ్డు ప్రమాద నివారణ చర్యలు చేపట్టారు. "ఆ యు టర్న్ యమ డేంజర్ " సూర్య కథనానికి అధికారులు స్పందించి ప్రమాద నివారణ చర్యలు చేపట్టారు. పెనుబల్లి మండల కేంద్రంలోని కొత్తగూడెంవైపు వెళ్లే రహదారి మసీదు రోడ్డు యూటర్న్ వద్ద తరచూ రోడ్డు ప్రమాదాలు జరిగి కొందరు ప్రాణాలు కోల్పోయారు, మరికొందరు అంగవైకల్యం పొందారు. వరుసగా వార్తాపత్రికలో వచ్చిన కథనాలకు స్పందించిన ఎస్ ఐ కే. వెంకటేష్ పరిస్థితిని సమీక్షించి నేషనల్ హైవే అథెరటి వారితో సంప్రదించి ప్రమాదాలకు గల కారణాలు పరిశీలించి యూటర్న్ వద్ద డివైడర్ మధ్యలో ఉన్న ఐరన్ గ్రిల్స్ ని కొంతమేర తొలగిస్తే ప్రమాదాలు నివారించవచ్చని అభిప్రాయంతో హైవే అధికారులతో చర్చించారు. మంగళవారం సహాయంతో ఐరన్ గ్రిల్స్ ని తొలగించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు, బీసీ కాలనీ వాసులు, వాహనదారులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# ప్రజా సమస్యలపై పోరాటం

## - రోడ్ల దిగ్బంధన ధర్నాకు పిలుపు

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



పెనుబల్లి మండలం బయ్యన్న గూడెం గ్రామంలోని ప్రజా సమస్యలను తక్షణమే పరి ష్కరించాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి రోడ్లు దిగ్బంధన ధర్నా చేపట్టారు. గ్రామాలలోని ప్రజా సమస్యలు పరిష్కరించే వరకు వెనక్కి తగ్గేది లేదని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మండల నాయకులు కొలిక పోగు ప్రభువు స్పష్టం చేశారు. ప్రతి గ్రామంలో ప్రజా సమస్యలపై ఉద్యమాలు చేపడతామని ప్రజా హక్కుల కోసం అనగారిన వర్గాల సమస్యల కోసం పోరాటం తప్పనిసరని ప్రభు మాదిగ అన్నారు. ప్రజా సమస్యల పరిష్కార పోరాటానికి ప్రజలు తరలి వచ్చి ఉద్యమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# దివ్యాంగులకు ట్రై సైకిల్ లు వితరణ

## -విద్యాచందన స్ఫూర్తితో దివ్యాంగులకు సహాయం



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిఆర్ డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ విద్యాచందన స్ఫూర్తితో దివ్యాంగులకు తన వంతుగా సహాయం చేస్తున్నట్లు జోనెబోయిన చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకురాలు అన్నపూర్ణ తెలిపారు. పెనుబల్లి మండల కేంద్రంలో భవన్నపాలెం గ్రామానికి చెందిన కుంచం వెంకట కృష్ణ 5 నెలల క్రితం మధిర రైల్వే స్టేషన్ లో ట్రైన్ ఎక్కుతూ జారి కిందపడి తీవ్రగాయాలు అవ్వగా ఒక కాలును పూర్తిగా తొలగించారు. నడవలేని స్థితిలో ఉన్న తనకి జోనేబోయిన చారిటబుల్ ట్రస్ట్ నుండి 12 వేల రూపాయల విలువైన ట్రై సైకిల్ ను అన్నపూర్ణ మంగళవారం అందచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 1998 సంవత్సర కాలంలో తాను స్కూల్ కి వెళ్లలేక నడవలేని స్థితిలో ఇంట్లో ఉన్న సమయంలో అప్పటి పెనుబల్లి ఎంపిడిఓ గా ఉన్న విద్యా చందన స్కూల్ కి వెళ్లాలి అనే నా కోరికను గుర్తించి ట్రై సైకిల్ ను ఇప్పించారని ఆమె ఇచ్చిన ట్రై సైకిల్ పై వెళ్లి డిగ్రీ వరకు పూర్తి చేసి ఉద్యోగం సంపాదించి నాలాగా ఇబ్బంది పడుతున్న పేద దివ్యాంగులకు 10 మందికి ట్రై సైకిల్స్, 12 మందికి వీల్ చైర్స్ అందించినట్లు తెలిపారు. ట్రై సైకిల్ అందచేసిన కార్యక్రమంలో చెలికాని నీలాద్రి బాబు, చెక్కిలాల రమేష్, సూరా కృష్ణ పాల్గొన్నారు.

## దుప్పిని రక్షించిన సింగరేణి సెక్యూరిటీ



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
నీలాద్రి అర్బన్ పార్క్ నివాసాన్ని వీడి జనావాసాల్లోకి వచ్చిన జింకను కుక్కలు వేటాడాయి.ప్రాణాలు కాపాడుకునే ప్రయత్నంలో జింక జే.వి.ఆర్ ఓ.సి మెయిన్ గేట్ ప్రాంతానికి చేరింది.అక్కడ విధుల్లో ఉన్న సెక్యూరిటీ సిబ్బంది జింకపై దాడి చేస్తున్న కుక్కలను తరిమి కొట్టి జింక ప్రాణాలు రక్షించారు.అనంతరం జింకకు ప్రథమ చికిత్స నిర్వహించి ఫారెస్ట్ సిబ్బందికి సమాచారం అందించారు.అటవీ శాఖ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని ప్రథమ చికిత్స అనంతరం జింకను తమ వాహనంలో ఎక్కించుకొని అర్బన్ పార్క్ అడవి ప్రాంతంలో వదిలేశారు.జింకను కుక్కల బారి నుండి విడిపించిన వారిలో యాక్టింగ్ జూనియర్ ఇన్స్పెక్టర్ బందెల విజేందర్,జోసెఫ్, బాజిత్, సుధాకర్, అయ్యప్ప, ప్రభాకర్,రామకృష్ణ తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే దంపతులు చొరవతో భాగం కు దక్కిన అరుదైన గౌరవం



**కల్లూరు సూర్య టౌన్ న్యూస్**
**సెప్టెంబర్ 16 :**
సత్తుపల్లి మహిళా శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్ ల చొరవతో ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ జిల్లా ఫోరం ఉపాధ్యక్షురాలుగా నియమితులైన కల్లూరు ఏఎంసీ మహిళా చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి ఎమ్మెల్యే దంపతులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్ ఆశయ సాధన కోసం నిరంతరం శ్రమిస్తూ అను నిత్యం ప్రజలకు అందుబాటులో చేదోడు వాదోడుగా ఉంటూ తనదైన శైలిలో సమస్యల పరిష్కారం చేస్తున్న భాగం నీరజ ప్రభాకర్ చౌదరి నీ ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేకంగా గుర్తించి ఇట్టి అవకాశాన్ని కల్పించారని భాగం తన ఆనందాన్ని చాటుకున్నారు భాగం ఎంపిక పట్ల మండల పరిధి తాళ్లూరు వెంకటాపురం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తోటకూర శేషగిరిరావు తో పాటు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు

## కీర్తిశేషుల కుటుంబాలకు పొంగులేటి ఆత్మీయ భరోసా



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**
పాలేరు నియోజకవర్గ పరిధిలో మరణించిన వ్యక్తుల కుటుంబాలకు పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ తరపున, ఒక్కో కుటుంబానికి 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించే కార్యక్రమం లో భాగంగా, మంగళవారం ఏదులాపురం మున్సిపాలిటీ 5 వ వార్డ్ కాలనీలో కీ.శే. తమ్మీ శెట్టి రాజు కుటుంబాన్ని పరామర్శించి, వారి అర్ధాంగి అయినా ఎల్చమ్మ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 5వ వార్డ్ అధ్యక్షులైన బానోతు ప్రసాద్, బానోత్ కిషోర్ , బానోతు సునీల్ నాయక్,అజ్మీరా అశోక్ , బానోత్ హరి , బానోత్ దివ్య నాయక్ ,వెంపటి రవి, బానోత్ కిషన్ , ఐదవ వార్డ్ పెద్దలు మరియు ఏదులాపురం మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఈనెల 20న జరిగే మున్సిపల్ కార్మికుల జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

**- ఏఐటియుసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఖమ్మం కార్పొరేటర్ బి. జి. క్లైమెంట్ పిలుపు.**




**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్**
మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు అనునిత్యం పోరాటం చేస్తున్న తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాప్ %ఆ% ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ ( ఏఐటీయూసీ) ఖమ్మం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఏఐటియుసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కార్పొరేటర్ బి. జి. క్లైమెంట్ పిలుపునిచ్చారు. మంగళవారం సత్తుపల్లి మున్సిపల్ వర్కర్ల సమావేశంలో ఏఐటియుసి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులుతో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. ఈనెల 20వ తేదీన ఖమ్మంలోనీ గొరిల్లా పార్కు పక్కన ఉన్న అంబేద్కర్ భవన్ లో తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాప్ , అవుట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఖమ్మం జిల్లా మహాసభలు జరగనున్నాయని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో మున్సిపల్ రంగా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి ఏఐటియుసి ముందు బాగాన ఉండి పోరాడిందన్నారు. తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తొలినాలలో తమ జీతాలు పెంచాలని జిహెచ్ఎంసి లోని మున్సిపల్ కార్మికులు సమ్మె చేసినప్పుడు అప్పటి నియంత ప్రభుత్వాధినేత కెసిఆర్ ఎటువంటి చర్చలు లేకుండా దాదాపు 1508 మంది మున్సిపల్ కార్మికులను తొలగించారన్నారు. మరలా వారిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని ఏఐటియుసి ఆధ్వర్యంలో అన్ని సంఘాలను కలుపుకొనీ తిరిగి తీసుకునేందుకు కృషిచేసి పెద్దన్న పాత్ర పోషించిందన్నారు. శతాబ్దాల కాలంగా పోరాడి సాధించుకున్న కార్మికుల హక్కుల చట్టాలను నేటి పాలకులు కాలరాస్తున్నారని, 29 లేబర్ చట్టాలను ఏకం చేసి నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చి సమ్మె చేసే హక్కు లేకుండా చేస్తుందన్నారు. మున్సిపల్ రంగ కార్మికులకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కనీస వేతనాల చట్టం ప్రకారం ఖమ్మం జిల్లా కలెక్టర్ ఏప్రిల్ రెండవ తేదీన కనీస వేతనం రూ . 21000 జీవో విడుదల చేశారని కనీసం ఆ వేతనాన్ని అయినా వీరికి అందించాలన్నారు. మున్సిపల్ కార్మికులకు సబ్బులు, కొబ్బరినూనె, బూట్లు, గ్లౌజులు , రైన్ కోట్లు, రేడియం యాప్రాన్లు ఇవ్వాల్సిందేనన్నారు. ప్రపంచ కార్మికులారా ఏకంకండి అనే కార్ల్ మార్బ్ ఇచ్చిన పిలుపుతో పోరాడి ఎనిమిది గంటల పని విధానాన్ని సాధించుకుంటే మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత దాన్ని 10 గంటలకు మార్చే కుట్ర పన్నారన్నారు.. ఇదే తరుణంలో తెలంగాణ ప్రభుత్వం మోడీ తీసుకువచ్చిన లేబర్ కోడ్ లను ఒకవైపు అమలు చేయమంటూనే మరొకవైపు జులై 6 వ తేదీన జీవో నెంబర్ 282 ను తీసుకువచ్చి పది గంటల విధానాన్ని తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టడం ఎంతవరకు సమంజసమో కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మటూరి రామకృష్ణ, జిల్లా సమితి సభ్యులు తడికమల్ల యోబు తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాప్ అండ్ అవుట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు బుర్రి ఉపేందర్, తాటి నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## మధిర లో ఇసుక బజార్ ప్రారంభం

**- ఇసుక దళారులకు ప్రభుత్వం చెక్**





**మధిర, సూర్య మేజర్ న్యూస్ :**
ఇసుక దళారులకు ప్రభుత్వం చెక్ పెట్టింది. దళారులు ధరలు పెంచకుండా టిజిఎండిసి పక్బందీగా చర్యలు చేపట్టింది.మధిర పరిసర ప్రాంతాల ప్రజల కోసం మధిర మార్కెట్ యార్డ్ లో మంగళవారం సాండ్( ఇసుక) బజారు ప్రారంభించింది. ఈ ప్రారంభోత్సవానికి మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, తాసిల్దార్ రాంబాబు,మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మిరియాల వెంకటరమణ గుప్త సీనియర్ కాంగ్రెస్ నాయకులు నిడమానూరు వంశీ, బుచ్చి రామయ్య తదితరులు హాజరయ్యారు.అవసరమైన వారు సాండ్ బజార్ నుంచి నాణ్యమైన ఇసుకను కొనుగోలు చేసుకోవాలని తెలంగాణ ఖనిజాభివృద్ధి సంస్థ(టీజీఎండీసీ) పిఓ జి శంకర్ తెలిపారు.ఈ బజార్లలో మెట్రిక్ టన్ను సన్న ఇసుక ఇందిరమ్మ ఇళ్ల కట్టడాల ఐతే రూ.1100కు, ఇతరత్రా కట్టడాలకైతే రూ.1300కు విక్రయిస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ గృహ అవసరాలకు, వ్యక్తిగత వినియోగదారులు, కాంట్రాక్టర్లు, నిర్మాణ సంస్థలవారు తమ అవసరాల కోసం టీజీఎండీసీ పోర్టల్లో ఆన్లైన్ ద్వారా బుక్ చేసుకుని ఇసుకను తీసుకుపోవచ్చని వివరించారు. ఇతరత్రా సందేహాల కోసం టీజీఎండీసీ సిబ్బంది 7661936638కు సంప్రదించాలని సూచించారు.

## జర్నలిస్ట్ లపై అక్రమ కేసులు ఎత్తి వేయాలి

**- తహసిల్దార్ కి వినతి పత్రం అందజేసిన పెనుబల్లి ప్రెస్ క్లబ్**



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**
జర్నలిస్టులపై అక్రమ కేసులు నమోదును నిరసిస్తూ సోమవారం ఖమ్మంలో జర్నలిస్టులు భారీ ర్యాలీ నిర్వహించారు. జర్నలిస్టులపై అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

జర్నలి స్టులపై అక్రమ కేసులకు జిల్లాలోని జర్నలిస్టుల చేపట్టిన నిరసనకు పెనుబల్లి మండలం ప్రెస్ క్లబ్ మద్దతు తెలుపుతూ జర్నలిస్టులపై అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా పెనుబల్లి మండల ప్రస్ క్లబ్ ఆధ్వర్యంలో మండల తహసిల్దార్ నారాయణమూర్తికి వినతి పత్రం అందజేశారు. జర్నలిస్టులపై అక్రమంగా బనాయించిన కేసులు వెంటనే ఉపసంహరించుకోవాలని పెనుబల్లి మండల ప్రెస్ క్లబ్ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నల్లమల అరుణ ప్రతాప్, పులిచర్ల నాగప్రసాద్, వేముల రవికుమార్, వంగ సత్యనారాయణ, బొర్రా కోటేశ్వరరావు, రామిశెట్టి రమేష్, షేక్ మీరా, మందడపు అశోక్ కుమార్, జోనెబోయిన శ్రీను, షేక్ సలీం, షేక్ బాజీ, తెల్లగొర్ల జనార్ధన్, పొదిలి భాస్కర్, గోపిశెట్టి నరసింహారావు, మిట్టపల్లి కిరణ్, చెన్ను కృష్ణ, జిల్లెల్ల శ్రీను, మల్లెల రాజా, వీరబోయిన ప్రకాష్, కె. కృష్ణ, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# యూనిట్ల అనుమతులు నిర్దిష్ట సమయంలోగా ఇవ్వాలి..

-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
-డిమాండ్ ను బట్టి నైపుణ్య శిక్షణ ఇవ్వాలి
-జిల్లా స్థాయి టిజి ఐ-పాస్ కమిటీ సమావేశాన్ని నిర్వహించిన జిల్లా కలెక్టర్





ఖమ్మం (సూర్య బ్యూరో):
జిల్లాలో యూనిట్ల స్థాపన అనుమతికై వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖలు నిర్దిష్ట సమయంలోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా స్థాయి టిజి ఐ-పాస్ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. సమావేశంలో 4 జూన్, 2025 లో నిర్వహించిన గత సమావేశంలో చర్చించిన 25 యూనిట్లకు సంబంధించి వివిధ రకాల 57 అనుమతుల విషయమై అభ్యంతరాలను శాఖల వారిగా కలెక్టర్ సమీక్షించారు. ఇట్టి యూనిట్లలో గ్రానైట్, రైస్ మిల్లులు, క్రూడ్ పామాయిల్, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు తదితరాలున్నాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పారిశ్రామిక యూనిట్ల స్థాపనకు వనరులు ఉన్నాయన్నారు. పరిశ్రమలు నెలకొల్పేందుకు ముందుకు వచ్చే పారిశ్రామిక ఔత్సాహికులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించాలన్నారు. అనుమతులు ప్రభుత్వ నిబంధనలకు లోబడి వేగంగా



ఇవ్వాలన్నారు. అమరావతి గ్రీన్ ఫీల్డ్ హైవే పూర్తి పిదప ఖమ్మం కేంద్ర బిందువు అవుతుందన్నారు. డిగ్రీ కళాశాల, ఐటిఐ లలో పరిశ్రమల్లో డిమాండ్ ఉన్న కోర్సులకు సంబంధించి శిక్షణకు కార్యాచరణ చేయాలన్నారు. జిల్లాలో ఉన్న పరిశ్రమలలో ఏ ఏ పరిశ్రమలో ఏ ఏ రకాల ఉపాధికి ఆస్కారం ఉన్నదో, ఆ దిశగా మానవ వనరులను తీర్చిదిద్దాలన్నారు.

పరిశ్రమల స్థాపనతో స్థానిక యువతకు ఉపాధి కలుగుతుందని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో ఇండస్ట్రీస్ జీఎం సీతారాం, ఏడి మైన్స్ సాయినాథ్, ఆర్టీవో వెంకటరమణ, జిల్లా ఉపాధి కల్పన అధికారి కె. శ్రీరామ్, వివిధ శాఖల అధికారులు, గ్రానైట్ అసోసియేషన్ అధ్యక్షులు పి. యుగంధర్, ప్రధాన కార్యదర్శి కె. గోపాల్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల ముగింపు సభను జయప్రదం చేయండి

-పార్టీ శ్రేణులకు సిపిఎం పార్టీ పిలుపు:



వైరా సూర్య ఆర్ఃః
ఖమ్మం నగరంలో రేపు సాయంత్రం ఐదు గంటలకు జరిగే తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల ముగింపు సభ భక్త రామదాసు కళాక్షేత్రంలో జరుగుతుందని ఈ సభకు పార్టీ సభ్యులు రానుభూతిపరులు, ప్రజలు ప్రజాతంత్ర వాదులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సిపిఎం వైరా మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు, డివిజన్ కమిటీ సభ్యులు తోట నాగేశ్వరావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఖానాపురం గ్రామానికి చెందిన కుక్క వెంకటేశ్వర్లు ,యాగంటి నారాయణ ,యాగంటి జోగయ్య ఆనాటి సాయిధరైతంగా పోరాట ఉద్యమంలో అమరులైనారు. ఆ అమరవీరుల స్థూపం వద్ద పార్టీ సీనియర్ నాయకులు గాలి నరసింహారావు పార్టీ జెండా ఎగుర వేశారు. అనంతరం స్థూపం వద్ద హాజరైన నాయకులు, కార్యకర్తలు పుష్పాలు ఉంచి ఘనంగా నివాళులర్పించారు, ఈ సందర్భంగా బాణాల శ్రీనివాసరావు, తోట నాగేశ్వరరావు మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరికి వ్యతిరేకంగా ఎన్నో ఉద్యమాలు పోరాటాలు చేసి ప్రాణాలు అర్పించిన చరిత్ర ఆనాటి సాయుధ రహితంగా పోరాట ఉద్యమం కుందని అన్నారు. కమ్యూనిస్టు పార్టీల ఆధ్వర్యంలో దు న్నేవాడికే భూమి కావాలని పోరాటాలు జరిగాయని పోరాటాల ఫలితంగానే నాలుగు లక్షల ఎకరాలని పేదలకు పంచడం జరిగిందని అన్నారు. అలాంటి త్యాగాల చరిత్ర కమ్యూనిస్టు పార్టీకి ఉందని అన్నారు. మరే పార్టీకి పోరాటాల చరిత్ర త్యాగాల చరిత్ర లేదని అన్నారు. ఇలాంటి ఘనమైన చరిత్రను చరిత్రను కలిగిన సాయుధ రైతాంగ పోరాట ఉద్యమాన్ని నేటి బిజెపి నాయకులు నిజాం రాజులకు హిందువులకు మధ్య జరిగిన ఉద్యమం అని వక్ర భాష్యం చెప్పడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు.

అలాంటి ఘనమైన చరిత్ర కలిగిన సాయిధరైతంగా పోరాట ఉద్యమం గురించి ప్రజలకు వివరించే బాధ్యత పార్టీ శ్రేణులు లౌకికవాదులు తీసుకోవాలన్నారు. తెలంగాణ సాయుధ రైతంగ పోరాటం వారోత్సవాలు ముగింపు సభలో సిపిఎం పార్టీ ఆల్ ఇండియా కార్యదర్శి ఎం ఏ బేబీ గారు పాల్గొంటున్నారు కావున పార్టీ శ్రేణులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సభను జయప్రదం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు సేలం విష్ణువర్ధన్ రెడ్డి, సీనియర్ నాయకులు తోట రాజ్యాలు, భాగం శ్రీకాంత్, లాలు, సైదులు తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు భద్రత - ప్రతి ఒక్కరి బాధ్యత

-రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం




ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :
ఖమ్మం రూరల్ మండలంలోని ప్రియదర్శిని మహిళల సాంకేతిక కళాశాల మరియు ఖమ్మం ట్రాఫిక్ విభాగం ఆధ్వర్యంలో రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు రోడ్డు భద్రతా నిబంధనల ప్రాధాన్యం వివరించబడింది. కళాశాల చైర్మన్ డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు రోడ్డు మీద నిబంధనలు పాటిస్తేనే ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ట్రాఫిక్ ఎస్.ఐ. రవి కుమార్, ఖమ్మం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ రోడ్డు మీద ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమాలు కచ్చితంగా పాటిస్తేనే ప్రాణ నష్టం తగ్గుతుంది. హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం తప్పనిసరి. మద్యం సేవించి వాహనం నడపడం ప్రాణాలకు ముప్పు కలిగించడమే కాక చట్టపరమైన శిక్షలకు కూడా గురి చేస్తుంది అని పేర్కొన్నారు, విద్యార్థులకు రోడ్డు భద్రతా సూచనలు వివరించడమే కాకుండా ట్రాఫిక్ నియమాలను క్రమంగా పాటించాల్సిన అవసరాన్ని వివరించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ప్రశ్నలు అడిగారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి గోపాల్ మాట్లాడుతూ విద్యార్థులు రోడ్డు భద్రతా నిబంధనలను కచ్చితంగా పాటించడమే కాకుండా, కుటుంబ సభ్యులకు మరియు సమాజానికి కూడా అవగాహన కల్పించాలని, విద్యార్థులే మార్పుకు దారితీయగల శక్తి అని అన్నారు. కళాశాల అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు మన నియమాల పట్ల నిర్లక్ష్యం వలననే ఎక్కువగా జరుగుతున్నాయని, చిన్న జాగ్రత్తలు పాటించడం ద్వారా పెద్ద ప్రమాదాలను నివారించవచ్చని, విద్యార్థులు ఈ అవగాహనను తమ కుటుంబ సభ్యులకు మరియు సమాజానికి విస్తరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు రోడ్డు భద్రతపై ప్లకార్డులు పట్టి నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విదేశాల నుంచి దిగుమతి అయిన నాసిరకం పామాయిల్ విత్తనాలు పై సమగ్ర దర్యాప్తు జరపాలి

-పామాయిల్ రైతుల సమస్యలు పరిష్కారం కు తోడ్పాటు అందించాలి, -ఢిల్లీలో అఖిల భారత కిసాన్ సభ జాతీయ నాయకత్వం కు వినతి



సూర్య మేజర్ న్యూస్
వైరా టౌన్:-
విదేశాల నుంచి పామాయిల్ నాసిరకం విత్తనాలు దిగుమతి చేసి తెలంగాణా రాష్ట్రం లో నర్సరీ లో పెంచి సరఫరా చేసి రైతులకు నష్టం చేసిన సంస్థలపై సమగ్ర దర్యాప్తు జరపాలి అని, రైతులకు నష్టపరిహారం అందించే విధంగా పామాయిల్ రైతులకు తోడ్పాటు అందించాలి అని తెలంగాణ పామాయిల్ రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఢిల్లీ సూరజిత్ భవన్ లో అఖిల భారత కిసాన్ సభ జాతీయ అధ్యక్షులు అశోక్ దవాలె, కార్యదర్శి విజుకృష్ణన్ కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ పామాయిల్ రైతు సంఘం అధ్యక్షులు తుంబూరు మహేశ్వర రెడ్డి కార్యదర్శి కొక్కెరపాటి పుల్లయ్య పామాయిల్ రైతుల సమస్యలు వివరించారు,2019,20,21 వరుస సీజన్లో విదేశాల నుంచి దిగుమతి చేసుకున్న నాసిరకం విత్తనాలు నర్సరీ లో పెంచి రైతులకు సరఫరా చేయడం వల్ల ఐదు, ఆరు సంవత్సరాల గా పామాయిల్ తోటలు పెంచి దిగుబడులు రాక పోవడం తో రైతులు ఎకరాకు సంవత్సరం కు రెండు లక్షల రూపాయలు నష్టపోవడం తోపాటు ఎకరాకు ఐదు లక్షల రూపాయలు ఖర్చు చేసి తీవ్రంగా నష్టపోతున్నారు అని విదేశీ నాసిరకం విత్తనాలు దిగుమతి చేసిన సంస్థలు పై విచారణ జరిపి రైతులకు నష్టపరిహారం అందించాలి అని అందుకు అఖిల భారత కిసాన్ సభ తోడ్పాటు అందించాలి అని కోరారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి టి సాగర్, ఖమ్మం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, మాదు శోభన్, పి జంగారెడ్డి, శ్రీనివాసులు,సోమయ్య, వెంకట్, చందు నాయక్ తదితరులు పాల్గొన్నారు

# కేంద్ర మంత్రితో తుమ్మల సమావేశం





సూర్య ప్రతినిధి, ఖమ్మం
కేంద్ర ఎరువులు రసాయనాలు శాఖ సహాయ మంత్రి అనుప్రియ పటేల్ తో మంగళవారం ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమావేశమయ్యారు. ఖరీఫ్ సీజన్‌లో ప్రణాళిక ప్రకారం ఇప్పటి దాక ఏర్పడిన యూరియా లోటు 2 లక్షల టన్నులను ఈ నెలలోనే భర్తీ చేయాలని విజ్ఞప్తి. రబీ సీజన్ లో రైతాంగానికి ఇబ్బంది లేకుండా ముందుగానే రైతులకు ప్రతి నెలా రెండు లక్షల టన్నుల యూరియా సరఫరా చెయ్యాలని కోరిన మంత్రి తుమ్మల. జియోపొలిటికల్ కారణాల వల్లనే సరఫరాలో ఇబ్బందులు ఎదురయ్యాయని, వీలైనంత త్వరగా తెలంగాణకు అవసరమైన యూరియా సరఫరా చేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు తెలిపిన కేంద్ర సహాయ మంత్రి అనుప్రియ పటేల్.

# ఇందిరమ్మ పథకం ఇండ్లను సద్వినియోగం చేసుకోవాలి

## - ఎమ్మెల్యే కూనంనేని
## - ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ

**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్ )-**

కొత్తగూడెం మునిసిపల్ కార్పొరేషన్ లో గల 29వ, 52వ డివిజన్లలో ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులకు కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చేతులు మీదగా లబ్ధిదారులు అందరికీ పట్టాలను పంపిణీ చేశారు. మంగళవారం కొత్తగూడెం క్లబ్ లో జరిగిన కార్యక్రమంలో ఏమ్మెల్యే కూనంనేని మాట్లాడుతూ నియోజకవర్గం అభి వృద్ధికి, ప్రజలకు ప్రభుత్వ పథకాలు సంక్షేమం పథకాలు హామీలను అందచేస్తానని తెలిపారు. ఇందిరమ్మ పథకం పొందిన లబ్ధిదారులు మీ ఇండ్లను మీరే సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పథకాలు రాని ప్రజలకు రెండో విడతలో వారికి ఇచ్చే ప్రయత్నం



చేస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్.సాబీర్ పాషా, మాజీ కౌన్సిలర్ సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి మాచర్ల శ్రీనివాస్, వార్డ్ ఆఫీసర్ శ్రీ లవకుమార్, పార్టీ నాయకులు బత్తుల సత్యనారాయణ, నాగరాజు, ధనరాజ్, సతీష్, శ్రీనివాస్, అక్బర్, ప్రేమ్ కుమార్, హైమద్, మోషరాజ్, యువకులు, తదితర అధికారులు నియోజకవర్గ ప్రజలు పాల్గొన్నారు.

# బాలాజీ ఆలయంలో కృష్ణాష్టమి వేడుకలు...



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-**

మండల కేంద్రంలోని ప్రముఖ వైష్ణవాలయం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో మంగళవారం ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. గోమాతకు గోపూజ చేసి గోవింద నామాలు ఆలపించారు. ఆలయ అర్చకులు గోపూజ ప్రాముఖ్యత వివరించారు. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో ఉట్టిగొట్టే కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆలయానికి చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# ప్రకృతి విపత్తు ల నిర్వహణ కు పరికరాలు అందజేసిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి











**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ప్రకృతి విపత్తుల నిర్వహ ణకు రక్షణ సామాగ్రిని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తహసీల్దార్లకు అందజేశారు.

మంగళవారం కలె క్టరేట్ సమావేశ మందిర ంలో జిల్లా కలెక్టర్, విపత్తులో రక్షణకు ఉపయోగించే సామాగ్రిని తహసీల్దార్లకు అందజేస్తు, ఇట్టి సామాగ్రిని భద్రపరిచి, విపత్తు సమయంలో వినియోగించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాసరావు, తహశీల్దార్లు రాంప్రసాద్, అరుణ, శ్వేత, కలెక్టరేట్ పర్యవేక్షకులు శర్మ, అధికారులు, తదితరులు ఉన్నారు.

# అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**

కాంగ్రెస్ ప్రభుత్వం, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని డిప్యూటీ సీఎం వ్యక్తిగత సోషల్ మీడియా వ్యవహారాల ఇంచార్జ్ శివాజి కోరారు. మండలంలోని జానకీపురం గ్రామంలో మంగళవారం బూత్ కో ఆర్డినేటర్లు, గ్రామశాఖకు అధ్యక్షుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలును సామాజిక మాధ్యమాల ద్వార ప్రజల్లోకి తీసుకు వెళ్లే బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాలి దుర్గారావు, జిల్లా నాయకులు పైడిపల్లి కిషోర్ కుమార్, బందం నాగేశ్వరరావు, పిల్లలమర్రి నాగేశ్వరావు, చేబ్రోలు రమ, బందం శ్రీనివాసరావు, చేబ్రోలు వెంకటేశ్వర్లు, వై హేమూన్, పాల్గొన్నారు.

# జే వి ఆర్ కళాశాలలో వరల్డ్ ఓజోన్ డే వేడుకలు



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

స్థానిక జలగం వెంగళరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి)నందు మంగళవారం నాడు వరల్డ్ ఓజోన్ దేను కెమిస్ట్రీ విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. గోపి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రతి విద్యార్థి విధిగా పర్యావరణాన్ని కాపాడాలని ఓజోన్ క్షీణతకు కారణమయ్యే పదార్థాలను తగ్గించి ఉపయోగించాలని సూచించారు. అలాగే ప్రతి విద్యార్థి ఒక మొక్కను తమ పరిసర ప్రాంతంలో నాటేలా ప్రతిజ్ఞ చేయించారు.రసాయన శాస్త్ర విభాగాధిపతి మహేష్ మాట్లాడుతూ, ఓజోన్ పొర క్షీణత వలన అతినీలలోహిత కిరణాలు భూమిని తాకి, స్కిన్ క్యాన్సర్ వంటి సమస్యలు వచ్చే అవకాశముందని తెలిపారు. అందుకే ఓజోన్ క్షీణతకు కారణమయ్యే వాయువులను ఉపయోగించకూడదని విద్యార్థులకు అవగాహన కల్పించారు. వైస్ ప్రిన్సిపాల్ షేక్ పీర్ సాహెబ్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ తమ జీవన విధానంలో పర్యావరణాన్ని రక్షించే అలవాట్లను అలవరచుకోవాలని కోరారు. వృక్షశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ బి. బాబు కూడా ప్రతి ఒక్కరూ ప్రకృతిని కాపాడుతూ ఓజోన్ క్షీణతను తగ్గించడంలో తమ వంతు బాధ్యతను నిర్వర్తించాల్సిన అవసరం ఉందని సూచించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.వెంకటేశ్వరరావు, డాక్టర్ ఎం. బాలకృష్ణ, డా చీపు పూర్ణచంద్రరావు డాక్టర్ ఎం. మాధవి, డాక్టర్ కే. పద్మారాణి పాల్గొన్నారు. విద్యార్థులు సైతం ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మహిళా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి.

## -పీహెచ్సి వైద్యాధికారి ప్రియాంక..



**అన్నపురెడ్డిపల్లి సూర్య (మేజర్ న్యూస్)-**

ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈనెల 17, 19 తేదీలలో మహిళల కొరకు ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామని వైద్యాధికారి ప్రియాంక మంగళవారం ఆమె ప్రకటనలో తెలియజేశారు. ఆరోగ్యకరమైన మహిళ, సాధికార కుటుంబ మహిళలు, పిల్లల ఆరోగ్యం సంక్షేమాన్ని మెరుగుపరచడం కోసం స్వస్థ నారి, సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం మహిళల కొరకు ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నారు. శిబిరంలో మహిళలను నిపుణులైన వైద్యులు పరీక్షించి అవసరమైన వారికి టెస్టులు, పరీక్షలు,చేసి మందుల పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ సదా అవకాశాన్ని మండలంలోని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఘనంగా ప్రపంచ నాయి బ్రాహ్మణ దినోత్సవ వేడుకలు



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-**

మండల కేంద్రంలో ప్రపంచ నాయి బ్రాహ్మణ దినోత్సవ వేడుకలు మంగళవారం మండల అధ్యక్షులు మంతెన రాఘవులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కుల సంఘం జెండాను ఎగరవేశారు.కుల సంఘంతో సమావేశం నిర్వహించి శ్రీ భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి ఆలయ చైర్మన్ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన (నాయి బ్రాహ్మణ రాష్ట్ర నాయకుడు) మల్లెల నరసింహారావును శాలువా కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పూడూరి రవికుమార్, సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# వెంకటి కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన రాందాస్ నాయక్



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -**

జూలూరుపాడు గ్రామపంచాయతీ ట్రాక్టర్ డ్రైవర్ కంచపోగు వెంకటి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు మాలోత్ రాందాస్ నాయక్(జెసిబి)వెంకటి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందించారు.కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మోదుగు రామకృష్ణ,నాయకులు గోలి సిల్వరాజు, మంద నరసింహారావు, సురేష్, నారపోగు చిన్న నరసింహారావు, మందా రమేష్, మచ్చ లాజర్ తదితరులు పాల్గొన్నారు.

# మాతృభాష మాధుర్యం వర్ణించలేనిది

**-తెలుగు భాషపై పట్టుకై సంస్కృతి పరిరక్షణకు పలు అంశాల్లో పోటీలు**
**-గిరి బిడ్డల్లో వికాసం**
**-ఐటీడీఏ పీవో స్పెషల్ విజన్**








**భద్రాచలం ఆర్సి, సూర్య(మేజర్ న్యూస్)-** మాతృభాష మాధుర్యం వర్ణించలేనిది. అందులో తెలుగు భాష తీయదనం తెలియనిది కాదు. భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్ ఐఏఎస్ తెలుగు భాష పరిరక్షణకు ఎంతగానో పాటుపడుతున్నారు. గిరిజన విద్యాలయాల్లో తెలుగు భాష గొప్పతనాన్ని మరింత ఇనుమడింప చేసేలా బాల బాలికలను ప్రోత్సహిస్తున్నారు. అందులో భాగంగా రకరకాల పోటీలు నిర్వహిస్తున్నారు

**-తెలుగు భాష దినోత్సవం సందర్భంగా....**

తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలుగులో కవితలు, శీర్షికలు, పద్యాలు, ఒక నిమిషం పాటు తెలుగులో మాట్లాడటం, ఏకపాత్రాభినయం, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో బాలబాలికలు ఉల్లాసంగా, ఉత్సాహంగా పాల్గొన్నారు. తెలుగుతనం ఉట్టిపడేలా సాగిన ఈ సాంస్కృతిక పోటీలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. చిన్నారుల ప్రదర్శనలు రక్తి కట్టించాయి. అద్వితీయమైన ప్రదర్శనలు ప్రేక్షకులను ఆలోచింపచేసేలా చేశాయి. ఈ సందర్భంగా వివిధ పోటీల్లో గెలుపొందిన బాలబాలికలకు బహుమతులను అందజేశారు.

-భాష పటుత్వం కోసం ...

ఐటీడీఏ చరిత్రలోనే తెలుగు భాషా పటుత్వం కోసం జరిగిన ప్రయత్నంగా ఐటీడీఏ పీవో రాహుల్ చర్యను అభివర్ణించవచ్చు. పెద్ద ఎత్తున నిర్వహించిన ఈ పోటీలకు విశేష స్పందన రాగా, తెలుగు భాష అభివృద్ధికి తన వంతు కృషిసల్పిన ఐటీడీఏ పీవో రాహుల్ ఐఏఎస్ ని పలువురు అభినందించారు.

-పిల్లల్లో సృజనాత్మక శక్తిని పెంపొందించాలి - ఐటీడీఏ పీవో రాహుల్

తెలుగు భాష పై పట్టు కోసం వివిధ రకాల పోటీలు నిర్వహించటం జరుగుతుందని తద్వారా పిల్లల్లో సృజనాత్మక శక్తి పెంపొందుతుందని, మాతృభాషపై మరింత విజ్ఞానం కలుగుతుందని భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్ తెలిపారు దేశభాషలందు తెలుగు లెస్స అన్న తెలుగు కవుల మాటలు అక్షర సత్యం అని వ్యాఖ్యానించారు. తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా తెలుగులో నిర్వహించిన వివిధ పోటీల నిర్వహణ సందర్భంగా జరిపిన సభలో పిఓ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు వివిధ అంశాల్లో పిల్లల ప్రదర్శనలు ద్వారా సాంప్రదాయాలు, కలలు ఎంత గొప్పవో కళ్ళకు కట్టినట్లు తేటతెల్లమైందన్నారు. భాషలో భావం ఉంటుందని, భాష పై పటుత్వం కోల్పోతున్న నేటి రోజుల్లో పిల్లలకు ఇటువంటి పోటీల నిర్వహణ ద్వారా తెలుగు భాషను కాపాడిన వాళ్ళం అవుతామని పిఓ పేర్కొన్నారు. ఇటువంటి పోటీలు నిర్వహిస్తే పిల్లల్లో మేధాశక్తి పెంపొందుతుందన్నారు తెలుగు భాష తియ్యనిది అని, దానిని స్పష్టంగా ఉచ్చరించినప్పుడు మన సంస్కృతి సాంప్రదాయాల గొప్పతనం బయటపడుతుందని వెల్లడించారు. వివిధ అంశాల్లో గెలుపొందిన బాలభారతులకు గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు మొదటి బహుమతి 1500, రెండవ బహుమతి1000, మూడవ బహుమతి 500, వ్యాసరచన క్విజ్ పోటీలలో గెలుపొందిన వారికి మొదటి బహుమతి 1000, రెండవ బహుమతి 500, ఒక్క నిమిషం ప్రసంగంలో గెలుపొందిన వారికి మొదటి బహుమతి 1000, రెండవ బహుమతి 750, మూడవ బహుమతి 250, కవితలు పద్యాలు ఉపన్యాసాలలో గెలుపొందిన వారికి మొదటి బహుమతి 1000, రెండవ బహుమతి 500, డ్రామా మరియు నాటికలలో మొదటి బహుమతి 3000, రెండవ బహుమతి 2000 నగదు పురస్కారం బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారినిలు మణెమ్మ, విజయలక్ష్మి, ఐటిడిఏ యూనిట్ అధికారులు, ఆర్సిఓ గురుకులం అరుణకుమారి, ఏ సీఎంవోలు రమేష్ ,రాములు, ఏటీడీవోలు అశోక్ కుమార్, చంద్రమోహన్, రాధమ్మ, గురుకుల పాఠశాల, ఆశ్రమ పాఠశాలల నుండి వచ్చిన ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వర్షానికి కోతకుగురైనరోడ్డు మరమ్మత్తులు చేయించండి



**టేకులపల్లి, సూర్య(మేజర్ న్యూస్)-** ఇటీవల కురిసిన వర్షానికి టేకులపల్లి నుండి దుబ్బ తండా, ముత్యాలంపాడు వెళ్లే మార్గమధ్యలో స్మశాన వాటిక సమీపంలో బీటీ రోడ్డునీటి ప్రవాహానికి కొట్టుకుపోయిన రోడ్డును మరమ్మత్తులు చేయాలని బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బోడ బాలు నాయక్ సంబంధిత అధికారులకు మంగళవారం విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. టేకులపల్లి, ముత్యాలంపాడు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఉన్నతాధికారులు, గ్రామపంచాయతీ అధికారులు ,తక్షణమే చర్యలు చేపట్టి రోడ్డు మరమ్మతులు చేపడితే, ఆ మార్గం నుండి రాకపోకలు జరుగుతాయని, మండల రైతులకు ,వాహనదారులు ఇబ్బంది లేకుండా ఉంటుందన్నారు. ఈ రహదారి గుండా టేకులపల్లి నుండి దుబ్బ తండా, ముత్యాలంపాడు, కొత్త తండా, తూర్పు గూడెం, పాత తండా ,రాంపురం తండా ,అర్జునవాడ, మాలపల్లి, కాకుండా తూర్పు గూడెం మీదుగా సుజాతనగర్ గ్రామాలకు ఈ రహదారి ఉపయోగపడుతుందన్నారు. వర్షానికి రోడ్డు కొట్టకుపోయి, పది రోజులు దాటిన సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం దారుణం అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని అధికారులు, స్పందించి వెంటనే కోతకు గురైన రోడ్డుకు మరమ్మతులు చేపట్టి ,వాహనదారులకు రైతులకు రాకపోకలు జరిగేటట్లు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# తెలంగాణ రాష్ట్రంలో గిరిజన ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న కార్మికుల జీతాలు పెంచండి.

**- మంత్రులు ఎమ్మెల్యేల జీతాలు తగ్గించుకోండి.**

**-గిరిజన హాస్టల్ లలో పనిచేస్తున్న కార్మికుల సమ్మెకు గిరిజన సంఘం సంపూర్ణ మద్దతు**

లక్ష్మీదేవిపల్లి,సూర్య(మేజర్ న్యూస్)-గిరిజన హాస్టల్స్, ఆశ్రమ పాఠశాలలు,పోస్టుమట్రిక్, డైలీ వేజ్, ఔట్సోర్సింగ్ కార్మికులు నిరవధిక సమ్మె చేస్తున్న ఈ సందర్భంలో గిరిజన సంఘం కొత్తగూడెం జిల్లా నాయకత్వం స్థానిక లక్ష్మీదేవి పల్లి మండలం రేగళ్ల పెద్దతండలోని ఆశ్రమ గిరిజన పాఠశాలను సందర్శించడం జరిగింది. ఈక్రమంలో వారికి సంపూర్ణ మద్దతు తెలపడం జరిగింది . ఈ సందర్భంగా గిరిజన సంఘం జిల్లా కన్వీనర్ వాంకుడోత్ అమర్ సింగ్ మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలలో, గిరిజన హాస్టల్లో పనిచేస్తున్న డైలీ వేజ్, కార్మికులు తమ శ్రమను వెచ్చించి గిరిజన బిడ్డల కోసం శ్రమిస్తున్నారన్నారు. వారి జీవన విధానంలో జరుగుతున్న ఖర్చులకు తగ్గట్టుగా వేతనాలు ఉండకపోవడం, వారి జీవన విధానాల్లో,వారి వేతనాలు సరిపోకపోవడం వల్లనే వాళ్ళు న్యాయమైన పోరాటం చేస్తున్నారని తెలిపారు. ఈ పోరాటానికి సభ్య సమాజం మద్దతు ఇవ్వాలని కోరారు.



# కేంద్ర ఎరువుల శాఖ మంత్రి అనుప్రియ పటేల్ తో భేటీ అయిన మంత్రి తుమ్మల



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ )-** తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, చేనేత, టెక్స్ టైల్స్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర రసాయనాల ఎరువుల శాఖ మంత్రి అనుప్రియ పటేల్ తో మంగళవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లారు. ఖరీఫ్ సీజన్ లో ప్రణాళిక ప్రకారం ఇప్పటివరకు రాష్ట్రా రైతాంగానికి కావలసిన రెండు లక్షల ఏరియా టన్నులను ఈ నెలలోనే భర్తీ చేయాలని రవి సీజన్ లో రైతానికానికి ఇబ్బందులు లేకుండా రైతులకు ముందుగానే ప్రతి నెల రెండు లక్షల టన్నుల యూరియాని సరఫరా చేయాలని ఆయన కేంద్ర మంత్రిని కోరారు. ఈ దిశలోనే జియో పొలిటికల్ కారణాల వలన యూరియా సరఫరా లో అలసత్వం వాటిల్లిందని త్వరలోనే తెలంగాణ రాష్ట్రానికి అవసరమైన యూరియాని సరఫరా చేస్తామని కేంద్ర మంత్రి అనుప్రియ పటేల్ మంత్రి తుమ్మలకు తెలిపారు.

# భద్రాచలం గిరిజన గురుకుల కళాశాలలో కొత్త సంస్కృతి

- విద్యార్థులకు పురుగుల అన్నం , వార్తలతో ప్రిన్సిపల్, వార్డెన్ సస్పెండ్...
- సస్పెండ్ అయిన నెల రోజులకే మళ్లీ అదే కాలేజీలో ఇద్దరికీ పోస్టింగులు...
- అనుకూలంగా విచారణ చేశారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న ఏపీవో డేవిడ్ రాజ్...
- అధ్యాపకునిగా బిఆర్ఎస్ పార్టీ నాయకుడా..
- పీడీ గా పని చేస్తున్న దళిత మహిళకు అవమానం.
- మగ సిబ్బందిని తీసి వేయాలనే ఆదేశాలను పట్టించుకోని ప్రిన్సిపల్.



**భద్రాచలం ఆర్‌సి, సూర్య (మేజర్ న్యూస్)–** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం లో ఆదివాసి సంఘాల జేఏసీ రాష్ట్ర నాయకులు తెల్లం నరేష్ పత్రికా ప్రకటన విడుదల చేశారు, ఈ సందర్భంగా తెల్లం నరేష్ మాట్లాడుతూ, భద్రాచలం చర్ల రోడ్ లో గల గిరిజన గురుకుల కళాశాలలో గత నెల రోజుల క్రితం విద్యార్థినీలు తినే ఆహారంలో వారం రోజుల నుంచి పురుగులు వస్తుండటంతో గతంలో మీడియాలో పనిచేసి, ప్రస్తుతం గురుకుల కళాశాలలో కాంట్రాక్ట్ అధ్యాపకునిగా పనిచేస్తూ, గత కొన్ని నెలల క్రితం బి ఆర్ ఎస్ పార్టీలో చేరి గురుకులంలో అధ్యాపకుడిగా విధులు నిర్వహిస్తున్న వ్యక్తి సమాచారం అందడంతో మీడియాలో వాస్తవాలు ప్రచురించడంతో వెంటనే స్పందించిన గిరిజన గురుకుల కళాశాల సెక్రెటరీ భద్రాచలం కళాశాల ప్రిన్సిపాల్ ను, హాస్టల్ వార్డెన్ సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన సంగతి అందరికీ తెలిసిన విషయమే, కానీ విచిత్రం ఏమిటంటే ఇంత పెద్ద సంఘటన జరిగి రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తే, కనీసం భద్రాచలం ఐటిడిఏ పిఓ ఎంక్వయిరీ కి రాకుండా, గిరిజన వ్యతిరేకి అయిన ఏపీఓ జనరల్ డేవిడ్ రాజును విచారణకు పంపడం, అతను విచారణ ఏం చేశాడు ఎందుకు చేశాడో తెలియని పరిస్థితులలో తప్పు చేసిన వాళ్లకు సంబంధించి తప్పుడు రిపోర్ట్ ఉన్నత అధికారులకు పంపడం, సస్పెండ్ అయిన వారిని నెలరోజులు తిరగకమునుపే నియమ నిబంధనలకు వ్యతిరేకంగా ఎక్కడైతే తప్పు చేశారని సస్పెండ్ చేశారో మరలా అక్కడే పోస్టింగ్ ఇవ్వడం అందరినీ ఆశ్చర్యాన్ని గురిచేసింది. అంతేకాకుండా ఈ జరిగిన సంఘటనకు ఎటువంటి సంబంధం లేకుండా, తన ఉద్యోగం తాను చేసుకుంటున్నటువంటి దళిత మహిళ అయినా ఒక ఫిసికల్ డైరెక్టర్ ను ఆధారాలు లేని ఆరోపణలతో డేవిడ్ రాజ్, ప్రిన్సిపల్, ఆర్‌సిఓ, ఆ రాజకీయ అధ్యాపకుడు అందరు కలిసి మూకుమ్మడిగా కుట్ర చేసి బదిలీ చేయించారని ఆరోపించారు, తప్పుచేసి సస్పెండ్ అయిన దగ్గరే మరలా పోస్టింగ్ ఇవ్వడంలో అంతర్యం ఏమిటని, పిల్లలకు పెట్టే భోజనం విషయంలో నాణ్యమైన భోజనం పెట్టాలని అన్నందుకు అసలు సంబంధమే లేకుండా ఉద్యోగ ధర్మం నిర్వర్తిస్తున్న ఒక దళిత మహిళను అన్యాయంగా బదిలీ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, వీటిపై పోరాటాలు తప్పవని ఈ సందర్భంగా తెలియజేశారు. అసలు భద్రాచలం ఐటీడీఏలో సంవత్సరాలు తరబడి ఏపీవోగా పాతుకుపోయిన గిరిజనేతరుడు డేవిడ్ రాజును వెంటనే బదిలీ చేయాలని, అతను చేసిన ఏకపక్ష ఎంక్వయిరీపై విచారణ చేయాలని తక్షణమే భద్రాచలం ఐటిడిఏ ఏపీవోగా గిరిజన చట్టాల ప్రకారం ఒక గిరిజన ఉద్యోగిని నియమించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి ఇట్టి విషయంపై చర్యలు తీసుకోకపోతే ఉద్యమాలు చేపడతామని, న్యాయస్థానాలను కూడా ఆశ్రయిస్తామని హెచ్చరించారు.

## భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

**–సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఎంబీ నర్సారెడ్డి..**



భద్రాచలంఆర్ సి, సూర్య( మేజర్ న్యూస్)– ఈనెల 23,24 న, భద్రాచలం పట్టణంలో జరిగే భవన నిర్మాణ కార్మికుల రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఎంబి నర్సారెడ్డి జిల్లా నాయకులు వెంకట రామారావు కార్మికులకు పిలుపునిచ్చారు. స్థానిక బండారు చంద్రరావు భవన్ నందు లంక శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన భద్రాద్రి మార్బులు వర్కర్స్ యూనియన్ మహాసభకు ముఖ్య అతిథులుగా హాజరైన ఎంబి నర్సారెడ్డి , వై వెంకట రామారావు లు మాట్లాడుతూ మొదటిసారిగా భవన నిర్మాణ సంఘం రాష్ట్ర మహాసభలు భద్రాచలంలో ఈనెల 23, 24 తేదీల్లో జరగనున్నాయని అన్నారు. ఆ మహాసభలలో మార్బుల్ రంగ కార్మికులు భాగస్వాములై విజయవంతం చేయాలని కోరారు. భవన నిర్మాణరంగం కార్మికులు సరైన పనులు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారందరికీ వెల్ఫేర్ బోర్డు ద్వారా గుర్తింపు కార్డులు ఇప్పించాలని వారందరికీ పని కల్పించాలని డిమాండ్ చేశారు.కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం కార్మిక హక్కులన్నీటిని తుంగలో తొక్కుతూ కార్మిక చట్టాలు అన్నిటిని రద్దుచేసి4 కార్మిక కోళ్లు తీసుకొచ్చి కార్మికులకు తీవ్రమైన అన్యాయం చేసిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్మికులందరూ సంగటితంగా రాబోయే కాలంలో వారి హక్కుల కోసం పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డుకి ఉన్నటువంటి నిధులను కేంద్ర ప్రభుత్వం ఇటు రాష్ట్ర ప్రభుత్వం రెండు, ఆ నిధులను పక్కదారి పట్టిస్తున్నదని దాని వలన అనేకమంది కార్మికులకు రావలసినటువంటి క్లేములు పెండింగ్లో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలను రూపొందించుకోవాలని పిలుపునిచ్చారు. భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న అనేక రకాల సమస్యలపై ఈ నెలలో జరగబోయే రాష్ట్రమహాసభ లలో తీర్మానాలు చేస్తారని అన్నారు. భవన నిర్మాణ కార్మికులందరూ అధిక సంఖ్యలో పాల్గొని ఆ మహాసభలను జయప్రదం చేయాలని భద్రాద్రి మార్బుల్ వర్కర్స్ యూనియన్ 6వ మహాసభలో వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో భద్రాద్రి పెయింటర్స్ యూనియన్ ప్రెసిడెంట్ ఎస్.కె జాకీ, భద్రాద్రి మార్బుల్ వర్కర్స్ యూనియన్ నాయకులు భాష, పాల్వాయి మధు, ఎల్ సురేష్, ప్రసాద్ ,చంటి, వెంకటేష్ ,కాజా, హుస్సే న్, రాయుడు , రామావతరు ,గిఫ్తార్ సింగ్, రాజు, పాల్గొన్నారు.

## నాసిరకం పామాయిల్ విత్తనాలు పై సమగ్ర దర్యాప్తు జరపాలి

**–పామాయిల్ రైతుల సమస్యలు పరిష్కారం కు తోడ్పాటు అందించాలి**
**–ఢిల్లీలో అఖిల భారత కిసాన్ సభ జాతీయ నాయకత్వం కు వినతి**



అశ్వరావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)– విదేశాల నుంచి పామాయిల్ నాసిరకం విత్తనాలు దిగుమతి చేసి తెలంగాణా రాష్ట్రంలో నర్సరీలో పెంచి సరఫరా చేసి రైతులకు నష్టం చేసిన సంస్థలపై సమగ్ర దర్యాప్తు జరపాలి అని, రైతులకు నష్టపరిహారం అందించే విధంగా పామాయిల్ రైతులకు తోడ్పాటు అందించాలి అని తెలంగాణ పామాయిల్ రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఢిల్లీ సూరజిత్ భవన్‌లో అఖిల భారత కిసాన్ సభ జాతీయ అధ్యక్షులు అశోక్ దవాలె, కార్యదర్శి విజుకృష్ణన్‌కి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా తెలంగాణ పామాయిల్ రైతు సంఘం అధ్యక్షులు తుంబూరు మహేశ్వర రెడ్డి కార్యదర్శి కొక్కరపాటి పుల్లయ్య పామాయిల్ రైతుల సమస్యలు వివరించారు,2019,20,21 వరుస సీజన్లో విదేశాల నుంచి దిగుమతి చేసుకున్న నాసిరకం విత్తనాలు నర్సరీలో పెంచి రైతులకు సరఫరా చేయడం వల్ల ఐదు, ఆరు సంవత్సరాల గా పామాయిల్ తోటలు పెంచి దిగుబడులు రాక పోవడంతో రైతులు ఎకరాకు సంవత్సరం కు రెండు లక్షల రూపాయలు నష్టపోవడం తోపాటు ఎకరాకు ఐదు లక్షల రూపాయలు ఖర్చు చేసి తీవ్రంగా నష్టపోతున్నారు అని విదేశీ నాసిరకం విత్తనాలు దిగుమతి చేసిన సంస్థలు పై విచారణ జరిపి రైతులకు నష్టపరిహారం అందించాలి అని అందుకు అఖిల భారత కిసాన్ సభ తోడ్పాటు అందించాలి అని కోరారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి టి సాగర్, ఖమ్మం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, మూడు శోభన్, పి జంగారెడ్డి, శ్రీనివాసులు,సోమయ్య, వెంకట్, చందు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బోడు పోలీస్ స్టేషను సందర్శించిన. ఇల్లందు డిఎస్పి ఎన్ చంద్రబాను



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)– మండలంలోని బోడు పోలీస్ స్టేషన్‌ను ఇల్లందు డిఎస్పి .ఎన్. చంద్రబాను మంగళవారం సందర్శించారు.ఈ సందర్భంగా స్టేషన్ రికార్డులు, సిబ్బంది పనితీరును పరిశీలించి, వివిధ విభాగాలలో జరుగుతున్న కార్యకలాపాలపై సమీక్ష నిర్వహించారు. డీఎస్పీ మాట్లాడుతూ పోలీసు సిబ్బంది ఎల్లప్పుడూ ప్రజల సమస్యలను శీఘ్రంగా పరిష్కరించాలని, స్టేషన్ పరిధిలో శాంతి భద్రతలను కాపాడే క్రమంలో ,మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, ఫిర్యాదుదారులకు తక్షణ న్యాయం అందించాలన్నారు.నేరాలను అరికట్టేందుకు సీసీ కెమెరాలు, మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు. మహిళలు, వృద్ధులు, పిల్లల భద్రత పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించడంతో పాటు నేర నియంత్రణ, చట్ట సువ్యవస్థ పరిరక్షణలో ప్రతి ఒక్కరు కట్టుదిట్టంగా పనిచేయాలని సూచించారు. స్టేషన్ ప్రాంగణం శుభ్రత, క్రమశిక్షణ, రికార్డుల నిర్వహణలో ఎప్పటికప్పుడు శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రజలకు న్యాయం అందించే దిశగా ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది కృషి చేయాలని కోరారు. ఈ సందర్శనలో టేకులపల్లి సిఐ. బత్తుల. సత్యనారాయణ, బోడు ఎస్ఐ. పి .శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలల డైలీ వేజెస్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

**–టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ నాయక్**

టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–రాష్ట్రంలోని గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని అన్ని ఆశ్రమ పాఠశాలల్లో గత 30 సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలతో పనిచేస్తూ గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు సేవలు అందిస్తున్న డైలీ వెజ్ వర్కర్ల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించి గత 5 రోజులుగా చేస్తున్న సమ్మెను విరమింప చేయాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్)జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ నాయక్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ సందర్భంగా ఆశ్రమ ఉన్నత పాఠశాల గంగారంలోని సమ్మె శిబిరాన్ని సందర్శించి సంఘీభావాన్ని,మద్దతును తెలిపి,సమ్మె శిబిరాన్ని ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్రంలోని అన్ని ఆశ్రమ పాఠశాలలలో గత 30 సంవత్సరాలుగా అరకొర జీతాలతో పని చేస్తూ గిరిజన విద్యార్థిని విద్యార్థులకు సకాలంలో అన్ని సేవలు అందిస్తూ,పాఠశాలలు సజావుగా నడవడానికి నిరంతరం సేవలు అందిస్తున్న డైలీ వెజ్ వర్కర్లను ఔట్సోర్సింగ్ వర్కర్లుగా మారుస్తూ వారి వేతనాన్ని తగ్గించడం సరైనది కాదని, వెంటనే ఔట్సోర్సింగ్ వర్కర్లుగా మారుస్తూ జారీ చేసిన ఉత్తర్వులను వెనక్కి తీసుకొని గతంలో మాదిరిగా వారికి ఇస్తున్న వేతనాలను చెల్లించాలని కోరారు. ప్రభుత్వానికి అందిస్తున్న సేవలకు గాను జీతాలను పెంచడం చూశాము, కానీ ఉన్న జీతాలను తగ్గించడం అనేది ఇప్పుడే చూస్తున్నామని, ఇది వారిని నిరుత్సాహపరచడమేనని, గతంలో ఎన్నడూ ఈ విధంగా చూడలేదని,రెగ్యులరైజ్ చేయమని డిమాండ్ చేస్తే ఈ విధంగా అవుట్సోర్సింగ్ ఉద్యోగులుగా మారుస్తూ జీతాలను తగ్గించడం సరైనది కాదని అన్నారు. వారికి ఇచ్చే జీతాలు కూడా సుమారు ఆరు నెలలుగా పెండింగ్లో ఉంటున్నాయని, తద్వారా వారికి వారి కుటుంబ పోషణ భారంగా మారుతున్నదని, ఆర్థికంగా వారు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఆశ్రమ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న వర్కర్లందరిని డైలీ వెజ్ వర్కర్లుగా గుర్తించి పాత వేతనాలను చెల్లించాలని, వారి సర్వీసును రెగ్యులరై చేసి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఏదో ఒక రోజు వారి సర్వీసులు రెగ్యులరైజ్ అవుతాయనే ఆశతో ఇన్ని సంవత్సరాలుగా పనిచేస్తూ ఉంటే ఇప్పుడు వయసు మీద పడిన సమయంలో వారి సర్వీసును గుర్తించకుండా డైలీ వెజ్ వర్కర్లను ఔట్సోర్సింగ్ వర్కర్లుగా మార్చడం న్యాయబద్ధమైనది కాదన్నారు.వర్కర్లు సమ్మెలో ఉండడంతో పాఠశాలల నిర్వహణలో ప్రధానోపాధ్యాయులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పాఠశాలల పరిశుభ్రత, సకాలంలో భోజనాలు అందించడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.కావున వెంటనే వర్కర్ల న్యాయమైన డిమాండ్లన్నింటినీ పరిష్కరించి వారి సమ్మెను విరివింపజేయాలని ప్రభుత్వాన్ని కోరారు.



# డైలీవేజ్ వర్కర్స్ కు పాత పద్ధతిలోనే వేతనాలు చెల్లించాలి

**-జి.ఒ 64 అమలు నిలిపివేయాలి**




**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**-గిరిజన ఆశ్రమ పాఠశాల హాస్టల్స్ లో పనిచేస్తున్న డైలీవేజ్ వర్కర్స్ కు పాత పద్ధతిలోనే వేతనాలు చెల్లించి జి.ఒ 64 అమలు నిలిపివేయాలనీ పి వై ఎల్ (ప్రగతిశీల యువజన సంఘం) రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్, తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎట్టి ప్రశాంత్ డిమాండ్ చేసారు. మంగళవారం టేకులపల్లి మండల పరిధిలోనీ కోయగూడెం ఆశ్రమ పాఠశాల వర్కర్లు చేస్తున్న రిలే దీక్ష 5వ రోజుకు చేరుకున్న సందర్భంగా సంపూర్ణ మద్దతు తెలిపి మాట్లాడారు. వర్కర్లకు ప్రస్తుతం చెల్లిస్తున్న విదంగానే జిల్లా కలెక్టర్ కనీస వేతనాల సర్క్యులర్ (గెజిట్) ప్రకారం యధావిధిగా వేతనాలు చెల్లించాలి, గతంలో టి ఆర్ యస్ ప్రభుత్వ కాలంలో 2021 జూన్ 15 న ఆర్ధిక శాఖ విడుదల చేసిన జి.ఒ 64 ను అమలు చేయాలని మౌఖిక ఆదేశాలు జారీ చేసారని, దీని ఫలితంగా వర్కర్ల వేతనాలు బాగా తగ్గుతున్నాయని, జి.ఓ.64 నిలిపివేయాలని కోరారు. అదేవిధంగా 212 జి.ఒ ను సవరించి 2014 నాటికి 5 సంవత్సరాల సర్వీస్ వున్న వారందరిని పర్మి నెంట్ చేస్తూ, మిగిలిన వర్కర్లకి టైంస్కేల్ ఇవ్వాలి జీఓ నెం.64తో భారీగా వేతనాలు తగ్గిపోయి కార్మికుల జీవితాలు బారంగా మారాయని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచవలసిన ప్రభుత్వం అందుకు విరుద్ధంగా 2021లో బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన జీఓ నెం.64ను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయటం వలన కార్మికుల వేతనాలు నెలకు రూ 4 వేల నుండి 16 వేలవరకు తగ్గుతున్నాయనీ ఈ పద్ధతి సరి కాదన్నారు. ఔట్సోర్సింగ్ విదానం రద్దు, పెండింగ్ వేతనాలు చెల్లించుటకు ట్రేజరీలకు తగు ఆదేశాలు ఇవ్వాలనీ గత సమ్మె కాలపు వేతనాలు చెల్లించాలి, కొత్త మెనూ వల్ల పెరిగిన పనిభారానికి అనుకుణంగా కార్మికుల సంఖ్యను పెంచాలనీ,పూర్తికాలం పనిచేస్తున్న కార్మికులకు పూర్తి వేతనాలు చెల్లించాలనీ,మరణించిన కార్మికుల కుటుంబసభ్యులను డైలీవేజ్ వర్కర్లుగా నియమించాలనీ,విద్యార్థులతో పాటు కార్మికులకు కూడా 2 జతల యూనిఫాం, ఐడి కార్డులు, 12 నెలలకు వేతనాలు (దసరా సెలవులు, సంక్రాంతి, వేసవి సెలవులకు కూడా) చెల్లించాలనీ, రూ 10 లక్షల ప్రమాద భీమా కల్పించాలనీ, రిటైర్మెంట్ బెన్ఫిట్ రూ 5 లక్షలు ఇవ్వాలని, మట్టి ఖర్చులకు రూ 50 వేల వేతనంతో కూడిన వారాంతపు సెలవులు అమలు చేయాలని కొరారు. ప్రభుత్వం వెంటనే వీరితో చర్చలు జరపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం జిల్లా నాయకులు తోటకూరి సతీష్, భూక్య లక్ష్మణ్, మెంతెన కొండలరావు, కార్మికులు నాగులు, వెంకట్రాం, ఎర్రమ్మ, ధన లక్ష్మి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి క్రీడ పోటీల్లో టేకులపల్లి విద్యార్థుల ప్రతిభ



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- మహబూబాబాద్ జిల్లా కొత్తగూడలో జరిగిన రాష్ట్రస్థాయి 5వ ఈఎంఆర్ఎస్ క్రీడా పోటీల్లో టేకులపల్లి ఈఎంఆర్ఎస్ విద్యార్థులు సత్తా చాటినట్లు ప్రిన్సిపాల్ నిశాంత్ కృష్ణ మంగళవారం తెలిపారు. వాలీబాల్, ఖోఖో పోటీల్లో ప్రథమ బహుమతిని పొందటంతో పాటు, ఓవరాల్ ఛాంపియన్ షిప్ సాధించారన్నారు. గెలుపొందిన విద్యార్థులు ఒడిశా రాష్ట్రంలో జరిగే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటారని ఆయన తెలిపారు. విజేతలను పీఈటీ మహేశ్, ప్రిన్సిపాల్ నిశాంత్ కృష్ణ, ఉపాధ్యాయులు అభినందించారు.

# రాకపోకలు బంద్

**-గత పది రోజుల కింద వర్షానికి కోతకుగురైనరోడ్డు.**

**-మరమ్మతులు చేయాలి**

**-బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బోడ బాలు నాయక్ డిమాండ్**



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- మండల కేంద్రం నుండి దుబ్బ తండకు వెళ్లే మార్గమధ్యలో గల స్మశాన వాటిసమీపంలో బీటీ రోడ్డు గత పది రోజుల కిందట మధ్యాహ్నం కురిసిన భారీ వర్షానికి రోడ్డు కింద, బుంగ పడి నీటి ప్రవాహానికి రోడ్డు కొట్టుకుపోయింది.దీంతో టేకులపల్లి, దుబ్బ తండా, ముత్యాలంపాడు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో వ్యవసాయ కూలీలు, అరకలు తమ చేని పనులకు వెళ్లాలన్న ఆ రోడ్డు గుండా వెళ్లాల్సిందే..కానీ రోడ్డు పద్ద వర్షానికి కోతకు గురి కావడంతో ఇంతవరకు పంచాయతీ కార్యదర్శి, పాలకులు సంబంధించిన అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదని బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి బోడ బాలు నాయక్, స్థానిక గ్రామస్తులు తెలిపారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, గ్రామపంచాయతీ అధికారులు , తక్షణమే మరమ్మతులు చేపడితే, ఆ మార్గం నుండి రాకపోకలు జరుగుతాయని అయినా తెలిపారు. ఈ రహదారి గుండా టేకులపల్లి నుండి దుబ్బ తండా, ముత్యాలంపాడు, కొత్త తండా, తూర్పు గూడెం, పాత తండా, రాంపురంతండా ,అర్జునవాడ, మాలపల్లి, కాకుండా తూర్పు గూడెం మీదుగా సుజాతనగర్ గ్రామాలకు ఈ రహదారి ముఖ్యమైనదన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని అధికారులు, స్పందించి వెంటనే కోతకు గురైన రోడ్డుకు మరమ్మతులు చేపట్టి ,వాహనదారులకు రైతులకు రాకపోకలు జరిగేటట్లు చూడాలని ఉన్నత అధికారులకు, పాలకులకు, పంచాయతీ కార్యదర్శి, బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బోడాబాలునాయక్ డిమాండ్ చేశారు.

# రెల్లి సంఘం కమ్యూనిటీ హాల్ కు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కూనంనేని





కొత్తగూడెం అర్బన్ ,సూర్య (మేజర్ న్యూస్)- కొత్తగూడెం పట్టణం 22 వార్డులోని నయీం ఖురేషి కార్యాలయం సందులో రెల్లి సంఘం కమ్యూనిటీ హాల్ కు మంగళవారం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు శంకుస్థాపన చేశారు.సుమారు రూ 5 లక్షల స్వంత నిధులతో ఈ కామ్యూనిటీ హల్ నిర్మించనున్నారు. ఎన్నికల హామీలో భాగంగా బస్తి లో కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు.బస్తిలోఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలో ఈ హల్ నిర్మిస్తున్నామని, తోలుతా దీన్ని రూ 3లక్షలతో నిర్మించాలనుకున్నామని, అవి సరిపోక పోవడంతో రూ 5 లక్ష లతో నిర్మిస్తున్నట్లు రాష్ట్ర మైనారిటీ నాయకులు నయీమ్ ఖురేషి తెలిపారు.సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలు అందరు తమకు ఎంతో మద్దతుగా నిలిచారన్నారు. త్వరలోనే కమ్యూనిటీ హాల్ నిర్మాణం పూర్తీ అవుతుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పల్లపోతు సాయిబాబా, ధర్మరాజు, గణేష్ ,సాంబశివ,బండి, ప్రసాద్, దుర్గారావు, జయశ్రీ, హరిబాబు,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతోపాటు కళలలో కూడా రాణించాలి..

**-జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఐఏఎస్.**



కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)- విద్యార్థులు చదువుతోపాటు కళలలో కూడా రాణించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వీ పటేల్ అన్నారు.కొత్తగూడెంలోని జిల్లా విద్యా శిక్షణ కేంద్రంలో రెండు రోజులపాటు జరగనున్న జిల్లా స్థాయి కళా ఉత్సవం పోటీలను ప్రారంభించిన ఆయన విద్యార్థులతో మాట్లాడారు. చిన్నప్పుడు తనకు కూడా కళల పట్ల ఆసక్తి ఉండేదని, చిన్నతనంలో సంగీత ఉపాధ్యాయురాలు అంటే తనకు ఎంతో ఇష్టమని, కానీ వాటిపై పూర్తిస్థాయిలో దృష్టి సారించలేక పోయానని, కానీ నేటి విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుంటేనే భవిష్యత్తు ఆకర్షణీయంగా ఉంటుందని సూచించారు. పిల్లలందరూ తమకు నచ్చిన రంగాన్ని ఎంచుకోవడానికి దారి చూపించే ఒక మార్గమే ఇటువంటి పోటీలను పిల్లలకు ఉద్బోధించారు. జిల్లా విద్యాశాఖ అధికారి బి. నాగలక్ష్మి మాట్లాడుతూ పిల్లలందరూ ఉత్సాహంగా పాల్గొని తీపి జ్ఞాపకాలను తమతో తీసుకువెళ్లాలని సూచించారు. ఈ పోటీలలో సుమారు రెండు వందల మంది పిల్లలు 12 రకాలైన కళారూపాలను రెండు రోజులపాటు ప్రదర్శించనున్నారని, అందులో భాగంగా మొదటి రోజు శాస్త్రీయ నృత్యం, జానపద నృత్యం, థియేటర్ ఆర్ట్, విజువల్ ఆర్ట్స్ 2డి , 3డి అంశాలలో పోటీలు నిర్వహించనున్నామని, రెండవ రోజు గాత్ర సంగీతం, వాద్య సంగీతం, కథలు చెప్పటం అంశాలలో పోటీలను నిర్వహించనున్నామని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ. నాగరాజు శేఖర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్లు సతీష్ కుమార్, సైదులు, వివిధ పాఠశాల నుండి వచ్చేసిన విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# కాంపెల్లి కనకేష్ పటేల్ ఆధ్వర్యంలో రెండవ రోజు
# రైతులకు భోజన సదుపాయం ఏర్పాటు





**పాల్వంచ,సూర్య (మేజర్‌న్యూస్)**–యూరియా బస్తాల కోసం పాల్వంచ కో–ఆపరేటివ్ సొసైటీ కార్యాలయం వద్ద ఉదయం నుండి క్యూ లైన్లో వేచి ఉంటున్న 250 మంది రైతులకు బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, పాల్వంచ కో–ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్ రెండవ రోజు భోజన సదుపాయం ఏర్పాటు చేశారు. భోజనాలు చేయడానికి వచ్చినటువంటి రైతులకు పాల్వంచ పట్టణంలోని ఒడ్డుగూడెం ప్రాంతంలో గల దివ్యశ్రీ ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్ యజమాని తోట సతీష్ నిన్నటి నుండి ఉచితంగా మినరల్ వాటర్ ను సప్లై చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాల్వంచ మండలంలోని దూర ప్రాంతాల రైతులు యూరియా కోసం ఉదయాన్నే వచ్చి క్యూ లైన్ లో సాయంత్రం వరకు వేచి ఉంటున్నారని అందుకే వారికి నిన్నటి నుండి మధ్యాహ్నం భోజన సదుపాయం ఏర్పాటు చేశానని, మనకి అన్నం పెట్టే రైతుల కడుపు నింపడం చాలా సంతృప్తిగా ఉన్నదని, రాబోయే రోజులలో పాల్వంచ సొసైటీ ఆఫీస్ వద్ద యూరియా అందించే ప్రతిరోజు ఇలాగే భోజన సదుపాయం ఏర్పాటు చేస్తానని ఈ కార్యక్రమం నిరంతరం కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని చూసిన తెలంగాణ రాష్ట్రంలోని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, సమాజంలోని సహృదయం గల దాతలు యూరియా బస్తాల కోసం వేచి ఉంటున్న రైతులకు ఏదో ఒక విధంగా సహాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. రైతుల భోజనం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినటువంటి పాల్వంచ పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంతపురి రాజు గౌడ్ మాట్లాడుతూ గత 45 రోజులుగా యూరియా కోసం రైతులు సొసైటీ కార్యాలయాల వద్ద పడిగాపులు కాస్తున్నారని, రైతులకు సరిపడా యూరియా అందించడం ఈ ప్రభుత్వానికి సాధ్యపడటం లేదని, ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు అష్ట కష్టాలు పడుతున్నారని, రైతుల పడుతున్న బాధను చూసి బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, పాల్వంచ కో–ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్ వారికి తన వంతుగా చేతనైన సహాయం చేయాలనె ఉద్దేశంతో తన సొంత డబ్బులతో రైతులకు మధ్యాహ్నం భోజనాలు ఏర్పాటు చేయడం సంతోషకరమని వారికి రైతుల తరపున, బిఆర్ఎస్ పార్టీ తరపున హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంతపురి రాజు గౌడ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు సంగ్లోత్ రంజిత్, మారుముల్ల కిరణ్, కొత్తచెరువు హర్షవర్ధన్, పూజాల ప్రసాద్, ఆలకుంట శోభన్, గంగాధరి పుల్లయ్య, వల్లపిన్ని వెంకటేశ్వర్లు, పోసారపు అరుణ్, కుమ్మరికుంట్ల వినోద్, గజ్జెల రితిక్, కొండే మనోజ్, కూరెల్లి మురళి మోహన్, ఆలి, సిహెచ్ ప్రవీణ్ , కొమ్మాలపాటి నిఖిల్, గడ్డం శ్రీకాంత్, తోట సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# విలీనోత్సవమే వీరులకు ఘనమైన నివాళి




ఇల్లందు ఆర్‌సి, సూర్య (మేజర్ న్యూస్)–సెప్టెంబర్ 17ను అధికారికంగా తెలంగాణ విలీనదినోత్సవంగా జరపాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే సారయ్య అన్నారు. మంగళవారం ఇల్లందు మండలంలోని 21 ఏరియాలోని విట్టల్ రావు విగ్రహం వద్ద సిపిఐ జెండాను కే సారయ్య ఎగరవేసి, ఆయన మాట్లాడుతూ తెలంగాణవిలీన దినం కాకుండా ఇంకా ఏ పేరు పెట్టిన మహత్తర తెలంగాణ సాయుధ పోరాటాన్ని విస్మరించటమే అవుతుందని,రాచరికం రద్దుకై జరిగిన ప్రజా పోరాటానికి మతం, కులం రంగు పువ్వో వద్దన్నారు. నిజాం ప్రభుత్వ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా, ఫ్యూడల్ ప్రభువుల అణచివేత దోపిడీలకు వ్యతిరేకంగా జరిపిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం, మాతృ భాష కోసం, భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి, విముక్తి కోసం మట్టి మనుషులు చేసిన తిరుగు బాటు ధిక్కార స్వరం. "బాంచన్ దొర కాల్మొక్త" అన్న వెట్టి మనిషి "దొర ఏందిరో నీ దొరతనం ఏందిరో" అంటూ బందూకులు పట్టిన కమ్యూనిస్టు పోరాటమన్నారు . హైదరాబాద్ సంస్థాన రాజు జమీందార్లు, జాగీర్దార్లు, భూస్వాములు దాదాపు 90 శాతందొరలు నిజాం నవాబుకు గులాములుగా దౌర్జన్యాలతో అనేక మందిని ఊచకోత కోయడం, మహిళలను వివస్త్రలుగా చేసి ఊరేగింపులు చేయడం, బతుకమ్మలు ఆడించడం , మానభంగాలు చేయడం లాంటి క్రూరమైన నేరాలను చేసిన జమీందార్లు, జాగీర్దార్లు, దేశ్‌ముఖ్‌లు హిందువులు ముస్లిములు ఉన్నారు. అన్నదమ్ముల్లా కలిసి అన్ని మతాల వారు జరిపిన వీరోచిత తెలంగాణ సాయుధ పోరాటానికి మతం రంగు పులిమే ఎవరైన దేశ భక్తులు ఎలా అవుతారు? ముస్లిం రాజు అయిన నిజాం నవాబు అయిన రాజ్యాన్ని పటేల్ సైన్యం ఓడిరచి విమోచన చేసినట్లుగా వాదనను చేస్తూ ఈ పోరాటాన్ని ముస్లీం రాజుకు, హిందూ ప్రజలకు జరిగిన పోరాటంగా చిత్రీకరించడానికి బిజెపి కుట్రలు చేస్తుంది. 4500 మంది కమ్యూనిస్టుల ప్రాణ త్యాగాలతో విలీనం చేసిన తెలంగాణను ఎవరిని చెప్పినా చరిత్ర ఎవరు జరపలేరు కనుకనే ప్రభుత్వం అధికారికంగా విలీన దినోత్సవాన్ని జరపాలని అదే తెలంగాణ సాయుధ పోరాట వీరులకి ఇచ్చే నిజమైన నివాళి అని సిపిఐ భావిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, బంధం నాగయ్య, ఇల్లందు పట్టణ మండల కార్యదర్శి బాస శ్రీనివాస్, బొబ్బిశెట్టి సత్యనారాయణ, ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ నజీర్ అహ్మద్ , ఉపాధ్యక్షులు దాసరి రాజారాం, ఉడుత అయిలయ్య, గిరిజన సమాఖ్య రాష్ట్ర నాయకులు గుగులోతు కృష్ణ, వడ్ల శ్రీనివాస్, బొల్లి కొమరయ్య, తాండ్ర లక్ష్మీనారాయణ, ఆలయం రాఘవేంద్రరావు, బాసపాక రవి, ఉబనేశ్వర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణులకు వడ్డీ లేని రుణాలను మంజూరు చేయాలి

–మండల అధ్యక్షుడు ముత్తిలింగం



ఆళ్లపల్లి,సూర్య (మేజర్‌న్యూస్)– నాయి బ్రాహ్మణుల సమస్యలు పరిష్కరించాలని ఆ సంఘం మండల అధ్యక్షులు తులం ముత్తిలింగం అన్నారు. ఈ మేరకు మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రస్తుతం నాయి బ్రాహ్మణులకు ఎలాంటి ప్రోత్సాహాలు,సంక్షేమ పథకాలు అందడం లేదని, దీనివల్ల వారు త్రీవ ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తమకు వడ్డీ లేని రుణాలను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, కేశవులు, కోటేశ్వరావు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఐదవ రోజుకు చేరినట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్ డైలివేజ్, ఔట్ సోర్సింగ్ వర్కర్ ల సమ్మె



ఇల్లందు ఆర్‌సి, సూర్య (మేజర్ న్యూస్)–తమ న్యాయమైన హక్కుల కోసం అవుట్సోర్సింగ్ వర్కర్స్ చేస్తున్న సమ్మె 5వ రోజుకు చేరుకుంది. అయినా కూడా స్పందించని రాష్ట్ర ప్రభుత్వం హెూటల్ నిరసన వ్యక్తం చేస్తూ సమ్మె ను మరింత ఉధృతం చేస్తామని జేఏసీ, సీఐటీయూ అల్టిమేటం ఇచ్చింది. ఇల్లందులోని అన్ని గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్, పోస్ట్ మెట్రిక్ హాస్టల్స్ నిరవదిక సమ్మెలో ఉన్నాయి. సమ్మె శిబిరాన్ని ఉద్దేశించి సీఐటీయూ నాయకులు అబ్దుల్ నబీ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం హాస్టల్ డైలీ వేజ్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ తో వెట్టి చాకిరీ చేయిస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమం లో ఈసం కవిత, అంజమ్మ, భద్రమ్మ, దీప, సుధ, జయ, శైలజ, సుబ్రమణ్యం, రమణ తదితరులు పాల్గొన్నారు.

## దుద్దుకూరి గోపయ్య కుటుంబాన్ని పరామర్శించిన కోనేరు చిన్ని

జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) – మండలంలోని వెంగన్నపాలెం గ్రామానికి చెందిన దుద్దుకూరి గోపయ్య కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కోనేరు సత్యనారాయణ (చిన్ని) పరామర్శించారు. గోపయ్య చిత్రపటానికి నివాళులర్పించిన అనంతరం కోనేరు చిన్ని ఆంధ్రజ్యోతి సీనియర్ పాత్రికేయులు దుద్దుకూరి రామారావు ను పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులతొ మాట్లాడి గోపయ్య మరణం పట్ల సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా కార్యదర్శి చిలుకూరి రమేష్, కిసాన్ మోర్చా భద్రాద్రి జిల్లా ఉపాధ్యక్షులు మాదినేని సతీష్ తదితరులు పాల్గొన్నారు.



సూర్య

బుధవారం 17 సెప్టెంబర్ 2025

# హక్కుల సాధన కోసం కలిసి నడుద్దాం..



**–కోటపాడు, వేణుగోపాల్ నగర్, పుట్టకోట, రోటరీనగర్, పలు గ్రామాల నూతన కమిటీ నియామకం పట్ల హర్షాతిరేకాలు..**

**–ఆర్ పి వి సంస్థ జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలికు ఘన సత్కారం.**

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**

మన హక్కుల సాధన కోసం మనమంతా ఏకమై శాంతియుత కార్యక్రమాలతో ప్రభుత్వంతో చర్చల ద్వారా మన హక్కులను సాధించుకుందామని రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆల్ ఇండియా ముస్లిం మైనార్టీ సంస్థ ఫౌండర్ జాతియ అధ్యక్షులు సయ్యద్ సాధిక్ అలీ అన్నారు.. ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో కొన్ని ప్రాంతాలు, రఘునాథపాలెం మండలంలో కొన్ని ప్రాంతాలలో రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆల్ ఇండియా ముస్లిం మైనారిటీ సంస్థ నూతన కమిటీల నియామకం అట్టహాసంగా జరిగింది. ఇప్పటికే ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు మహబూబాబాద్, సూర్యాపేట, నల్గొండ జిల్లాలలో కమిటీల నిర్వహణ నిర్మాణాత్మకంగా రూపుదిద్దుకుంటున్నాయి. ముస్లిం హక్కుల ముస్లిం మైనార్టీల హక్కుల సాధన కోసం వారి అభ్యున్నతి కోసం గల్లి నుంచి ఢిల్లీ వరకు శాంతియుత మార్గంలో తమ గళాన్ని వినిపించేందుకు సంస్థ జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ శ్రీకారం చుట్టారు..డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారా ముస్లిం మైనార్టీలకు అందాల్సిన హక్కులను శాంతి మార్గంలో గాందేయవాదంతో సాధించుకొని తీరుతామని రాజ్యాంగ పరిరక్షణ వేదిక సంస్థ ఫౌండర్, జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ స్పష్టం చేశారు.. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... శాంతి మార్గ%శీ%లో ముందుకు సాగుతూ... హమ్ సబ్ ఏక్ హై అనే నినాదంతో ముందుకు సాగుదాం అనిఆయన పిలుపునిచ్చారు. అన్నారు.. ముస్లిం మైనార్టీలు అంటే కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలకు స్వస్తి పలికెందుకే ఆర్పివి సంస్థ ముందడుగు వేసిందని అన్నారు. అనాదిగా వస్తున్న ఓటు బ్యాంకు రాజకీయాలకు చెక్ పెడతామని ఆయన అన్నారు.. సమస్యల పరిష్కారాన్ని గాంధేయ, శాంతి మార్గాల ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించుకుందామని ఆయన సూచించారు.. మెట్రోపాలిటన్ నగరాలకు దీటుగా ప్రతి మండలంలో ఉర్దూ ఘర్ షాది ఖానా, ప్రతి గ్రామంలో 5 ఎకరాల విస్తీర్ణంలో ఖబరస్తాన్ కు స్థల కేటాయింపు, ప్రతి మండలానికి ఒక జనాజా వాహనాన్ని అందుబాటులో ఉంచే విధంగా తమ కార్యచరణ ఉండబోతుందని తెలిపారు. తెలుగు రాష్ట్రాలే కాకుండా ఇతర రాష్ట్రాల్లో కూడా తమ సంస్థ కార్యక్రమాలు, నూతన కమిటీల నియామకాలు జరగ బోతున్నాయని పేర్కొన్నారు. దేశ రాజధాని ఢిల్లీలో త్వరలో శాంతి కార్యక్రమాలు చేపట్ట బోతున్నామని, జిల్లా నుంచి అధిక సంఖ్యలో గ్రామ, మండల కమిటీ అధ్యక్ష కార్యదర్శులు ఈకార్యక్రమాల్లో పాల్గొని తమ హక్కుల సాధన కోసం గళాన్ని విప్పే ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.. అల్లాహ్ ఆశీస్సులతో.. పెద్దల దువాతో ప్రతి కార్యక్రమం శాంతిమార్గంలో నిర్వహించ బోతున్నామన్నారు..తొలుత అన్ని గ్రామ, మండల కమిటీల సభ్యులు, ఇంచార్జిలు, బాధ్యులకు శాలువాలతో ఘనంగా సత్కరించగా.. కమిటీ నేతలు జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీకు శాలువాతో ఘనంగా సత్కరించారు. రాజ్యాంగ పరీక్ష వేదిక నిజాంపేట అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు డాక్టర్ ఖైజర్, అహ్మద్ పాషా (మున్నా) , మోమినాన్ ప్రాంత అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నూరుల్ హక్ (అడ్వకేట్), పాషా, పాలేరు నియోజకవర్గం ఇన్చార్జి డాక్టర్ నజీరుద్దీన్, నేలకొండపల్లి మండల అధ్యక్షులు సుభాని, కూసుమంచి మండల అధ్యక్షులు కలిమ్, మౌలానా మహమ్మద్ తల్హా రాషిద్ మసూది, తిరుమలాయపాలెం మండల అధ్యక్షులు సయ్యద్ సైదా, డోర్నకల్ మండల ఇంచార్జ్ జహంగీర్, ఖమ్మం టూ టౌన్ ప్రాంత బాధ్యులు అల్లాహ్ బఖష్ , రఘునాధపాలెం మండల ప్రధాన కార్యదర్శి ఆరీఫ్, తదితరులు పాల్గొన్నారు..

**ఖమ్మం రోటరీ నగర్ ప్రాంత నూతన కమిటీ నియామకం.**

రోటరీ నగర్ ప్రాంత నూతన అధ్యక్ష కార్యదర్శులుగా ఎస్కే జావీద్, ఎండి అఫ్జల్ ఖాన్, గౌరవ సలహాదారులుగా ఎండి మీర్ బఖర్ షరీఫ్, ఎండి యూసుఫ్, కార్పొరేటర్ ఎస్కే నాగుల్ మీరా, ఎస్.కె జమాల్, ఉపాధ్యక్షులుగా ఎస్కే మహమ్మద్ అలీ, సహాయ కార్యదర్శిగా అమీన్ పాష, కార్యవర్గ సభ్యులుగా రహీం, షఫీ, అబ్దుల్లా, అన్వర్, యాకూబ్ మియా, యాసీన్, లాలు, జావిద్ లు నియమితులయ్యారు.హనుమాన్ నగర్ వికలాంగుల కాలనీ నూతన కమిటీ నియామకం..అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగాషేక్ తాజుద్దీన్, షేక్ సైదులు, గౌరవ సలహాలుగా గౌరవ సలహాదారులుగా మహమ్మద్ తాజుద్దీన్ , గఫూర్, రషీద్ మియా, ఉపాధ్యక్షులుగా సైదా హుస్సేన్, సహాయ కార్యదర్శిగా ఎస్ కే ఖాసీం, కోశాధికారిగా హమేరా జానీ పాషా, కార్యవర్గ సభ్యులుగా మహమ్మద్ తాజుద్దీన్, రషీద్ మియా, మస్తాన్, రఫీ, జావేద్, షేక్ బబ్లు, దస్తగిరి, పుల్లు సాహెబ్, నాసర్, మొగలా షాహిద్ ,బుడేమియాలు నియమితులయ్యారు..

**పుట్టకోట నూతన కమిటీ నియామకం.**

పుట్టకోట ప్రాంత నూతన కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా దస్తగీర్, షేక్ ఖాదర్, గౌరవ సలహాదారులుగా యునస్, అబ్దుల్ ఖాదర్, ఉపాధ్యక్షులుగా మీరా సాహెబ్, సహాయ కార్యదర్శిగా ఇలియాజ్, కార్యవర్గ సభ్యులుగా మీరా భాయ్, అక్రమ్, నాగుల్ మీరా, ఆదం రసూల్, సయీద్, జమాల్, వహీద్ భాయ్, ఇస్మాయిల్, అల్తాఫ్ లు, మండల కార్యదర్శిగా ఆరిఫ్ నియమితులయ్యారు.

**కోటపాడు నూతన కమిటీ నియామకం..**

కోటపాడు నూతన కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా ఖాజా మియా, యాకూబ్ పాషా, గౌరవ సలహా దారులుగా మస్తాన్, రంజాన్, ఉపాధ్యక్షులుగా నాగుల్ మీరా, సహాయ కార్యదర్శిగా లాల్మియా, కార్యవర్గ సభ్యులుగా ఎస్ కే సాదిక్ లు నియమితులయ్యారు. ఖమ్మం నగరంతోపాటు పలు వెళ్లిన గ్రామపంచాయతీలు పలు మండలాలలో నూతన కమిటీల నియామకం పట్ల తెలంగాణ రాష్ట్ర ముస్లి%శీ% ముస్లిం మైనార్టీ ప్రధానికం హర్షం వ్యక్తం చేస్తుంది..

## ఖమ్మంలో ఘనంగా ఆసిఫ్ - నస్రీన్ (మాంగ్నీ) నిశ్చితార్థం వేడుక

**–ఆర్పివీ ఆల్ ఇండియా ముస్లిం మైనార్టీ జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలి శుభాకాంక్షలు.**

**ఖమ్మం రూరల్ సూర్య మెజర్ న్యూస్:**

ఖమ్మంలో ఘనంగా ఆసిఫ్ – నస్రీన్ (మాంగ్నీ) నిశ్చితాం౦ వేడుక ఆదివారం నగరంలోని ముస్తఫానగర్ శబరి ఫంక్షన్ హాల్లో అంగరంగ వైభవంగా జరిగింది. ఈవేడుకకు ముఖ్య అతిథిగా రాజ్యాంగ పరిశ్రక్షణ వేదిక (ఆర్పివీ) ఆల్ ఇండియా ముస్లిం మైనార్టీ సంస్థ ఫౌండర్ , జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలి వారికి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపినవారిలో ఆర్ పి వి సంస్థ కూసుమంచి మండల అధ్యక్షులు కలీమ్, నేలకొండపల్లి మండల అధ్యక్షులు సుభాని, జర్నలిస్ట్ జానిపాషా తదితరులున్నారు..



## ఆర్ కృష్ణయ్య పోరాటఫలితమే విద్యార్థుల ఫీజు రీయింబర్స్ విడుదల

**–జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నారాయణవరపు శ్రీనివాస్ మోదేపల్లి కృష్ణమాచారి**



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలతో జరిగిన చర్చలు సఫలీకృతమై ప్రభుత్వం వారం రోజుల్లో 600 కోట్లను విడదల చేసేవిధంగా మిగతా డబ్బులు రెండో విడతగా చేస్తానని హామీ ఇవ్వడం నూటికి నూరు శాతం ఆర్. కృష్ణయ్య పోరాటాల ఫలితమే అని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ అన్నారు. 70 ఏళ్ళ వయసులో కూడా విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల కోసం ఆయన చేసిన పోరాటాలు ఫలించాయని ఖమ్మంలో నిర్వహించిన సమావేశంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ తెలిపారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూదేపల్లి కృష్ణమాచారి మాట్లాడుతు 50 సంవత్సరాలుగా ఇప్పటికీ ఏ విద్యార్థి కష్టం వచ్చినా విద్యానగర్ లో ఉన్న బీసీ భావన గుర్తొస్తుందని ఇది రాజకీయాలు, కులాలకతీతంగా ఖచ్చితంగా కృష్ణయ్య చేస్తున్న సుదీర్ఘ పోరాటమని కొనియాడారు.ఈ కార్యక్రమంలోజిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగనబోయిన పుల్లారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మసనం శివరామకృష్ణ,ఖమ్మంటౌన్అధ్యక్షులు గాదేవెంకటరామయ్య, వెంకటాచారి, వివిధసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించిన అన్నం సేవా ఫౌండేషన్ ఛైర్మన్ అన్నం శ్రీనివాసరావు



**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్)**

ఈనెల 8వ తేదీన ఖమ్మం టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా ఇల్లందు రోడ్డు వైపు ఉన్నటువంటి బస్ స్టాప్ దగ్గర పండ్ల బండిమీద 40 సంవత్సరాలు లోపు గుర్తుతెలియని మగ వ్యక్తి చనిపోయి ఉండగా టూ టౌన్ పోలీసులు మృతదేహాన్ని ప్రభుత్వ వైద్యశాల మార్చురీకి తరలించి భద్రపరిచినారు ఇప్పటి వరకు మృతదేహం కొరకు ఎవరూ రానందున అనాధ శవంగా భావించి మృతదేహాన్ని అంత్యక్రియల నిమిత్తం అన్నం ఫౌండేషన్ కి సమాచారం ఇవ్వగా మార్చురీకి చేరుకున్న అన్నం ఫౌండేషన్ పోలీసులు, మార్చురి సిబ్బంది సమక్షంలో మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని నగరంలోని బల్లేపల్లి వైకుంఠ ధామానికి తరలించి దహన సంస్కారం చేశారు. అన్నం ఫౌండేషన్ ఈ కార్యక్రమంలో అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు తో పాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# చరిత్రలో చెరగని స్ఫూర్తి.. సాయుధ పోరాట కీర్తి

**-వందఏళ్ల కమ్యూనిస్టు పార్టీలో ఐక్యత అసంభవమేనా!**

**-కమ్యూనిస్టు విప్లవకారుల మధ్య ఐక్యత మాటలకే పరిమితమా?**

**-దేశ ప్రజలకు శ్రామిక వర్గానికి కమ్యూనిస్టు పార్టీలు సమాధానంచెప్పాల్సినతరుణంఆసన్నమైంది.**

**వైరా సూర్య ఆర్ సిఃఃఃఃఃు**

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు కామ్రేడ్ చాకలి ఐలమ్మ మొదటి అమరవీరులు దొడ్డి కొమరయ్య బందంగిలకు విప్లవ జోహార్లు అర్పిస్తూ మీ ఆశయాలు లక్ష్యాలను ముందుకుతీసుకెళ్ళే బాధ్యత యువతపై ఉంది.భారతదేశంలో అనేక ప్రాంతాలలో దున్నేవానికే భూమి దక్కాలని పేదల హక్కుల కోసం బడుగు బలహీన వర్గాలకు ఉపాధి కోసం అనేక పోరాటాల నడిచాయి. దీంతోపాటు నైజాం నవాబు రాచరిక పాలన దోపిడీ పీడన ఎట్టి చాకిరి అణచివేతకు వ్యతిరేకంగా పోరాటాలు సాగాయి. వీటిలో 1946-51 వరకు సాగిన తెలంగాణ సాయుధ పోరాటం మహత్తరమైంది.తెలంగాణలో పేరుకు మాత్రమే నైజాం నవాబు పాలన. తెర వెనక మంచి బ్రిటిషర్లు ఏది చెప్పితే అదే జరిగింది. తెలంగాణలో 1942లో నిర్వహించిన సర్వే ప్రకారం 3665 మంది దేశముఖ్ లు దేశ్ పాండేలు ముత్తేదార్ బంజర్ దార్ జాగిరి దార్ పటేల్ పట్వారిలు భూసాములు తమ గుండాలతో నిత్యం ప్రజలను హింసించేవాళ్లు. భూస్వాములకు ఉన్న భూముల వివరాలను పరిశీలిస్తే..ఖమ్మం జిల్లా మధిర, కల్లూరు ప్రాంతంలో దేశముఖ్లకు వేలాది ఎకరాలు భూములు ఉండేవి. ఇసునూరు దేశముఖ్ కు 60వేల ఎకరాలు పదివేల ఎకరాలు ఉన్న వాళ్ళు దేశముఖ్ జమీందారులు జాగిర్ దారులు 24 మంది ఉన్నారు. 5వేల ఎకరాలు ఉన్న ఉన్నవాళ్లు 12 మంది ఉన్నారు. వీళ్లే కాకుండా ఇంకా తెలంగాణ వ్యాప్తంగా 100 ఎకరాల నుంచి 500 ఎకరాలు పైగా భూములు ఉన్న భూస్వాములు వేల మంది ఉన్నారు. 50 నుంచి 100 ఎకరాలు ఉన్న ధనిక రైతులు వందలాది మంది ఉన్నారు. తెలంగాణలో నైజాం నవాబుల లెక్క ప్రకారం 5 కోట్ల 30 లక్షల ఎకరాలు వ్యవసాయ భూమి ఉన్నట్టు ఒక అంచన. అందులో నైజాం నవాబుకు నమ్మకమైన సేవకులుగా ఉన్న దేశముకులు పటేల్ పట్వారిలు చిన్నచిన్న గ్రామ దొరలు ఇంకా వాళ్లకు కావాల్సిన వాళ్ళ చేతుల్లో భూమి ఉండేది. రైతులు పండించిన పంటలు దొరలకు అప్పనంగా ఇవ్వాలి. కల్లుగీత కార్మికులు ఉచితంగా కల్లుగీసి వాళ్లకు పోసేవారు. ప్రజల దగ్గర ఉన్న గొర్రెలు కోళ్లు మేకపోతులు గొర్రెపోతులు దొరలకు ఉచితంగా ఇవ్వాలి. చాకలి వాళ్లు బట్టలు ఉతకాలి. మంగలి వాళ్లు కట్టింగ్ చేయాలి. వడ్రంగి పనివారు అరకలు చేయాలి. వీళ్లే కాకుండా అనేక రకాలైన వృత్తుల పని చేసే వాళ్ళందరూ కూడా దొరలకు ఎట్టి చేయాలి. తమకు నచ్చిన మహిళలపై అత్యాచారాలు చేసేవాళ్లు. వీటన్నిటి పైన కమ్యూనిస్టు పార్టీ పోరాటాలు మొదలు పెట్టింది. నైజాం రాజుకు సొంతంగా 50 లక్షలు ఎకరాల సారవంతమైన భూమి ఉండేది. వాళ్ల తాబేదారులకు వాళ్ల గుండాలకు వీళ్ళందరూ కూడా ప్రజల వద్ద నుంచి బలవంతంగా నిర్బంధించి శిస్తులు వసూలు చేసేవాళ్లు. జనాభాలో ఆనాడు 12 శాతంగా ఉన్న ముస్లింల సొంత భూములు తక్కువగా ఉండేవి. గ్రామీణ ప్రాంతాలలో కుల మతాలు సంబంధం లేకుండానే ప్రజలందరు ఐక్యంగా కలిసి మెలిసి ఉండేవాళ్ళు. రజాకార్లు ఎన్ని ఇబ్బందులు పెట్టిన వీళ్లు స్థానికులతో కలిసి ఉండేవాళ్ళు. నైజాం నవాబుపై పోరాటంలో స్థానికులతో కలిసి పోరాడేవావాళ్లు. పేరుకే నైజాం నవాబు పాలన ప్రజలను హింసించే దాంట్లో మెజార్టీగా హిందువులే ఉండేవాళ్లు. భూములు అనుభవించే వాళ్లు కూడా ఎక్కువగా హిందువులే. దున్నేవానికే భూమికోసం 1967 అక్టోబర్ 31 ప్రారంభమైన శ్రీకాకుళ రైతాంగ గిరిజన సాయుధ పోరాటం ప్రారంభమైంది. గిరిజనులని స్థానిక భూస్వాములు పెట్టుబడిదారులు దోపిడిదారులు అందరు సంఘటితమై గిరిజన మహాసభకు ప్రదర్శనగా వెళ్ళుతున్న గిరిజనులపై భూస్వాములు వాళ్ల గుండాలతో 1967 అక్టోబర్ 31న గిరిజనులపై జరిపిన కాల్పుల్లో కోరన్న మంగన్న అనే ఇద్దరు గిరిజన యువకులు ప్రాణాలు అర్పించారు. ఈ కాల్పులకు నిరసనగా గిరిజనులు బలమైన ప్రజా ఉద్యమాన్నినిర్మించారు. ఈ ఉద్యమం దేశవ్యాప్తంగా ప్రజా ఉద్యమాల్ని ప్రభావితం చేశాయి.

**ముఖ్యంగా శ్రీకాకుళ గిరిజన రైతాంగ సాయుధ పోరాటం**

నగ్జల్బరీ సాయుధ రైతాంగ పోరాటాలు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం తర్వాత భూమి పంపకాన్ని ఏజెండాపైకి తెచ్చాయి. శ్రీకాకుళం నక్సల్ బరి పోరాటాలు గురించి చైనా కమ్యూనిస్టు పార్టీ ప్రభుత్వం ప్రధానమంత్రి నవీన కామ్రేడ్ చౌ అన్లై మన దేశం వచ్చి సౌరంబోష్ ఆయన పేరు అనుకుంటా ఇంకొక కొంతమంది తోటి మనదేశంలో విప్లవకార్లతోటి చర్చలు జరిపారు ఏమనంటే మీరు మీ పోరాటాలు మాకు ఆకర్షించేవి మీ పార్టీ నిర్మాణం పోరాటాలు ఎన్ని జిల్లాల్లో ఉన్నవి. పార్టీ సభ్యత్వంఎంత ఉన్నది ఎన్ని జిల్లా కమిటీలు ఉన్నవి మీకు సాయుధ దళాలు ఎన్నిదళాలుఉన్నవి అడవులు ఎన్ని వేల ఎకరాలు ఉన్నవి ఇట్లా అనేక రకాలైనటువంటి చర్చలు ఆరోజు జరిపి పోరాట వివరాలన్నీ అడిగి తెలుసుకున్నారు భవిష్యత్తు ఉద్యమం గురించి కూడా సలహాలు మన నుంచి తెలుసుకొని చెప్పి వెళ్లారు ఆ రకంగా ఉద్యమాల్ని ఆనాడు ఉన్న నాయకులు. చారు ముజేందర్. వెంపటాపు సత్యం ఆదిభట్ల కైలాసం పైల వాసుదేవరావు పంచాయతీ నిర్మల అమరవీరుల త్యాగాలు ఈ దేశ విప్ల ఉద్యమానికి వన్నెతెచ్చి గౌరవాన్ని పెంచాయి. 1967లో జరిగిన నక్సల్ బరి ఉద్యమం దున్నేవారికి భూమి కావాలని భూమి పంపకాన్ని మొదలు పెట్టారు. 1967లో పచ్చిమ బెంగాల్ రాష్ట్రంలో నక్సల్ బరి ఏరియాలో భూమి కోసం పోరాడుతున్న రైతాంగంపై రాష్ట్ర ప్రభుత్వ సాయుధ బలగాలు కాల్పుల్లో స్త్రీలు పిల్లలుతోసహా 12 మంది భూమికోసం ప్రాణాలు మార్పించారు. పాలక వర్గాల విప్లవ ప్రతిఘాతక సాయుధ దాడికి వ్యతిరేకంగానే నక్సల్ బరి రైతులు సాయుధ పోరాటం ప్రారంభించారు. దేశంలోనే ఈమూడు పోరాటాలను రష్యా చైనా కమ్యూనిస్టు పార్టీలు గుర్తించాయి. ముఖ్యమైనవి వీటిలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం, శ్రీకాకుళ గిరిజన రైతాంగ సాయుధ పోరాటంలో గ్రామ రాజ్యాలు గ్రామ వాలంటరీ దళాలు ప్రజలు గెరిల్లా దళాలుగా ఏర్పడి భూస్వాముల గుండాలను నైజాం నవాబు గుండాలను నెహ్రూ ప్రభుత్వం సాయుధ మిలటరీ బలగాలను ప్రతిఘటించారు. ఈ పోరాటాలన్నీ వ్యవసాయ విప్లవ పోరాటాలే ఈ పోరాటాల్లో వేలాదిమంది అమరులయ్యారు. భూస్వామ్య వ్యవస్థని రద్దు చేయడం కోసం జరిగిన పోరాటాలే. దున్నేవానికి భూమి కోసం జరిగిన పోరాటాలే తెలంగాణ వ్యాప్తంగా 10 లక్షల ఎకరాల భూమిని ప్రజలకు పంచిపెట్టారు. మూడువేలగ్రామాలకు పైగా గ్రామ రాజ్యాలు ఏర్పటు చేశారు. గ్రామీణ ప్రాంతంలో భూమి పంపకం పూర్తి అయినది భూస్వాములు భూములు ధనిక రైతుల భూములు ప్రజలకు పంచిపెట్టారు. ఇంకా సాధించాల్సింది చాలా ఉన్నది ఆరోజుల్లో ప్రపంచ కమ్యూనిస్టు దేశాలైన రష్యాలో కార్మిక వర్గం ద్వారా చైనాలో దీర్ఘకాలిక ప్రజాయుద్ధ పంథా భూమి సమస్య ద్వారా దేశాల్లో లెనిన్ నాయకత్వంలో మావో ఆధ్వర్యంలో ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. ఆ ప్రభావం మన భారతదేశంలో అనేక రాష్ట్రాలలో కనిపించింది. అప్పటికే మన దేశంలో బ్రిటిష్ సామ్రాజ్యవాదం మన దేశం నుంచి వెళ్లిపోవాలని దేశవ్యాప్తంగా జాతీయ పోరాటాలు అల్లూరి సీతారామరాజు భగత్ సింగ్ రాజు గురు సుకుదేవ్ ఆజాద్ చంద్రశేఖర్ ఇంక దేశవ్యాప్తంగా వేలాది మంది విప్లవ కమ్యూనిస్టులు ఆ భావాలు కలిగిన వాళ్లు పోరాటాలలో సంఘసంస్కర్తలు మేధావులు జాతీయవాదులు మహిళలు అన్ని వర్గాల ప్రజలు మా దేశానికి స్వతంత్రం కావాలని బ్రిటిష్ వాడిని వెళ్ళగొట్టాలని కొవ్వెత్తుల పోరాటాలు దేశవ్యాప్తంగా నడిచాయి.ముందుగా తెలంగాణ ప్రాంతంలో భూస్వాముల నుంచి ధనిక రైతుల నుండి భూస్వాముల గుండాల దాడుల నుంచి ఎట్టి చాకిరి అణిచివేత కుల వివక్షత మహిళలపై అత్యాచారాలు ఇవన్నీ మన గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు ఎదుర్కొంటున్నారు. ఈ దౌర్జన్యాల అన్నిటిని మన కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో ఎదుర్కొంటూ పోరాడారు. పోరాట క్రమంలో ప్రజల పైన కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం పైన తీవ్రమైన నిర్బంధం ప్రయోగించారు. నెహ్రూ నైజాం నవాబు సైన్యాలు భూస్వాముల రజాకార్ల పోలీసుల దౌర్జన్యాలు క్రింద 50 వేల మంది ప్రజలు అకృత్యాలకు గురయ్యారు. ముక్కుమ్మడిగా మహిళల పైన హత్యాచారాలు పెరిగాయి. భూమికోసం ఎట్టి చాకిరీ విముక్తి కోసం జరిగిన పోరాటంలో తొలి అమరవీరుడు దొడ్డి కొమరయ్య చాకలి ఐలమ్మ. బందంగి వంటి వేలాది మందిని హత్యలు చేశారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట సలహాలు సూచనల కోసం కమ్యూనిస్టు పార్టీ నాయకులు కామ్రేడ్ స్టాలిన్ వద్దకు 1951 రష్యా వెళ్ళి కామ్రేడ్ స్టాలిన్ నాయకత్వంతోతెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం జరుగుతున్న తీరు భూమి సమస్య నెహ్రూ ప్రభుత్వం నిర్బంధం మిలటరీ చర్యలు నైజాం నవాబు పోలీసులు గుండాల ఆనిచివేతలు కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం కార్యకర్తల పరిస్థితులు మొత్తం విషయాన్ని కామ్రేడ్ స్టాలిన్ తోటి మాట్లాడి



చర్చించారు. చంద్ర రాజేశ్వరరావు మాకినేని బస్వా పున్నయ్య అజయ్ ఘోష్ డాంగే చెప్పిన విషయాల పైన విశ్లేషణ చేసి చెప్పిన విషయం ఏమిటంటే మీ పోరాటాన్ని పటిష్టం చేసుకోండి. మీరు చేసే పోరాటాలు దాడుల్ని కొంతమేరకు ఆఫ్ చేసి నిర్మాణాన్ని పటిష్టం చేసుకోండి మళ్లీ తర్వాత కార్యక్రమాల్ని మొదలు పెట్టండని విశ్లేషణ చేసి చెప్పారు. ఐన నాయకత్వం ఇండియా వచ్చిక రెండు రకాలుగా విడిపోయ్యారు. కామ్రేడ్ స్టాలిన్ చెప్పిన సలహాలను వక్రీకరించి ఒక వర్గం. మరొక వర్గం పార్టీ నిర్మాణాన్నిపటిష్టం చేసుకోండి తర్వాత కార్యక్రమాన్ని మొదలు పెట్టుకోండి అని ఒక వర్గం ఈ రెండు వాదనలు తెలంగాణ వ్యాప్తంగా పెద్ద చర్చ జరిగినట్లుగా తెలిసింది. మనదేశం అనుసరించవలసింది రష్యా విప్లవ పంథాన? చైనా దీర్ఘకాలిక రైతాంగ సాయుధ పోరాట పంథాన? అనేది ఒక పక్క చర్చి జరుగుతున్న సందర్భంలోనే 1955 ఎన్నికల్లో రష్యా చైనా దేశాల విప్లవాలని దృష్టిలో పెట్టుకొని నెహ్రూ ఒక పిలుపు నిచ్చాడు. మేము సోషలిస్టు తరహా సమాజాన్ని నిర్మించేందుకు పూనుకుంటున్నామని కమ్యూనిస్టులు కూడా ఎన్నికల్లో పాల్గొనండని తీర్మానాన్ని ప్రకటించాడు. ఒకప్పుడు సాధించిన విజయాలను పరిశీలించి కమ్యూనిస్టు పార్టీ ఏర్పాటుకు ప్రజలు పట్టం కడతారని పార్టీ నాయకత్వం ఆశించింది. కండ బలంతోనే ఎన్నికల విజయాలు చేకూరవని ఎత్తుగడలు అవసరమని ఆ ఎన్నికలు రుజువు చేశాయి. కాంగ్రెస్ ఇతర పార్టీలను తమ వెనక సమీకరించుకొని కాంగ్రెసును ఒంటరి చేసే ఎత్తుగడలను అనుసరించక పోయినందునే కమ్యూనిస్టు పార్టీ ఓడిపోయింది. ఐన రెండోవ పార్టీగా కమ్యూనిస్టులని గెలిపించుకున్నారని కొంతవరకు తృప్తి పడ్డారు. ఇక్కడ నుంచి సమస్య మొదలైంది. కమ్యూనిస్టు పార్టీ మధ్యలో రెండు వాదనలు బలంగా దేశ వ్యాప్తంగా తెలంగాణ వ్యాప్తంగా విస్తరించి చినిగిన ఇస్తరాకు. రెండు కమ్యూనిస్టు పార్టీలుగా చీలి ఒక పార్టీ చైనా లైన్ మరొక పార్టీ రష్యా లైన్ గా చీలిక ఆంధ్ర తెలంగాణ కాకుండా దేశ వ్యాప్తంగా వ్యాపించింది. చైనా లైన్ తో ఉన్న సీపీఎం ఇందుకు బాధ్యులు పుచ్చలపల్లి సుందరయ్య మాకినేని బసవ పున్నయ్య ఇంకా ఇతరులు ఉన్నారు. సీపీఐ నుంచి చంద్ర రాజేశ్వరరావు డాంగేలు ఇంకా ఇతరులు ఉన్నారు. నాయకత్వం దేశవ్యాప్తంగా తమ లైన్లను బల పరుచుకుంటూ పార్టీలను పటిష్టం పరుచుకోవడం కోసం పోరాడారు.చైనా కమ్యూనిస్టు పార్టీ లైన్ అనే సీపీఎం పైన తీవ్రమైన నిర్బంధం అరెస్టులు జైలు నిర్బంధాలను ఎదుర్కొన్నాయి సీపీఐ సీపీఎంలు. ఈ రెండు పార్టీలు కూడా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం లైన్ కాకుండా ఎన్నికల వరకే పరిమితమైనవి తెలంగాణ సాయుధ పోరాట లైన్ ని బలపరిచిన సీపీఎం క్రమంగా మాదిచైనా మార్గం కాదు మాది పచ్చిమ బెంగాల్ కేరళ త్రిపుర లైన్ అనివాళ్లు ప్రకటించుకున్నారు.రెండు పార్టీలు నిర్ణయాలు కార్యక్రమాలు వాళ్ళు ఇష్టమే కానీ ఆ రెండు పార్టీలు ప్రతి వేదిక మీద కూడా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం గురించి విశ్లేషించి బాగా చెప్పటం సంతోషమే. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారసత్వాన్ని కొనసాగించాలని వాళ్ల పార్టీలు ఏ లైన్ తీసుకుంటే మంచిదనేది వాళ్లే ఆలోచించుకోవాలికమ్యూనిస్టు విప్లవకార్ల చీలికల పైన వాళ్ళ ఐక్యత గురించి మరో సందర్భంలో రాస్తాను

# సంఘటితమై శాంతి మార్గాన కదులుదాం...

**-చిమ్మపుడి, సీతంపేట గ్రామాల నూతన కమిటీ నియామకం పట్ల హర్షాతిరేకాలు..**

**-ఆర్ పి వి సంస్థ జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలికు ఘన సత్కారం.**

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**

తమ హక్కుల సాధన కోసం అందరం ఏకతాటిపై కలిసి నడుద్దామని ప్రభుత్వంతో శాంతి మార్గంలో కార్యక్రమాలను నిర్వహించుకుని తన హక్కులను సాధించుకు%శీ%దామని రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆల్ ఇండియా ముస్లిం మైనార్టీ సంస్థ ఫౌండర్ జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ అన్నారు.. ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో కొన్ని ప్రాంతాలు, రఘునాథపాలెం మండలంలో కొన్ని ప్రాంతాలలో రాజ్యాంగ పరిరక్షణ వేదిక నూతన కమిటీల నియామకం అట్టహాసంగా జరిగింది. ఇప్పటికే ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు మహబూబాబాద్ సూర్యాపేట నల్గొండ జిల్లాలలో కమిటీల నిర్వహణ నిర్మాణాత్మకంగా రూపుదిద్దుకుంటున్నాయి. ముస్లిం హక్కుల ముస్లిం మైనార్టీల హక్కుల సాధన కోసం వారి అభ్యున్నతి కోసం గల్లి నుంచి ఢిల్లీ వరకు శాంతియుత మార్గంలో తమ గళాన్ని వినిపించేందుకు సంస్థ జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ శ్రీకారం చుట్టారు..డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారా ముస్లిం మైనార్టీలకు అందాల్సిన హక్కులను శాంతి మార్గంలో గాంధేయ వాదంతో సాధించుకొని తీరుతామని రాజ్యాంగ పరిరక్షణ వేదిక సంస్థ ఫౌండర్, జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ అన్నారు.. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... శాంతి మార్గ%శీ%లో ముందుకు సాగుతూ... హమ్ సబ్ ఏక్ హై అనే నినాదంతో ముందుకు సాగుదాం అనిఆయన పిలుపునిచ్చారు. అన్నారు.. ముస్లిం మైనార్టీలు అంటే కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలకు స్వస్తి పలికిందుకే ఆర్పివి సంస్థ ముందడుగు వేసిందని అన్నారు. అనాదిగా వస్తున్న ఓటు బ్యాంకు రాజకీయాలకు చెక్ పెడతామని ఆయన అన్నారు.. సమస్యల పరిష్కారాన్ని గాంధేయ, శాంతి మార్గాల ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించుకుందామని ఆయన సూచించారు.. మెట్రోపాలిటన్ నగరాలకు దీటుగా ప్రతి మండలంలో ఉర్దూ ఘర్ షాది ఖానా, ప్రతి గ్రామంలో 5 ఎకరాల విస్తీర్ణంలో ఖబరస్తాన్ కు స్థల కేటాయింపు, ప్రతి మండలానికి ఒక జనాజా వాహనాన్ని అందుబాటులో ఉంచే విధంగా తమ కార్యచరణ ఉండబోతుందని తెలిపారు. తెలుగు రాష్ట్రాలే కాకుండా ఇతర రాష్ట్రాల్లో కూడా తమ సంస్థ కార్యక్రమాలు, నూతన కమిటీల నియామకాలు జరగ బోతున్నాయని పేర్కొన్నారు. దేశ రాజధాని ఢిల్లీలో త్వరలో శాంతి కార్యక్రమాలు చేపట్ట బోతున్నామని, జిల్లా నుంచి అధిక సంఖ్యలో గ్రామ, మండల కమిటీ అధ్యక్ష కార్యదర్శులు ఈకార్యక్రమాల్లో పాల్గొని తమ హక్కుల సాధన కోసం గళాన్ని విప్పే ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.. అల్లాహ్ ఆశీస్సులతో.. పెద్దల దువాతో ప్రతి కార్యక్రమం శాంతిమార్గంలో నిర్వహించ బోతున్నామని అన్నారు..తొలుత అన్ని గ్రామ, మండల కమిటీల సభ్యులు, ఇంచార్జిలు, బాధ్యులకు శాలువాలతో ఘనంగా సత్కరించగా.. కమిటీ నేతలు జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీకు శాలువాతో ఘనంగా సత్కరించారు. రాజ్యాంగ పరిక్ష వేదిక నిజాంపేట అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు డాక్టర్ ఖైజర్, అహ్మద్ పాషా (మున్నా) , మోమినాన్ ప్రాంత అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నూరుల్ హక్ (అడ్వకేట్), పాషా, పాలేరు నియోజకవర్గం ఇన్చార్జి డాక్టర్ నజీరుద్దీన్, నేలకొండపల్లి మండల అధ్యక్షులు సుభాని, కూసుమంచి మండల అధ్యక్షులు కలీమ్, మౌలానా మహమ్మద్ తల్హా రాషిద్ మసూది, తిరుమలాయపాలెం మండల అధ్యక్షులు సయ్యద్ సైదా, డోర్నకల్ మండల ఇంచార్జ్ జహంగీర్, ఖమ్మం టూ టౌన్ ప్రాంత బాధ్యులు అల్లాహ్ బక్ష్ , రఘునాథపాలెం మండల ప్రధాన కార్యదర్శి ఆరిఫ్, తదితరులు పాల్గొన్నారు..



**చిమ్మపుడి నూతన కమిటీ నియామకం.**

రాజ్యాంగ పరిరక్షణ వేదిక చిమ్మపుడి ప్రాంత అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా షేక్ ఉమర్, షేక్ పాషా, గౌరవ సలహాదారులుగా జానీమియా, యాకూబ్ అలి, ఉపాధ్యక్షులుగా గాలిబ్ సాహెబ్, సహాయ కార్యదర్శిగా అన్వర్ పాషా, కోశాధికారిగా ఎస్కే నేహా, కార్యవర్గ సభ్యులుగా షరీఫ్, సత్తార్, నజీర్, యాసీన్, అన్వర్ పాషా, జానీ, సాదిక్, అలీ, ఇమామ్ లు నియితులయ్యారు.

**సీతంపేట నూతన కమిటీ నియామకం.**

సీతంపేట సీతంపేట ప్రాంత అధ్యక్ష కార్యదర్శులుగా ఖాజా మియా, హుస్సేన్, గౌరవ సలహాదారులుగా మౌలాలి పాషా, దరియా సాహెబ్, ఉపాధ్యక్షులుగా పఠాన్ సాహెబ్, సహాయ కార్యదర్శిగా ఇబ్రహీం,బి కోశాధికారిగా నస్రీన్, కార్యవర్గ సభ్యులుగా గఫూర్, షాహిద్, జానీ మియా, జానీ మియా ఇలియాజ్, పఠాన్ బుడేమియా, సమద్, నాగుల్ మీరా, ఫరీద్ నియమితులయ్యారు. వీరి నియామకం పట్ల తెలంగాణ రాష్ట్ర ముస్లిం మైనార్టీ ప్రజానీకం హర్షం వ్యక్తం చేసింది.

## ఖమ్మంలో వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవ సభను జయప్రదం చేయండి



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

ఖమ్మం నగరంలో బుధవారం జరిగే వేరే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవ సభను జయప్రదం చేయాలని మండలంలో వివిధ గ్రామాల్లో చేయాలని విస్తృత ప్రచారం నిర్మించారు మండల పరిధిలో వెదుళ్ల చెరువు పిండిప్రోలు దమ్మాయిగూడెం మేడిదపల్లి సుబ్లేడ్ హస్నాబాద్ బచ్చోడ్ బంధం పల్లి బీరోలు తాళ్లచెరువు తదితర గ్రామాల లో నేడు ఖమ్మం లో జరగబోయే వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవ భక్త రామదాసు కళాక్షేత్రంలో జరుగుతుందని ఈ సభకు ముఖ్య అతిథులుగా సిపిఎం జాతీయ కార్యదర్శి ఎంఏ బేబీ కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని ఈ బహిరంగ సభకు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను పిలుపు నిచ్చారు ఈ సందర్భంగా గ్రామ గ్రామాన గ్రూప్ మీటింగ్ ల ద్వారా ప్రచారం చేపట్టారు నేడు సాయంత్రం ఐదు గంటలకు జరగబోయే ర్యాలీకి ఎర్ర చొక్కాలు ఎర్ర చీరలు ధరించి వరంగల్ క్రాస్ రోడ్ తమ్మినేని సుబ్బయ్య భవనం వద్ద నుంచి జరిగే ర్యాలీలో కార్యకర్తలు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు అట్లాగే 18 వ తారీఖున యుటిఎఫ్ రాష్ట్ర నాయకుడు సిపిఎం మాజీ మండల కార్యదర్శి ఎస్ డి జియావుద్దీన్ సమస్మరణ సభ ఉదయం 10 గంటలకు సుబ్లేడ్ లో నిర్వహిస్తున్నట్లు సభకు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో తుళ్లూరు నాగేశ్వరావు కోడి లింగయ్య బింగి రమేష్ తంగేళ్ల రమేష్ మచ్చల రాజశేఖర్ బండారి సైదులు దొండేటి నిర్మలరావు దొడ్డలింగస్వామి నె ర్రుల వెంకటేష్ కొత్తపల్లి దామోదర్ రెడ్డి కోడి రామకృష్ణ తుళ్లూరు నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## సాయుధ పోరాట స్ఫూర్తితో పోడు భూములు సాధించుకుందాం.

**- సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి .**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

దున్నేవాడికే భూమి కావాలని నాదంతో భారత కమ్యూనిస్టు పార్టీ నిర్వహించిన పోరాటం ఫలితంగా భారతదేశంలో లక్షలాది ఎకరాల భూములు పేదలకు దక్కేయని అదే పోరాట స్ఫూర్తితో తెలంగాణ సాయుధ పోరాటం నిర్వహించి పేదలకు భూములు పంచిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కి ఉందని అట్టి పోరాట స్ఫూర్తితో పోడు భూములు పోడు భూములకు పట్టాలు వచ్చేవరకు పోరాటం కొనసాగిద్దామని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ జమ్ముల జితేందర్ రెడ్డి అన్నారు .తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా చెరుకుపల్లి లో గద్దం కృష్ణయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు జితేందర్ రెడ్డి మాట్లాడుతూ చెరుకుపల్లి తుమ్మల నగర్ లో కమ్యూనిస్టు పార్టీ నిర్వహించిన పోరాట ఫలితంగా పేదలకు ఇళ్ల స్థలాలు దక్కయని వాటి స్థలాల్లో అతి స్థలాల్లో ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయితే ఫారెస్ట్ అధికారులు అడ్డుకోవడం ఏమిటని ప్రశ్నించారు .ఫారెస్ట్ అధికారులు గిరిజన ప్రజల పట్ల మంచి మనసుతో ఆలోచించాలని వారి ఇల్లు కట్టుకునే అవకాశం ఇవ్వాలని లేదంటే ఆందోళన తప్పదు అని హెచ్చరించారు అదేవిధంగా గత 35 40 సంవత్సరాల నుంచి సాగులో ఉన్న భూములను టిఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు దక్కకుండా ప్రయత్నం చేసిందని ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పార్టీ భూములను పేదలకు పంచి పంపిణీ చేసి పట్టాలు ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు అదేవిధంగా గిరిజనలు ఐక్యంగా ఉండి పార్టీ భూములు సాధించుకునే వరకు గమనిస్తూ పార్టీ నాయకత్వాన బలమైన పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సింగు నరసింహారావు వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాటి వెంకటేశ్వరావు మహిళా సమైక్య రాష్ట్ర నాయకులు పోటు కళావతి సిపిఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ సిపిఐ మండల కార్యదర్శి తడికమళ్ళ యోబు టౌన్ కార్యదర్శి నిమ్మటూరు రామకృష్ణ పాలకుర్తి వీరయ్య గద్దం కృష్ణయ్య తాటి రాజులు తాటి కుమారి ధారా రాజులు తాటి రాజమ్మ సులోచన రాజమ్మ సీతారాములు తాటి ప్రసాదు తాటి పవన్ కుమార్ శంకర్ రాంబాబు నరేష్ నాగలక్ష్మి పాల్గొన్నారు.



## నేడు సాయుధ పోరాట వార్షికోత్సవ ముగింపు సభ

**-పాత బస్టాండ్ నుంచి ఎర్ర కవాత్**

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవ ముగింపు సభ బుధవారం ఖమ్మం జెడ్పి మీటింగ్ హాల్లో ఉదయం 9.30గంటలకు జరుగుతుందని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ తెలిపారు. ఈనెల 11వ తేదీన ప్రారంభమైన వార్షికోత్సవాలు జిల్లా వ్యాప్తంగా 18 కేంద్రాల్లో నిర్వహించడం జరిగిందన్నారు. ఉద్యమానికి బాసటగా నిలిచిన పల్లెల్లో సభలు, సమావేశాలు నిర్వహించడంతో పాటు సాయుధ పోరాట యోధుల స్తూపాలు, విగ్రహాల వద్ద ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. నాటి వీరుల త్యాగాలను, సాయుధ పోరాటం నాటి తెలంగాణ పరిస్థితులను సాయుధ పోరాటం తీసుకు వచ్చిన మార్పులు, సాధించిన విజయాలను నేటి తరానికి తెలియజేసే ప్రయత్నం జరిగిందని సురేష్ తెలిపారు. పలు మండలాల్లో సాయుధ పోరాట సభలు నిర్వహించడం జరిగిందని ముగింపు సభను బుధవారం జెడ్పి మీటింగ్ హాల్లో జరుగుతుందని ఈ సందర్భంగా పాత బస్టాండ్ నుంచి రెడ్ షర్ట్ ధరించిన కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తల ఎర్ర కవాత్ ఉంటుందని సురేష్ తెలిపారు. వార్షికోత్సవ సభలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తో పాటు వివిధ వర్గాల ప్రముఖులు, పార్టీ నాయకులు హాజరవుతారని సురేష్ తెలిపారు.

# బాల్య దశలోనే బిడ్డకు సరైన ఆహారం అందించాలి

**-అంగన్వాడీలో పిల్లలు ఎదగాలంటే మన వంతు కృషి చేయాలి**

**-తిరుమలాయపాలెం ప్రాజెక్టు ఏసీడీపీఓ.జె. రత్నకుమారి**





**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

పిల్లలు ఎదిగేందుకు అంగన్వాడి కేంద్రాల్లో టీచర్స్ కృషి చేయాలని తిరుమలయపాలెం ప్రాజెక్టు ఏసిడిపిఓ.జె.రత్నకుమారి పేర్కొన్నారు. నేలకొండపల్లి మండల పరిధిలోని రాజేశ్వరపురం రైతు వేదికలో కూసుమంచి, నేలకొండపల్లి మండలాల అంగన్వాడీ టీచర్స్ కు పోషన్ బీ,పడాయి బీ ట్రైనింగ్ కార్యక్రమం మూడు రోజులు(మంగళ, బుధ,గురు) నిర్వహించడం జరుగుతుంది.మంగళవారం మొదటి రోజు కార్యక్రమానికి తిరుమలయ పాలెం ప్రాజెక్టు ఏ సిడిపిఓ రత్నకుమారి హాజరై మాట్లాడుతూ...బాల్య దశలోనే బిడ్డకు సరైన ఆహారం అందించాలని తెలియజేశారు.అంగన్వాడీలో పిల్లలు ఎదగాలంటే మన వంతు కృషి చేయాలని తెలిపారు.పుట్టిన ప్రతి బిడ్డ కు పోషణ అవసరమని వెల్లడించారు.పిల్లల ఎదుగుదల గురించి తల్లులకు వివరించాలని సూచించారు.పిల్లలు ఎదిగేందుకు మన వంతు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్ కె రమాదేవి, వై.సువర్నల,పి.నాగమణి,కే.పార్వతి,పోషణ అభియాన్ బీసీ రాకేష్, నేలకొండపల్లి,కూసుమంచి మండలాల అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

# బిజెపి రాష్ట్ర కోశాధికారిగా బాధ్యతలు స్వీకరించిన దేవకీ

**-రాష్ట్ర అధ్యక్షుని చేతుల మీదుగా ప్రమాణ స్వీకారం**

**- ఖమ్మం జిల్లా నుండి భారీగా తరలి వెళ్లిన నాయకులు**

**- దేవకీ వాసుదేవరావును అభినందించిన నెల్లూరి**

**ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్):**



ఖమ్మం జిల్లాకు చెందిన దేవకి వాసుదేవరావు భారతీయ జనతా పార్టీ (బీజేపీ) రాష్ట్ర కోశాధికారిగా బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు నారపునేని రామచంద్రరావు సమక్షంలో ఆయన ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా రామచంద్రరావు దేవకి వాసుదేవరావును అభినందించి, పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని కోరారు. అలాగే, తన పదవికి వన్నె తెచ్చేలా కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు నేతృత్వంలో వచ్చిన నాయకులు, కార్యకర్తలు వాసుదేవరావును సన్మానించి అభినందించారు. ఖమ్మం జిల్లా నాయకుడికి రాష్ట్రస్థాయిలో పదవి లభించడం తమ జిల్లాకు గర్వకారణమని నాయకులు పేర్కొన్నారు. వాసుదేవరావు నైపుణ్యం, కృషి పార్టీ బలోపేతానికి దోహదపడుతుందని వారు విశ్వాసం వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లా నుంచి రాష్ట్ర కోశాధికారిగా దేవకి వాస్తవరావుని నియమించడం పట్ల రాష్ట్ర అధ్యక్షుని కి, జాతీయ నాయకులకు జిల్లా నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలోనాయకులు మందడపు సుబ్బారావు, పుల్లారావు యాదవ్, రంగా కిరణ్, నున్న రవికుమార్, నంబూరి రామలింగేశ్వరరావు, ఏలూరి నాగేశ్వరరావు, సుదర్శన్ మిశ్రా, పెరుమాళ్ళపల్లి విజయరాజు, వీరవల్లి రాజేష్, కోటేశ్వరరావు, వేల్పుల సుధాకర్, రాష్ట్ర, జిల్లా నాయకులు,మండల అధ్యక్షులుతదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ లో క్రీడలను ప్రోత్సాహిస్తున్న ప్రభుత్వం

## మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు గుండా బ్రహ్మం

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



తెలంగాణ లో క్రీడలను ప్రభుత్వం ప్రోత్సాహిస్తుందని కాంగ్రెస్ మండల నాయకులు గుండా బ్రహ్మం పేర్కొన్నారు.మండల కేంద్రంలోని గౌతమి పాఠశాల విద్యార్థులకు దసరా సంద ర్భంగా విద్యార్థులకు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అందించిన క్రీడా కిట్స్ ను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ...విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో రాణించాలని సూచించారు. విద్యార్థుల ప్రతిభ ను వెలికితీసేందుకు అవసరమైన పోటీలకు మంత్రి శ్రీనివాసరెడ్డి సహకరిస్తున్నారని అన్నారు .ప్రభుత్వం తో పాటు ట్రస్టు ద్వారా క్రీడలను ప్రోత్సాహిస్తున్నారని అన్నారు.గ్రామీణ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు క్రీడాకారులుగా ఎదగాలని ఆకాంక్షిం చారు. విద్యార్థులు మంత్రి కి రుణపడి ఉన్నట్లు వారు తెలిపారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు వెంకన్న ,కొండబాల రాంబాబు,అనంతు సత్యనారాయణ,కైలాసపు వెంకటేశ్వర్లు, మోర మల్లయ్య,బండి కరుణాకర్, వెంకటేష్,చంద్ర గాని విజయ్, గౌతమి పాఠశాల ప్రిన్సిపాల్ కనపర్తి నాగేశ్వరరావు ఉపాధ్యాయులు చక్రి, వల్లముడి శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆటో యూనియన్ అధ్యక్షుడు గా మాతంగి రత్నం

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



బైరవునిపల్లి అడ్డా ఆటోయూనియన్ అధ్యక్షుడు గా మాతంగి రత్నం ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రంలో మంగళవారం జరిగిన ఆటో యూనియన్ సమావేశంలో నూతన కార్యవర్గం ను ఎన్నుకున్నారు.కమిటి అధ్యక్షుడు గా మాతంగి రత్నం, ఉపాధ్యక్షుడు గా అలవాల నరసింహారావు, కార్యదర్శి గా పోలంపల్లి గోపి,ప్రధాన కార్యదర్శి గా మాతంగి రాజేందర్, కోశాధికారిగా దున్న ప్రసాద్, గౌరవ సలహాదారుడు గోపి ఉపేంద్రావు లను ఎన్నుకున్నారు .ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ...ఆటో యూనియన్ సమస్యలను సాధించేందుక ఐక్యంగా ముందుకు సాగాలని సూచించారు.ప్రతీ ఆటో కార్మికుడు యూనియన్ నిబంధనలు పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పలువురు ఆటో యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# రైలు కింద పడి గుర్తు తెలియని వ్యక్తి ఆత్మ హత్య

**-మృత దేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించిన అన్నం సేవా ఫౌండేషన్**

**-కసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు**

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్)**



ఖమ్మం లోని రైల్వే స్టేషన్ మొదటి ప్లాట్ ఫారం టికెట్ బుకింగ్ కౌంటర్ కు ఎదురుగా బ్రిడ్జి కింద మెయి న్ లైన్ లో గుర్తుతెలియని 25 సంవత్సరాల యువకుడు గూడ్స్ రైలు కింద మెడబెట్టి పడుకొని ఆత్మహత్య చేసుకున్నాడు .తల మొండెం వేరు అయినది మృతుడి వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదు మృతుడి కుడి చేతికి త్రిశూలం పచ్చబొట్టు ఉన్నది ఈ మృతదేహం గురించి ఖమ్మం రైల్వే పోలీస్ హెడ్ కానిస్టేబుల్ కర్రి శ్రీనివాసరావు సమాచారం మేరకు అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు సారధ్యంలో అన్నం ఫౌండేషన్ అంబులెన్స్ తో ఘటనా స్థలం వద్దకు చేరుకొని శవపంచనామ అనంతరం రైల్వే పోలీసుల సమక్షంలో మృతదేహాన్ని రైలు పట్టాల నుండి ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల మార్చిరికి తరలించి భద్రపరచడం జరిగినది. ఈ కార్యక్రమంలో అన్నం పౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు తో పాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# నేడు మంత్రి పర్యటన విజయవంతం చేయండి

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



రాష్ట్ర రెవిన్యూ,గృహా నిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం మండలం లో పర్యటించ నున్నారని కాంగ్రెస్ నాయకులు రావెళ్ల కృష్ణారావు తెలిపారు. మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...మండలం లోని మోటాపురం లో సాయంత్రం 4.15 నిమిషాలకు అంతర్గత రహదారుల నిర్మాణం కు శంఖుస్థాపన చేయనున్నారు. 4.45. నిమిషాలకు రాజేశ్వరపురం అంతర్గత సీసీ రోడ్డు,5.15 కు కొత్తకొత్తూరు లో సీసీ రోడ్ల కు శంకుస్థాపన, కల్యాణి లక్ష్మి చెక్కులను పంపిణీ చేయున్నారని తెలిపారు.బైరవునిపల్లి క్రాస్ రోడ్డు నుంచి బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. అనంతరం నేలకొండపల్లి లో సెంట్రల్ లైటింగ్ ను ప్రారంభిస్తారని తెలిపారు. కావునా అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# తుమ్మల రాజకీయానికి సెంటిమెంట్ గా మారిన సెప్టెంబర్

-సెప్టెంబర్ మాసం అంటేనే తుమ్మలకు ప్రత్యేకం
-నాలుగు దశాబ్దాల తుమ్మల రాజకీయ జీవితంలో కీలకంగా నిలిచిన సెప్టెంబర్ మాసం
- ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ రాజకీయాల్లో కీలక మలుపుగా నిలిచిన సెప్టెంబర్
- 1982 సెప్టెంబర్ లో ఎన్టీఆర్ ఆశీర్వాదంతో టీడీపీ లో చేరిన తుమ్మల
- 1994 సెప్టెంబర్ లో చంద్రబాబతో రాజకీయ ప్రయాణం
- 2014 సెప్టెంబర్ లో కేసీఆర్ ఆహ్వానం తో టీ.ఆర్.ఎస్.లో చేరిన తుమ్మల
- 2023 సెప్టెంబర్ లో రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి ఆహ్వానంతో కాంగ్రెస్ లో చేరిన తుమ్మల
- రెండు తెలుగు రాష్ట్రాల్లో అత్యధిక కాలం మంత్రిగా రికార్డ్ సృష్టించిన తుమ్మల
- తుమ్మల రాజకీయానికి సెంటిమెంట్ గా మారిన సెప్టెంబర్
- స్వర్గీయ ఎన్టీఆర్ తో రాజకీయ ప్రస్థానం...



**దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్)–** సెప్టెంబర్ మాసం... స్పెషల్ అంటేనే తుమ్మల కు ఒక ప్రత్యేకత ఉంది. నాలుగు దశాబ్దాల తుమ్మల రాజకీయ జీవితంలో సెప్టెంబర్ మాసం కీలకంగా నిలిచింది. ఈ మాసంలోనే రెండు తెలుగు రాష్ట్రాల్లో అత్యధిక కాలం మంత్రిగా తుమ్మల రికార్డ్ సృష్టించారు. మూడు పార్టీలు తెలుగుదేశం, టీ.ఆర్.ఎస్., కాంగ్రెస్ లలో నలుగురు ముఖ్యమంత్రులు ఎన్టీఆర్, చంద్రబాబు కేసీఆర్, రేవంత్ రెడ్డి క్యాబినెట్ లో మంత్రిగా చేసారు.

–1982 సెప్టెంబర్ లో స్వర్గీయ ఎన్టీఆర్ ఆశీర్వాదంతో టీడీపీలో చేరిన తుమ్మల

1982 సెప్టెంబర్ లో ఉమ్మడి ఖమ్మం జిల్లా చర్ల లో ఎన్టీఆర్ ని మర్యాద పూర్వకంగా కలిసి తెలుగుదేశం పార్టీలో మొదలైన తుమ్మల రాజకీయ ప్రస్థానం మొదలైంది. ఎన్టీఆర్ దీవెనలతో తుమ్మల తెలుగుదేశం పార్టీలో చేరి 1986 లో చిన్న నీటి పారుదల శాఖ మంత్రిగా తుమ్మల తనదైన ముద్ర వేసుకున్నారు. 1986 గోదావరి జల ప్రళయం మిగిల్చిన విషాదం నాడు మంత్రిగా నాటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్, ప్రధాని రాజీవ్ గాంధీతో కలిసి వరద ప్రాంతాల్లో పర్యటన చేశారు. గోదావరి వరద గండం లేకుండా భద్రాచలం వద్ద కరకట్టకు తుమ్మల రూపకల్పన చేశారు.

– చంద్రబాబు తో రాజకీయ ప్రస్థానం

1994 రాజకీయ సంక్షోభంలో రాష్ట్ర ప్రగతి కోసం విజనరీ లీడర్ చంద్రబాబుకి మద్దతుగానిలిచి చంద్రబాబుతో రాజకీయ ప్రయాణం చేశారు. చంద్రబాబు హయాంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాకు మంత్రి తుమ్మల మహర్దశ పట్టించారు. భద్రాచలం వద్ద గోదావరి కరకట్ట నిర్మాణం, కూనవరం, తాలిపేరు హై లెవల్ బ్రిడ్జిలు నిర్మాణం చేపట్టారు. ఖమ్మం బై పాస్ రోడ్ ...మున్నేరుపై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం, భక్త రామదాసు ఆడిటోరియం నిర్మాణం, సర్దార్ పటేల్ స్టేడియం నిర్మాణం, పీజీ కాలేజ్ నిర్మాణం, ప్రభుత్వ జిల్లా ప్రధాన హాస్పిటల్ విస్తరణకు కృషి చేశారు. ప్రతి గ్రామానికి రహదారి, తాగునీరు సౌకర్యం ఏర్పాటుతో వ్యవసాయ మార్కెట్ లు, గోడౌన్స్, విద్యుత్ సబ్ స్టేషన్ లు నిర్మాణం చేపట్టారు. పాలేరు నుంచి పర్ణశాల వరకు పర్యాటక అబివృద్ధికి కృషి చేశారు. నష్టాల ఊబిలో ఉన్న సింగరేణికీ ప్రత్యేక ప్యాకేజ్ తో నిలదొక్కుకునేలా పునాది వేశారు. ట్రేడ్ యూనియన్ ఎన్నికలు లాభాల్లో వాటాకు శ్రీకారంతో నేడు తెలంగాణ గ్రోత్ ఇంజిన్ గా నిలిచిన సింగరేణికీ నాడు చంద్రబాబు బాటలు వేశారు. వేంసూరు దశాబ్దాల సాగు నీటి కల సాకారం చేసేలా సత్తుపల్లి ఎన్టీఆర్ వరద కాలువ ఏర్పాటు చేశారు.

– కేసీఆర్ తో రాజకీయ ప్రస్థానం

ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి కోసం రాజకీయ జన్మ ఇచ్చిన తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేసి కేసీఆర్ ఆహ్వానంతో 2014 సెప్టెంబర్‌లో టీ.ఆర్.ఎస్.లో చేరిన తుమ్మల గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా సశ్య శ్యామలం చేసే సీతారామ ప్రాజెక్ట్ కు పునాది పాలేరు కరువు తరిమికొట్టే భక్త రామదాసు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు.

–ఆయిల్ ఫామ్ సాగు విస్తరణకు బాటలు

అశ్వారావు పేటలో నూతన పామాయిల్ ఫ్యాక్టరీ స్థాపన, తెలంగాణలో ఆయిల్ ఫామ్ సాగు విస్తరణకు 20 లక్షల ఎకరాల్లో సాగుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. సూర్యాపేట టూ దేవరపల్లి జాతీయ రహదారీ నిర్మాణం చేశారు. పాలేరులో చెక్ డ్యాంలు తండాలకు తారు రోడ్ల నిర్మాణంతో దశాబ్దాల కల సాకారమైంది.

– రేవంత్ రెడ్డి తో కాంగ్రెస్ లో రాజకీయ ప్రస్థానం

సీతారామ ప్రాజెక్టు ప్రారంభోత్సవం చేశారు. కృష్ణ గోదావరి నదులు అనుసంధానంగా రాజీవ్ లింక్ కెనాల్ ఏర్పాటు చేశారు. వేంసూరు మండలం కల్లూరు గూడెం పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణం చేయించారు. రఘునాథ పాలెం మండలం సాగు నీటి కల సాకారం చేస్తూ మంచుకొండ ఎత్తి పోతల పథకం ప్రవేశ పెట్టారు. కొత్తగూడెం ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ ప్రారంభోత్సవం చేశారు. కొత్తగూడెం గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం కోసం సివిల్ ఏవియేషన్ కు ప్రతిపాదన చేశారు.

– భద్రాచలం రామాలయం విస్తరణకు రూ 34 కోట్లు నిధులు

– భద్రాచలం వద్ద గోదావరి కరకట్ట విస్తరణ పనులు

భద్రాచలం వద్ద గోదావరి రెండో బ్రిడ్జి ప్రారంభం ఖమ్మం మున్నేరు వరద గండం లేకుండా కరకట్టగా గోడలు నిర్మాణం చేశారు. కాల్వ ఒడ్డు వద్ద మున్నేరుపై కేబుల్ బ్రిడ్జి నిర్మాణం చేయించారు. రఘునాథపాలెం వద్ద ప్రభుత్వ మెడికల్ కాలేజ్ నిర్మాణం, రఘు నాథపాలెం వద్ద స్వామి నారాయణ గురుకుల పాఠశాల ఏర్పాటుకు కృషి చేశారు.

– వెలుగుమట్ల అర్బన్ పార్క్ అబివృద్ధి పనులు

ఖమ్మం అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణంతో పాటు ఖమ్మం లో ఆధునిక సౌకర్యాలతో మోడల్ వ్యవసాయ మార్కెట్ నిర్మాణం చేశారు. ఖమ్మం నుంచి రాజమండ్రి నేషనల్ గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం చేపట్టారు. ఖమ్మం నగరంలో టి.టి.డి ఆధ్వర్యంలో వెంకటేశ్వర స్వామి ఆలయం నిర్మాణం కోసం సంప్రదింపులు చేశారు. 43 ఏళ్ల తుమ్మల రాజకీయ ప్రస్థానంలో కీలకంగా నిలిచిన సెప్టెంబర్ నెల.. రాష్ట్ర రాజకీయాల్లో కీలక మార్పుకు నాందిగా నిలిచింది..

– భద్రాద్రి శ్రీ సీతారామచంద్ర స్వామివారి ఆశీస్సులతో ఉమ్మడి ఖమ్మం జిల్లాకు వరం మన తుమ్మల..

అభివృద్ధే ఎజెండాగా ముందు తరాలకు తెలిసేలా చరిత్రలో నిలిచే అభివృద్ధి కార్యక్రమాలతో చెరగని ముద్ర వేసిన తుమ్మల రాజకీయ ప్రస్థానంలో కీలకంగా సెంటిమెంట్ గా నిలిచింది

– నాడు కేసీఆర్ ఆహ్వానంతో పార్టీలో చేరే ముందు

తరువాత కాంగ్రెస్ లో చేరేముందు సీతారామ ప్రాజెక్ట్ పూర్తి చేయాలనే షరతు పెట్టీ లక్షలాది రైతుల తలరాత మారేలా పదవులు కోసం కాకుండా ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి కోసం పార్టీ మారిన సందర్భంలో కీలకంగా నిలిచిన సెప్టెంబర్ తుమ్మల జీవితంలోనే కాదు ఉమ్మడి ఖమ్మం జిల్లా రాజకీయ చరిత్రలో సెంటిమెంట్ గా నిలిచింది..

# పి.డి.ఎస్.యూ జిల్లా3వ మహాసభ

- పట్టణంలో విద్యార్థి భారీ ప్రదర్శన
-కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ ప్రభుత్వ విద్యాని నీరుకారుస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు.
-అందరికీ విద్య కొరకు ఉద్యమాలను మరింత ఉధృతం చేయాలి.
- పి.డి.ఎస్.యూ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నున్న అప్పారావు

**కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్)–** పట్టణంలో నిర్వహిస్తున్న ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యూ) జిల్లా 3వ మహాసభ సందర్భంగా మంగళవారం పట్టణంలోని రైల్వే స్టేషన్ నుండి ఉర్దూఘర్ ఫంక్షన్ హాల్ వరకు విద్యార్థులు భారీ ప్రదర్శన నిర్వహించి హాల్ లో బహిరంగ సభను నిర్వహించడం జరిగింది. ఈ సభలో రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు నున్న అప్పారావు పాల్గొని మాట్లాడుతూ ఐదు దశాబ్దాలను పూర్తి చేసుకున్న ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యూ) ఉమ్మడి తెలుగు నేలపై చరిత్రలో నిలిచిపోయే విధంగా విద్యార్థుల పక్షాన నిలుస్తూ అసామాన్య త్యాగాలతో రాజీలేని పోరాటాలను నిర్వహించిందని వివరించారు. జార్జిరెడ్డి మొదలు ఎందరో విద్యార్థులు తమ నిండు ప్రాణాలు తృణప్రాయం అర్పించి విద్యార్థి ఉద్యమానికి ఎంతో ఊతమిచ్చారని విద్యార్థి అమరవీరుల ఆశయ సాధనకై విద్యార్థులు మరింత ఉధృతమైన ఉద్యమాలను నిర్వహించాలని, అందరికీ ఉచితంగా, సమాన విద్యను అందించాల్సిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యను వ్యాపార సరుకుగా మార్చిన కార్పొరేట్ శక్తులకు అండగా నిలుస్తున్నాయన్నారు. పేద విద్యార్థికి విద్య అందని ద్రాక్షగా మారింది. విద్యారంగాన్ని తమకు అనుగుణంగా మలుచుకుంటూ బూర్జువా పాలకవర్గాలు సమాజంలో విద్య యొక్క అసలు లక్ష్యాన్ని నుండి తప్పిస్తున్నారు. దేశ అభివృద్ధి పట్ల, ప్రజల పరిస్థితుల పట్ల ఎలాంటి చిత్తశుద్ధి



లేని పాలకులు సామ్రాజ్యవాద విష సంస్కృతిని పెంచి పోషిస్తూ విద్యార్థులను, యువతను పెడదోరనలు పట్టేలా చేస్తున్నారు. విద్యార్థులను ప్రశ్నించే తత్వం నుండి తప్పిస్తూ నేటి విద్యార్థి శక్తిని నిర్వీర్యం చేస్తున్నారు. ఇలాంటి తరుణంలో ప్రగతిశీల విద్యార్థి ఉద్యమాలు మరింత ముందుకు రావాలని నూతన ప్రజాస్వామిక విలువల కోసం, శాస్త్రీయ విద్యా సాధనకై, విద్యార్థి అమరవీరుల ఆశయ సాధనకై విద్యార్థి లోకం మరింత ఉధృతంగా ఉద్యమాలను నిర్వహించాలని వారు విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు. ఈ సభలో పి.డి.ఎస్.యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ సాంబ, సిపిఐ (ఎం–ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కొమరం సత్యనారాయణ, సహాయ కార్యదర్శి కందగట్ల సురేందర్, ఏ.ఐ.కే.ఎం.ఎస్ జిల్లా అధ్యక్షుడు ఉప్పరబోయిన రామ్మూర్తి, ప్రగతిశీల మహిళా సంఘం నాయకులు వీరమల్ల ఉమ, మల్లూరి సుగుణ, పి.డి.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జే గణేష్ లు ప్రసంగించారు.



# సింగరేణి కార్మికులకు గతఏడాది కంటే మెరుగైన లాభాలవాటా దిశగా ఐఎన్టీయూసీ కృషిచేస్తోంది

**-ఐఎన్టీయూసీ ఇల్లందు ఏరియా ఉపాధ్యక్షులు జే.వెంకటేశ్వర్లు**



**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)-** 2024-2025ఆర్థిక సంవత్సరం ముగిసి దాదాపు ఆరునెలలు కావస్తున్న నేపథ్యంలో ఈసారి గతంలో ఐఎన్టీయూసీ సాధించిన 33శాతం కంటే ఈసారి కాస్త ఎక్కువగానే సాధించేందుకు జనక్ ప్రసాద్ నేతృత్వంలోని తమ యూనియన్ విశేష కృషిచేస్తోందని సింగరేణి కార్మికులకు ఐఎన్టీయూసీ ఇల్లందు ఏరియా ఉపాధ్యక్షులు జే.వెంకటేశ్వర్లు తెలియజేశారు. ఈ మేరకు పత్రికా ప్రకటన విడుదల చేసిన ఆయన మాట్లాడుతూ కార్మికులకు ఈసారి గతంలో కంటే ఎక్కువగా 34 నుంచి 35శాతం లాభాలవాటా ఇవ్వాలని ఇదివరకే ఐఎన్టీయూసీ యూనియన్ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ కలిసి డిమాండ్ చేసి కోరగా సీఎండీ బలరాం నాయక్ సానుకూలంగా స్పందించారని కార్మికనెత జే.వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో 2024-2025 ఆర్థిక సంవత్సరానికిగాను కార్మికులకు 34-35శాతం మెరుగైన లాభాలవాటా కొరకు యూనియన్ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ నేతృత్వంలో యూనియన్ అధినాయకత్వం జనరల్ సెక్రటరీ త్యాగరాజన్ లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారని మరలా మరోమారు సీఎంని కలిసి పక్షంరోజుల్లోనే అనగా ఈ విజయదశమి పండుగ కంటే ముందే సింగరేణి కార్మికులకు గతం కంటే మెరుగైన లాభాలవాటా అందనుందని ఇందుకు విశేషకృషి చేస్తోన్న యూనియన్ అగ్రనాయకులకు ఇల్లందు ఏరియా ఉపాధ్యక్షులు జే.వెంకటేశ్వర్లు కృతజ్ఞతలు తెలియజేశారు. సింగరేణి సంస్థ కార్మికులు మెరుగైన లాభాలవాటా శుభవార్త త్వరలోనే విననున్నారని కార్మికనేత జే.వెంకటేశ్వర్లు ఆశాభావం వ్యక్తం చేశారు. సింగరేణి సంస్థలో ప్రస్తుతం 41,837 మంది రెగ్యులర్, 25వేలమంది కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారని ఇప్పటివరకు రెగ్యులర్ కార్మికులకు మాత్రమే లాభాల్లో వాటా ఇవ్వడం జరిగిందని కానీ సింగరేణి చరిత్రలోనే మొదటిసారి ఐఎన్టీయూసీ కృషితో రాష్ట్ర ప్రజాప్రభుత్వం మానవతా దృక్పథంతో ఆలోచించి కాంట్రాక్టు కార్మికులకు ఒక్కొక్కరికి ఐదువేల రూపాయల బోనస్ అందించిందని అదేవిధంగా గత సంవత్సరం సింగరేణి రెగ్యులర్ ఉద్యోగులకు 33శాతం లాభాలవాటా తమ యూనియన్ సాధించిపెట్టిందని దీంతో ఒక్కో కార్మికుడికి సగటున రూ 1.90 లక్షలు లభించాయని ఈసారి ఈ ఆర్థిక సంవత్సరం గత సంవత్సరం కంటే మెరుగైన లాభాలవాటా కోసం ఐఎన్టీయూసీ నిర్విరామంగా పోరాటం చేస్తోందని తెలియజేశారు. సింగరేణి అభివృద్ధి, లాభాల్లో కీలకమైన ఉద్యోగులకు న్యాయం చేకూర్చేందుకు తమ నాయకుడు జనక్ ప్రసాద్ సారథ్యంలోని ఐఎన్టీయూసీ కార్మికహక్కుల కోసం ఎల్లప్పుడూ ముందే ఉంటుందని యూనియన్ ఇల్లందు ఏరియా ఉపాధ్యక్షులు జే.వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.

# సేవా కార్యక్రమాల్లో ఆదర్శం.... అమ్మ పబ్లిక్ చారిటబుల్ ట్రస్ట్



ఇల్లందు ఆర్సి, సూర్య(మేజర్ న్యూస్)-మానవ సేవే మాధవ సేవ అనే నినాదాన్ని కర్తవ్యంగా తీసుకుని సమాజంలో పేద ప్రజలకు అండగా నిలుస్తూ వస్తున్న అమ్మ పబ్లిక్ చారిటబుల్ ట్రస్ట్ మరోసారి మానవత్వానికి నిదర్శనంగా నిలిచింది. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు పల్లెర్ల చంద్రశేఖర్, తేలుకుంట్ల రజనీకాంత్ మాట్లాడుతూ 2009లో సమాజంలో పదిమందికి మంచి చేయాలనే సంకల్పంతో కొంతమంది స్నేహితులతో కలిసి యెలుగూరి నగేష్ కుమార్, పాబోలు మణికిరణ్, నరేంద్రుల అభిలాష్, అనంతుల రాంబాబు, వనం కృష్ణమోహన్, కలవల ప్రవీణ్, సముద్రాల రత్నాకర్, గౌరిశెట్టి నగేష్, దివ్వెల రమేష్ తదితర యువకులు కలిసి ఈ ట్రస్ట్‌ను స్థాపించామన్నారు. అప్పటినుంచి విద్యార్థులకు పుస్తకాలు, ల్యాప్టాప్‌లు, కాలేజీ ఫీజులు, పేదవారికి వైద్య సహాయం అందిస్తూ ఈ సంస్థ కొనసాగుతుందన్నారు. ఇటీవల ఇల్లందులోని స్టేషన్ బస్తీ ప్రాంతానికి చెందిన తల్లాడ మాధురి గొంతు ఇన్ఫెక్షన్‌తో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆమె భర్త నాగేశ్వరరావు అతి తక్కువ ఆదాయంతో కుటుంబాన్ని నెట్టుకొస్తున్నందున వైద్య ఖర్చులు భరించడం కష్టమైంది. ఈ పరిస్థితిని గమనించిన మంగళవారం అమ్మ పబ్లిక్ చారిటబుల్ ట్రస్ట్ ముందుకు వచ్చి మాధురి వైద్య చికిత్స కోసం రూ 10వేలు ఆర్థిక సాయం అందించింది తెలిపారు. ఇప్పటికే అనేక పేద కుటుంబాలకు అండగా నిలిచిన ఈ ట్రస్ట్ స్థానిక ప్రజల అభిమానాన్ని, ఆశీర్వాదాలను పొందుతుందన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవలు అందించాలని ట్రస్ట్ సభ్యులు సంకల్పించారని అన్నారు. అలాగే ఈ సందర్భంలో పేద కుటుంబానికి చెందిన మాధురికి మెరుగైన వైద్యం అందించేందుకు ఇతర దాతలు కూడా సహాయం చేయాలని ట్రస్ట్ సభ్యులు విజ్ఞప్తి చేశారు. మరి కొంతమంది దాతలు ఆర్యవైశ్య మహాసభ మండల, పట్టణ అధ్యక్షులు ప్రొద్దుటూరి నాగేశ్వరరావు, అర్వపల్లి రాధాకృష్ణ, సంఘం సభ్యులు అమర్ గుప్తా, యెలుగూరి సతీష్, సంకా సత్య నాగేంద్ర శ్యామ్, నూనె వీరభద్రం తదితరులు ఆర్థిక సాయం అందించారు.

# హత్య కేసులో నిందితుడికి 10 సంవత్సరాల జైలు శిక్ష

కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్)- కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గణేష్ టెంపుల్ ఏరియాలో అక్టోబర్ 24తేదీన రాత్రి 7.50 గంటలకు బడికల సందీప్ అలియాస్ బాబీ అనే వ్యక్తి పై పల్లం సాయికుమార్ అలియాస్ జగడం సాయి కుమార్ గాజుల రాజాం బస్తీ,కొత్తగూడెం అను రౌడీషీటర్ ఉద్దేశపూర్వకంగా దాడి చేసి హత్య చేసిన ఘటనలో ఫిర్యాదు అందుకున్న కొత్తగూడెం త్రీ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టి గౌరవ కోర్టు వారికి తగిన ఆధారాలను సమర్పించడం జరిగింది. అప్పుడు స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా ఉన్న ఇన్స్పెక్టర్ అబ్బయ్య విచారణ అధికారిగా వ్యవహరించారు. అనంతరం ప్రస్తుత కొత్తగూడెం త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్ ఇట్టి కేసు విచారణను ముందుకు సాగించారు. ఈ కేసులో వాదోపవాదాలు విన్న తర్వాత గౌరవ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి నిందితుడు పల్లం సాయికుమార్ కు 10 సంవత్సరాల జైలు శిక్ష, రూ 1000ల జరిమానాను విధిస్తూ తీర్పును వెల్లడించారు. ఇట్టి కేసులో నిందితుడికి శిక్ష పడేవిధంగా కృషిచేసిన పోలీస్ అధికారులు అబ్బయ్య, శివప్రసాద్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.వి.డి లక్ష్మి ను, కోర్టు లైజెనింగ్ అధికారి వీరబాబు, కోర్ట్ కానిస్టేబుల్ హేమీలాల్ లను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ప్రత్యేకంగా అభినందించారు.




# హాస్టల్స్ వర్కర్స్ చేస్తున్న సమ్మెకు సంఘీభావం తెలిపిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు..



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) - మండలంలో ఉన్న ఆశ్రమ పాఠశాలలలో వెట్టి చాకిరీ చేయించుకుంటూ సమయానికి వేతనాలు ఇవ్వలేక డైలీ వేజ్ వర్కర్స్ ను పలు ఇబ్బందులకు గురిచేస్తున్న క్రమంలో గత రెండు రోజులుగా ఆశ్రమ పాఠశాలల వద్ద టెంటు వేసి వర్కర్లు సమ్మె చేస్తున్న విషయం తెలిసిందే కాగా మంగళవారం మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు వర్కర్లు చేస్తున్న సమ్మెకు సంఘీభావం తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డైలీ వేజ్ వర్కర్స్ ను పర్మినెంట్ చేయాలని, పాత పద్ధతిలోనే జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లించి పెండింగ్ లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు ఈ క్రమంలోనె వర్కర్స్ యూనియన్ నాయకుడు బయట నాగేశ్వరరావు మాట్లాడుతూ చాలీచాలని వేతనాలతో ఆశ్రమ పాఠశాలలలో వెట్టిచాకిరి చేయించుకుంటూ ఇచ్చే వేతనాలను కూడా సమయానికి ఇవ్వకుండా డైలీ వేజ్ వర్కర్స్ ను ప్రభుత్వం పలు రకాల ఇబ్బందులకు గురిచేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఈ దిశలోనే డైలీ ఇమేజ్ వర్కర్ల సమస్యను పరిష్కరించి వేతనాలు వెంటనే చెల్లించాలని లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉదృతం చేసి ప్రభుత్వానికి సరైన గుణపాఠం చెబుతామని అన్నారు ఈ కార్యక్రమంలో వర్కర్లకు సంఘీభావం తెలిపిన వారిలో మాజీ ఎమ్మెల్యే మెచ్చా తో పాటు బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డా రమేష్, మండల నాయకులు దారా యుగంధర్, జలగం వాసు బాబు, రావుల శ్రీనివాసరావు, సోడెం గంగరాజు, రెడ్డిమళ్ళ నాగయ్య,మొగిలి కృష్ణ, వెంపటి భరత్, మాజీ ఎంపీటీసీ సూరి చలపతిరావు, కోర్సా శ్రీను, మాజీ సర్పంచ్ కోరసా వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు..

# దమ్మాలపాటి రాధమ్మని పరామర్శించిన ఎమ్మెల్యే కోరం



ఇల్లందుటౌన్, సూర్య(మేజర్‌న్యూస్)- కామేపల్లి మండలం పెంజరమడుగు గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆత్మకమిటి డైరెక్టర్ దమ్మాలపాటి సత్యనారయణ సతిమణి రాధమ్మకు సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో బైపాస్ సర్జరి జరుగగా మంగళవారం వారిని ఆసుపత్రిలో ఎమ్మెల్యే కోరం కనకయ్య పరామర్శించారు. ఈ మేరకు వైద్యులను వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు, ఇల్లందు మున్సిపల్ మాజీ వైస్ చైర్మెన్ మడత వెంకట్ గౌడ్, బయ్యారం సొసైటి డైరెక్టర్ తిరుమల ప్రభాకర్రెడ్డి, కాంట్రాక్టర్ రాము, తదితరులు ఉన్నారు.

# టీపీసీసీ స్టేట్ కన్వీనర్ గద్దల రమేష్ ని అభినందించిన డీసీసీ అధ్యక్షులు పోదెం వీరయ్య

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)-** భద్రాద్రి జిల్లా డీసీసీ అధ్యక్షులు, అటవీశాఖ కార్పొరేషన్ చైర్మన్ పోదెం వీరయ్య నీ భద్రాచలంలోని వారి నివాసంలో మంగళవారం పాల్వంచ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాజీ సర్పంచ్ గద్దల రమేష్ మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా డీసీసీ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు పోదెం వీరయ్య ఇటీవలే టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ స్టేట్ కన్వీనర్ గా నియమితులైన సందర్భంగా గద్దల రమేష్ నీ శాలువాతో సత్కరించి అభినందించారు.

సూర్య
www.suryaa.com
బుధవారం 17 సెప్టెంబర్ 2025

# రాజ్యాంగ పరిరక్షణ, సామాజిక న్యాయం లక్ష్యంగా జాతీయ మహాసభలు

**-21 నుంచి 25 వరకు ఛండిఘర్లో సిపిఐ జాతీయ మహాసభలు**

**-సిపిఐ నేత బాగం**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ప్రమాదంలో ఉన్న రాజ్యాంగాన్ని పరిరక్షించడం, సామాజిక న్యాయం లక్ష్యంగా భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) 25వ మహాసభలు జరుగుతున్నాయని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. ఈనెల 21 నుంచి 25 వరకు పంజాబ్లోని ఛండీఘర్లో జరగనున్న మహాసభల్లో దేశంలోని ప్రధాన సమస్యలపై చర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకోనున్నట్లు ఆయన తెలిపారు. మంగళవారం గిరిప్రసాద్ భవన్లో మేకల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో హేమంతరావు మాట్లాడుతూ పోరాడుదాం ప్రజలు గెలుస్తారు సత్యం, న్యాయం జహిస్తుంది అనే నినాదంతో మహాసభలు జరగనున్నాయని ఆయన తెలిపారు. దేశం నలుమూలల నుంచి ఈ మహాసభకు 800 మంది ప్రతినిధులు హాజరు కానున్నారని హేమంతరావు తెలిపారు. గాజాపై ఇజ్రాయిల్ దాడి ఇతరత్రా విదేశీ సమస్యలపై ప్రత్యేక -సమావేశం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో పాలస్తీనా, క్యూబా, ఇతర ప్రపంచ దేశాల ప్రతినిధులు, వామపక్ష పార్టీల -నేతలు హాజరవుతారని ఆయన తెలిపారు. భారతదేశ రాజ్యాంగం ప్రమాదంలో పడిందని బిజెపి కారణంగా రాజ్యాంగానికి ప్రమాద ఘంటికలు మ్రోగుతున్నాయని ఆయన తెలిపారు. వ్యవసాయ రంగ సంక్షోభం, కార్మిక హక్కుల అనసం, విద్య, వైద్యం, -విదేశీ విధానం తదితర అంశాలపై మహాసభల్లో చర్చించనున్నట్లు హేమంతరావు తెలిపారు. పార్టీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వామపక్ష విస్తృతి చారిత్రిక అవసరంగా సిపిఐ భావిస్తుందని కమ్యూనిస్టు పార్టీ చీలిక వలన కలిగిన నష్టాన్ని అధిగమించేందుకు లోతైన అవగాహనతో వామపక్షాలతో కలిసి ఐక్య కార్యాచరణ దిశగా పనిచేసేందుకు ఈ మహాసభల్లో నిర్ణయాలు జరుగుతాయన్నారు. ఇదే సందర్భంలో మావోయిస్టు పార్టీతో పాటు ఇతర సాయుధ వామపక్ష పార్టీలు, సాయుధ మార్గ అనుచరులపై పునః పరిశీలన చేసుకుని కమ్యూనిస్టు ఉద్యమం ప్రధాన స్రవంతిలో చేరాలని ఈ సందర్భంగా సిపిఐ విజ్ఞప్తి చేస్తుందని హేమంతరావు తెలిపారు. కార్పొరేట్, మతోన్మాదుల బలమైన బంధం ఈ దేశానికి అత్యంత ప్రమాదకరం కానుందని ఒక వైపు పోగుపడుతున్న సంపద, మరో పక్క అతి పేదరికం అన్నింటికి మించి కేవలం పదుల సంఖ్యలో ఉన్న కార్పొరేట్ వర్గాల వద్ద సంపద పోగుపడటాన్ని సిపిఐ తీవ్రంగా పరిగణిస్తుందని ఆయన తెలిపారు. ప్రమాదకరమైన మతోన్మాదం పేదల




వ్యతిరేకతతో కూడుకున్న కార్పొరేట్లు ఈ దేశానికి ప్రమాదకరమన్నారు. దీనిపై అన్ని పార్టీలు చర్చించాలని సిపిఐ కోరుతుందన్నారు. సంఘటిత పోరాటాలు మాత్రమే మత శక్తులను కార్పొరేట్ శక్తులను అడ్డుకోగలదని సిపిఐ విశ్వసిస్తుందని ఇందుకు అనుగుణంగా మహాసభల్లో చర్చించనున్నట్లు హేమంతరావు తెలిపారు.

ఖమ్మం జిల్లా నుంచి బాగం హేమంతరావు, దండి సురేష్, మహ్మద్ మౌలానా, జమ్ముల జితేందర్రెడ్డి, యర్రా బాబు, ఎస్కె జానిమియా, ఏపూరి లతాదేవి, కొండపర్తి గోవిందరావు జాతీయ మహాసభలకు ప్రతినిధులుగా హాజరు కానున్నారని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యర్రాబాబు, కొండపర్తి గోవిందరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, తాటి వెంకటేశ్వరరావు, పోటు కళావతి, వివిధ ప్రజా సంఘాల బాధ్యులు హాజరయ్యారు.

# కొత్తగూడెం గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం చేపట్టండి

**-కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రాంమోహన్ నాయుడుకు మంత్రి తుమ్మల విజ్ఞప్తి**

**-డిల్లీలో కలిసి గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ స్థాపనపై చొరవ తీసుకోవాలని రాంమోహన్ కు రాష్ట్ర ప్రభుత్వం తరపున విజ్ఞప్తి చేసిన మంత్రి తుమ్మల,- భద్రాద్రి రామాలయం దర్శనానికి వచ్చే భక్తులకు సౌకర్యంగా ఎయిర్ పోర్ట్**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**




...... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం వద్ద గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం చేయాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రాంమోహన్ నాయుడు కు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.మంగళవారం నాడు డిల్లీలో రాంమోహన్ నాయుడు ను కలిసి గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం పై చర్చించారు.కొత్తగూడెం వద్ద గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రతిపాదన చేయగానే స్పందించి ఎయిర్ పోర్ట్ నిర్మాణం కోసం సివిల్ ఏవియేషన్ తరపున ఫీజు బులిటీ సర్వే చేసినందుకు రా%శీ%మోహన్ నాయుడు కు మంత్రి తుమ్మల కృతజ్ఞతలు తెలిపారు.ఫీజుబులిటీ సర్వే లో ప్రతిపాదిత స్థలం ఎయిర్ పోర్ట్ నిర్మాణం కోసం అనువుగా లేనందున మరో స్థలం రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రతిపాదన చేశామని అక్కడ త్వరగా ఫీజుబులిటీ సర్వే చేసి, గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణంలో చొరవ తీసుకోవాలని కేంద్ర మంత్రి రా%శీ%మోహన్ నాయుడు కు మంత్రి తుమ్మల విజ్ఞప్తి చేశారు..... భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో దక్షిణ అయోధ్య గా ప్రసిద్ధి చెందిన భద్రాచలం రామాలయం దేశ వ్యాప్తంగానే కాదు ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ప్రసిద్ధి చెందిందని తెలిపారు.జాతికి వెలు

**గులు అందించే సింగరేణి గనులు.. హెవీ వాటర్ ప్లాంట్..ఐటీసీ**

బీ. పీ.ఎల్ సంస్థలతో పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అరుదైన ఖనిజ నిక్షేపాలతో అటవీ ప్రాంతంతో ఎకో టూరిజం కు కేరాఫ్ గా నిలిచింది.దేశంలోనే తొలి ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ కొత్తగూడెం లో ఏర్పాటు చేశాం.గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం వల్ల పారిశ్రామికంగా విద్యా పరంగా టూరిజం పరంగా జిల్లా ఎంతో పురోగతి చెందే అవకాశం ఉందని, దేశ విదేశాల నుంచి భద్రాద్రి





రామాలయం దర్శనానికి వచ్చే భక్తులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం లో చొరవ తీసుకోవాలని రాంమోహన్ నాయుడు కు మంత్రి తుమ్మల సవివరంగా తెలిపారు. గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణంలో చేపట్టాల్సిన పనులపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని మంత్రి తుమ్మల తెలిపారు. తెలుగు బిడ్డెన రాంమోహన్ నాయుడు చొరవతో కొత్తగూడెం గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ కల సాకారం కానుందని మంత్రి తుమ్మల ఆశాభావం వ్యక్తం చేశారు.ఢిల్లీ పర్యటన లో భాగంగా కేంద్ర భారీ పారిశ్రామల,ఉక్కు మంత్రి హెచ్. డి కుమారస్వామి ని కలిసిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.బయ్యారం లో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు అంశాన్ని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకు వచ్చిన మంత్రి తుమ్మల.ఈ అంశంపై త్వరలోనే సమావేశం అవుదామని తెలిపిన కేంద్ర మంత్రి కుమార స్వామి.

# త్రివేణిలో వరల్డ్ ఓజోన్ డే







**ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్**

ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో వరల్డ్ ఓజోన్ డే సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన మరియు డ్రాయింగ్ కాంపిటీషన్స్ నిర్వహించారు. అందులో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా త్రివేణి విద్యాసంస్థల అధిపతి డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ ప్రపంచ ఓజోన్ దినోత్సవం ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 16న జరుపుకుంటారు. ఓజోన్ పొర క్షీణతకు కారణమయ్యే పదార్థాలను నియంత్రించడానికి 1987లో మాంట్రియల్ ప్రోటోకాల్పై సంతకం చేసిన రోజును ఇది గుర్తు చేస్తుంది. ఈ రోజు ఓజోన్ పొర ప్రాముఖ్యతపై అవగాహన పెంచడానికి, దానిని సంరక్షించడానికి ప్రపంచవ్యాప్త ప్రయత్నాలను ప్రోత్సహించడానికి అంకితం చేయబడింది అని తెలియజేశారు.ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ సూర్యుని నుంచి వెలువడే కిరణాలు నేరుగా భూమిపై పడకుండా అందులో ఉండే అతినీలలోహిత వికిరణాలును ఓజోన్ పొర సంగ్రహించి, ప్రాణకోటికి వాటిల్లే ముప్పు నుంచి కాపాడుతుంది. మోటారు వాహనాలు పెరగడం, పరిశ్రమల కాలుష్యం, అధిక శాతం మంది ఏసీలను వినియోగించడం వలన ఓజోన్ పొర క్షీణించిపోతోందని మరియు కానీ కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉన్నదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి సంస్థల అధిపతి వై వెంకటేశ్వర రావు సి ఆర్ ఓ మురళీకృష్ణ వైస్ ప్రిన్సిపల్ ముస్తఫా స్వప్న మరియు క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# ఇంటూరి శేఖర్ కు మాజీ ఎంపీ నామ పరామర్శ

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, మాజీ డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్ మాతృమూర్తి భద్రమ్మ సోమవారం రాత్రి గుండెపోటుతో కన్నుమూశారు. ఈ విషయం తెలిసిన బిఆర్ఎస్ మాజీ లోక్సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు శేఖర్ను ఫోన్లో పరామర్శించినారు. వారి మాతృమూర్తి మృతి పట్ల తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపి వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేసి ఓదార్చినారు. నామ ఆదేశాల మేరకు మంగళవారం ఉదయం కూసుమంచి మండలం, గోపాలరావుపేట గ్రామంలోని శేఖర్ స్వగృహానికి బిఆర్ఎస్ నాయకులు కనకమేడల సత్యనారాయణ, గొడ్డేటి మాధవరావు, నామ వ్యక్తిగత కార్యదర్శి నాగరాజు వెళ్లి భద్రమ్మ గారి పార్థివదేహానికి పూలు వేసి నివాళులర్పించారు.